మే - 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



జోహార్ దాచూరి రామిరెడ్డి




## ఏవి భేటి! బడా నేతల బచావోలు పఢావోలు?
## కల్ల తల్లీ! వేద సూక్తులు, వల్లెవేతల నీతులు!


వేసవి కార్యక్రమాలు రద్దు చేయాలని మంత్రితో ఫ్యాప్టో నాయకుల చర్చలు


పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ వైఖరిపై సిఎస్‌కు పిర్యాదు


ఉపాధ్యాయుల సమస్యలపై కమీషనర్‌తో ఫ్యాప్టో చర్చలు


తూర్పుగోదావరి జిల్లా టీచర్ల రిలీవింగ్‌పై ప్రభుత్వ ముఖ్యకార్యదర్శితో యుటీయఫ్


మున్సిపల్ టీచర్ల సమస్యలపై మంత్రి నారాయణకు ప్రాతినిధ్యం


ఎస్‌సిఇఆర్‌టి సమావేశం


## దాచూరి రామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సభలు



దాచూరి రామిరెడ్డి స్మారకోపన్యాసం నెల్లూరు



కాకినాడలో



పొదిలిలో (ప్రకాశం)



గుంటూరులో

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

మే - 2018

సంపుటి-44 సంచిక : 05



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ప్రధాన సంపాదకులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు
పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు
సిహెచ్.శ్రీహరి సంపాదకవర్గ సభ్యులు
కె.నాగమల్లేశ్వరరావు సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| మార్గదర్శి దాచూరి రామిరెడ్డి | - 05 |
| అదర్శనేత అమరజీవి రామిరెడ్డి | - 07 |
| ఎస్‌టిఎఫ్ఐ 7వ జాతీయ మహాసభలు | - 09 |
| ఉపాధ్యాయుల గురించి గిజుబాయి... | - 11 |
| మహిళా టీచర్ల రాష్ట్రస్థాయి శిక్షణా... | - 12 |
| ఫెడరల్ వ్యవస్థ - సవాళ్లు | - 13 |
| రాష్ట్రస్థాయి ఉద్యమ శిక్షణా తరగతులు | - 14 |
| 2018 పదవ తరగతి పరీక్షా ఫలితాలు... | - 15 |
| యుటియఫ్ కార్యాలయాలు ఉద్యమ.... | - 17 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 18 |
| జ్యోతిరావుపూలే జయంతి సభలు | - 19 |
| దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభలు | - 21 |
| ప్రశ్నోత్తరాలు | - 23 |
| ప్రత్యేకహోదా - ఆంధ్రుల హక్కు | - 24 |
| డా॥ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ..... | - 30 |
| మేడే సంబరాలు | - 31 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 34 |
| నిరసనలు - ధర్నాలు | - 35 |
| సదస్సులు - సమావేశాలు | - 37 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank online**
A/c No.346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ప్రజాతంత్ర శక్తులు ఏకంకావాలి

ప్రపంచ వ్యాప్తంగా మేడే జరుపుకుంటున్న సందర్భంలో మన దేశంలో కార్మిక హక్కుల దోపిడీ గురించి మాట్లాడుకోవాల్సిరావడం అత్యంత దారుణమైన విషయం.

కనీస వేతనాలతోపాటు, జీవించేహక్కు, భావ వ్యక్తీకరణ హక్కును గురించి పోరాటాలు జరపవలసిరావడం కేంద్ర పాలకులు ప్రజాస్వామిక హక్కులపై చేస్తున్న దాడులకు తార్కాణం. గత నాలుగు సంవత్సరాలలో దేశంలో నూతన ఉదారవాద ఆర్థిక విధానాల దాడి పెరిగింది. ప్రజలను ప్రాంతం, వర్గం పేరుతో విభజించే ధోరణి పెచ్చరిల్లింది. మరోవైపు సమాజంలో అసహనం పెరిగిపోయింది. లౌకిక తత్వాన్ని బలపరుస్తున్న వ్యక్తులపై దాడులు జరుగుతున్నాయి. పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని నిలబెట్టుకోవడమే పెద్ద సవాల్‌గా మారింది. ట్రేడ్ యూనియన్ హక్కులపై దాడి జరుగుతోంది. అసంఘటిత కార్మికుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది. విద్యా, వైద్య రంగాలలో కార్పొరేట్ శక్తుల చొరబాటు అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. ఫిక్కి లాంటి వాణిజ్య సంస్థలే విద్యా చట్టాలను రూపొందించే స్థితికి విద్యారంగం దిగజార్చబడింది.

కార్మికుల, ప్రజాతంత్ర శక్తులపై దాడి, మహిళలు, బాలికల మీద అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. స్వయంగా అధికారంలో వున్నవారు, ప్రజాప్రతినిధులే అరాచకాలకు పాల్పడిన ముష్కరులకు అనుకూలంగా ర్యాలీలు నిర్వహించడం దేశ గౌరవానికే మాయనిమచ్చ. పాలకుల ఉదాసీనత వల్లనే దేశంలోను, రాష్ట్రంలోను ఈ విధమైన అత్యాచారాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి.

జాతీయవాదం గురించి పదేపదే వల్లెవేసే పాలకవర్గం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ద్వారాలు తెరవడం, మతోన్మాదానికి వ్యతిరేకంగా మాట్లాడినవారిని దేశ ద్రోహులుగా చిత్రీకరించాలని చూడటం వారి ద్వంద వైఖరికి నిదర్శనం. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ వైపు పరుగులు తీయిస్తున్న పాలకులు కార్మిక దినోత్సవం రోజు మాత్రం తామే కార్మికోద్ధారకులమని ప్రకటించుకోవటం శోచనీయం. ఉద్యోగుల పెన్షన్‌ను ప్రైవేటీకరించడంతో సామాజిక భద్రత ప్రశ్నార్థకం అయింది. కార్పొరేట్ విద్య, వైద్య, సంస్థల అధిపతులే పాలకులై ప్రభుత్వరంగాన్ని నీరుకార్చడం ద్వారా పేద ప్రజానీకానికి విద్య, వైద్యం అందని ద్రాక్షలాగా మార్చివేశారు.

ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రాలమీద కేంద్రం పెత్తనం చేయాలని చూస్తోంది. ప్రత్యేకహోదా, విభజన చట్టం హామీలను విస్మరించింది. ధార్మిక సంస్థలను సైతం కేంద్ర పరిధిలోకి తీసుకొని వెళ్ళాలనే కుట్ర జరుగుతోంది. 25వ ఆర్థిక సంఘం సిఫార్సులు సైతం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగానే ఉన్నాయి.

ఇటువంటి తరుణంలో అందరు ఏకతాటిపైకి రావాల్సివుంది. ఉద్యోగులు శ్రామికులు, కర్షకులు, మహిళలు ఎవరికి వారుగా కాకుండా సంఘటితమై పోరాటం చేయాల్సిన అవసరం వుంది. మహారాష్ట్రలో జరిగిన రైతు పాదయాత్ర, సంఘటితమైన కర్షకుల పోరాటం కారణంగా కొంత మేరకైనా ప్రభుత్వాలు దిగిరావటం జరిగింది.

'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అన్న మార్క్స్ పిలుపును గుర్తుకు తెచ్చుకుంటూ ప్రజాతంత్ర శక్తులారా ఏకంకండి అనే నినాదంతో పోరాటం చేసినప్పుడే ప్రస్తుత పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలం.

# జాతీయం అంతర్జాతీయం

### మూసేసిన స్కూళ్ళను తెరిచే యత్నంలో ఒరిస్సా

10మందికంటే తక్కువ విద్యార్థులు ఉన్నారన్న కారణంతో ఒరిస్సా ప్రభుత్వం 1169 స్కూళ్ళను కొద్దికాలం క్రితం మూసి వేసింది. స్కూళ్ళు మూసివేయబడ్డ గ్రామాల్లో పిల్లల చదువు కొనసాగ లేదు. ఆ విద్యార్థుల్ని సమీప పాఠశాలకు పంపించడంలోగానీ, భౌగోళిక అడ్డంకులు, సరైన రోడ్డు సౌకర్యాలు లేకపోవడం లాంటి విషయాల్లోగాని అనేక సమస్యలు ఉత్పన్నమైనట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వేలో వెల్లడయింది. అందువల్ల పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తిరిగి స్కూళ్ళను తెరవాలనుకొంటోంది.

స్కూళ్ళను మూసివేసిన తరువాత ఎక్కువ సంఖ్యలో పిల్లలు డ్రాప్ అవుట్ అయినారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వం చేసిన దాఖలాలు కూడా లేవు. రాయగడ్ జిల్లాలో కందకుట్టి స్కూలు మూసివేసిన తర్వాత సమీప స్కూలు 5 కి.మీ. దూరం ఉండడంతో తల్లిదండ్రులు పిల్లల్ని బడికి పంపలేదు. అనేక గ్రామాల పిల్లలు సమీప స్కూలుకు వెళ్ళడానికి నదులు, కొండలు దాటి వెళ్ళాల్సిన స్థితి. అందువల్ల వీరంతా డ్రాప్అవుట్‌లుగా మిగిలిపోయారు. మూసివేస్తే వచ్చే పర్యవసానాలపై ఇప్పుడు చేసిన సర్వే ముందుగా చేసివుంటే ఇంతమంది పిల్లల చదువుకు ఆటంకం కల్గివుండేది కాదు. 7030మంది పిల్లల చదువు మూసివేత వల్ల లయతప్పింది.

ఇదే పని చేయాలనుకొంటున్న మన రాష్ట్ర ప్రభుత్వం ఒరిస్సా గుణపాఠం నేర్చుకొంటుందా? నేర్చుకొకపోతే మనమే చెప్పడానికి గ్రామస్థులతో కలిసి సిద్ధపడాలి.

### ఆధునిక విద్య సమాజాన్ని ఫెయిల్ చేసింది! వేదాధ్యయనం భవిషత్తరాలకు అవసరం!!

**-జవదేవ్‌కర్**

మానవ అభివృద్ధి శాఖామంత్రి ప్రకాష్ జవదేవ్‌కర్ "మా మంత్రిత్వ శాఖ విద్యార్థులకు సిలబస్‌లో భారం"గా వున్న భాగాలు తొలగించి విలువలకు (ఏ విలువలు?) సంబంధించిన అంశాలను పొందుపర్చబోతున్నామని" చెప్పారు. ఉజ్జయినిలో 3 రోజుల పాటు జరిగిన "అంతర్జాతీయ గురుకుల సమ్మేళన్"లో జవదేవ్‌కర్ పాల్గొని పై వాఖ్యలు చేశారు. 900 గురుకులాలకు చెందిన ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భగవత్, హెచ్ఆర్‌డి సహాయమంత్రి సత్యపాల్ సింగ్‌లు కూడా పాల్గొన్నారు.

జవదేవ్‌కర్ మాట్లాడుతూ 11,12 తరగతుల విద్యార్థులకు భారత్ బోధ్ (భారతీయ స్పృహ) ఒక సబ్జెక్ట్‌గా ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఇందులో ప్రాచీన భారతీయ విద్య, ఖగోళ శాస్త్రానికి, సైన్స్, విమానయానానికి ఏ విధంగా దోహదపడిందో వివరిస్తుందని చెప్పారు.

హెచ్ఆర్‌డి సహాయమంత్రి సత్యపాల్‌సింగ్ "ఆధునిక విద్య విఫలం అయింది. వేద విద్య మాత్రమే భవిషత్తరాలను దేశ భక్తులుగా తయారు చేస్తుంది. ఆధునిక విద్య పెరుగుతున్న నేరాలను అరికట్టడంలో ఫెయిలయింది. ప్రతిబాలుడూ మొదటి ఐదు సంవత్సరాలు గురుకులాలకు వెళ్ళాల్సిన అవసరం వుంది'' అని మాట్లాడారు.




**సిహెచ్.శ్రీహరి**
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు


మానవ అభివృద్ధి శాఖామంత్రులు ఇద్దరూ రోజుకో ప్రకటన, వారానికో విద్యా సంస్కరణ ప్రతిపాదనలు చూస్తుంటే, వీళ్ళు మానవ అభివృద్ధి కాకుండా మతోన్మాభివృద్ధి చేయాలను కొంటున్నారా? అనిపిస్తుంది.

### విద్యాహక్కు చట్టమా, లాటరీ హక్కు చట్టమా?

2009లో వచ్చిన విద్యాహక్కు చట్టం వాస్తవంగా విద్యను హక్కుగా ఇవ్వడం లేదు. ఒక లాటరీ అవకాశంగా ఇస్తోంది. పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్ళలో విద్యాహక్కు చట్టం ప్రకారం 25% సీట్లు కేటాయించడం చూస్తే విద్య హక్కుగా కాకుండా లాటరీలో దొరికే అదృష్టంగా వుంది. ముంబయ్‌లో 347 ప్రైవేటు స్కూళ్ళలో 8374 సీట్లు (25%) కోసం 10628 దరఖాస్తులు వచ్చాయి. పూనెలో 933 స్కూళ్ళలో 16422 సీట్ల కోసం 42,108 దరఖాస్తులు వచ్చాయి. నాగపూర్‌లో 6985 సీట్ల కోసం 23,631, ఔరంగాబాద్‌లో 6371 సీట్ల కోసం 11,121 అర్జీలు రావడం జరిగింది. కర్నాటక, ఉత్తరప్రదేశ్ లాంటి అనేక దగ్గర్ల ఇదే స్థితి. ఇటీవల వచ్చిన ఒక హిందీ సినిమాలు ఒక అబ్బాయి తనకు లాటరీలో ప్రైవేటు స్కూల్లో సీటు రానందుకు ఏడుస్తూ తండ్రికి క్షమాపణ చెప్పడం ప్రస్తుత విద్యావ్యవస్థ దయనీయతను తెల్పుతుంది. ఇటువంటి Seat Crunch నుండి బయపడడానికి కొందరు అవకాశంగా తీసుకొని తప్పుడు పరిష్కారాలు సూచిస్తున్నారు. ఒకటి సీట్లు పెంచడం అయితే రెండోది ఇదంతా ఎత్తేసి ఓచర్ సిస్టం తీసుకురావడం.

ప్రభుత్వ విద్యకు ఎంత ప్రమాదకరమైన ధోరణి ఇది.? అసలు ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టాన్ని సరిగా అమలు చేయకపోవడం వ్యూహాత్మంకగా ఇటువంటి ప్రమాదకర పర్యవసానాల వైపుకు ప్రభుత్వ విద్యను నెట్టడానికా? ☯


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ₹ | 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - ₹ | 650/- |
| దశాబ్ది చందా | - ₹ | 1250/- |




# మార్గదర్శి దాచూరి

యుటియఫ్ ఉద్యమ నిర్మాత, ఎస్‌టిఎఫ్‌ఐ ప్రధానకార్యదర్శి దాచూరి రామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి స్మారకోపన్యాసం మే 2వ తేదీన నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగింది.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగిన స్మారకోపన్యాస సభలో 'ఫెడరల్ వ్యవస్థ – ప్రత్యేకహోదా' అంశంపై పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం స్మారకోపన్యాసం చేశారు.

రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ సభను ప్రారంభిస్తూ దాచూరి రామిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించేందుకు జీవితం త్యాగం చేశారని, కార్యకర్తలకు క్రమశిక్షణతో పాటు, సిద్ధాంతం పట్ల అవగాహన కల్గించారని అన్నారు. జీవితంలో చివరి నిమిషం వరకు ఉద్యమం కోసం పనిచేశారని, ఆ తరం వారు సాధించిపెట్టిన సౌకర్యాలు నేటి ప్రభుత్వాలు రద్దు చేస్తున్నాయని అన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తన లాంటి కార్యకర్తల్ని ప్రోత్సహించి ముందుకు నడిపే శక్తిగా రామిరెడ్డి పనిచేశారని, శాసనమండలిలో విద్యారంగ సమస్యలేకాదు ప్రజా సమస్యల గురించి కూడా మాట్లాడటం ద్వారా శాసనమండలికి వన్నె తెచ్చారని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రామిరెడ్డికి నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర ఉందని, రామిరెడ్డి ఉద్యమ జీవితం నెల్లూరు జిల్లా నుండి ప్రారంభం అయిందన్నారు. మంచి ఉపాధ్యాయుడే మంచి కార్యకర్త అని చెప్పడమే కాదు తాను పనిచేసే చోట నివాసం ఉండటమేగాక ఆనాటి సామాజిక పరిస్థితుల్లో పెత్తందార్లను ఎదిరించి పేద ప్రజలకు విద్యను అందించారన్నారు.

దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించేందుకు కృషిచేసి ఎస్‌టిఎఫ్‌ఐ ఏర్పాటు చేసి మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటీకరణను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న నేటి తరుణంలో విద్యారంగ వ్యాపారీకరణను వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

సభలో జిల్లాశాఖచే ముద్రించబడిన మార్గదర్శి రామిరెడ్డి పుస్తకాన్ని రామిరెడ్డి కుమార్తె డా॥ ఎం.ప్రగతి రచించిన కోయిల చెట్టు పుస్తకాన్ని ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. స్మారకోపన్యాస సభను నిర్వహించిన నెల్లూరు జిల్లాశాఖకి అభినందనలు తెలిపారు.

## ఇది ఫెడరలిజం పరిరక్షణా పోరాటం!



ఈరోజు రామిరెడ్డిగారి ద్వితీయ వర్ధంతి. మరోసారి ఆయన బాటలో నడుస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఈసారి ఆయన్ని స్మరించుకొంటూ మనం ప్రత్యేక హోదా గురించి మనం మాట్లాడుకోవాలనుకొన్నాం. అసలు ఈ సమస్యకు మూలం ఎక్కడుంది?

ఇది కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి రాజకీయ దృక్పథంలో వుంది. ఇదేదో మనం హడావుడిగా విడిపోవల్సివచ్చింది గాబట్టి, కొన్ని సాంకేతిక న్యాయ సమస్యలు ఎదురవుతున్నై కాబట్టి ఎదురైన అంశంగా పరిమితం చేసి చూడకూడదు. ఒక రాజకీయ తాత్విక దృక్పథం నుంచి చూడాలి.

భారతీయ జనతాపార్టీ ఆర్.యస్.యస్. రాజకీయ విభాగం. దాని మాతృ సంస్థకు ఈ దేశ చరిత్ర పట్ల, వారసత్వం పట్ల, ప్రస్తుత పరిస్థితులపట్ల, భవిష్యత్తు పట్ల తనదైన దృక్పథం ఒకటి వుంది. అది అఖండ హిందూ రాజ్యంగా భారతదేశం ప్రపంచానికి మార్గదర్శి కావాలని కోరుకొనే సంస్థ. గతంలో ఏ శివాజీనో, సముద్రగుప్తుడో (అశోకుడూ, అక్బరూ దానికి బద్ధశత్రువులు) ఒక చక్రవర్తిగా పాలించినపుడు మిగతా ప్రాంతాలన్నీ తమ కాళ్ళకింది సామంతుల చేతిలో వున్నట్టు ఇప్పుడూ భారతదేశం వుండాలనేది వాళ్ళ సిద్ధాంతం. దీన్ని వారు బహిరంగంగానే చెపుతున్నారు. కేంద్రం బలంగా వుండాలి. రాష్ట్రాలు బలహీనంగా వుండాలి. అవి చిన్నవిగా (వీలునన్ని ముక్కలుగా) వుండాలి. రాజకీయంగా కూడా రాష్ట్రాలు తమపై ఆధారపడేలా వుండాలి. తమ ఆదుపాజ్ఞల్లో నడవాలి. దీన్ని దాపరికం లేకుండా వాళ్ళు ప్రకటిస్తున్నారు. అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

జి.యస్.టి.నే తీసుకొందాం. పైకి దేశమంతా ఒక పన్ను విధానం వుంటుందని, అందువల్ల అంతటా ఒకే రేట్లు వుంటాయని, పలు దొంతరల పన్నులుండవని దీనివల్ల వాణిజ్యం సజావుగా నడవడంతో పాటు వినిమయ దార్లు కూడా సుఖపడుతారని చెపుతున్నారు. దేశమంతా ఒక మార్కెట్ కావాలనే అంతర్జాతీయ అవసరాల కోసం దీన్ని తేవడం ఎంత నిజమో, పన్నుల విధానం మొత్తం కేంద్రం చేతిలోకి తీసుకోవడం కూడా అంతే వాస్తవం. పేరుకు ఒక కౌన్సిల్ వుంటుంది. అక్కడ చిన్న రాష్ట్రాలు, ప్రతిపక్షాల రాష్ట్రాలు మాట్లాడలేవు. కేంద్రమే పెత్తనం చేస్తుంది.

మనదేశం భౌగోళికంగానూ, సాంస్కృతికంగానూ మాత్రమే గాక రాజకీయంగా కూడా చాలా భిన్నత్వం వున్న దేశం. వనరులు పుష్కలంగా వున్న రాష్ట్రాలున్నాయి. ఏమీలేని రాష్ట్రాలున్నాయి. సరిహద్దు రాష్ట్రాలున్నాయి. గిరిజన రాష్ట్రాలున్నాయి. అనలింకా భారతదేశంలో ఇమడని ఈశాన్య రాష్ట్రాలున్నాయి. రాజ్యాంగమే అమలు కావడానికి వీలులేని జమ్ముకాశ్మీర్ వుంది. చైనా తనదని చెపుతున్న అరుణాచల్ ప్రదేశ్ వుంది. సుదీర్ఘ సమాంతర ద్రవిడ సంస్కృతి వున్న దక్షిణాదివుంది. ప్రపంచంలోని చాలా దేశాల కంటే ఎక్కువ జనాభా వున్న ఉత్తరప్రదేశ్, బీహార్లున్నాయి. రాజకీయంగా ఇక చెప్పనే అవసరం లేదు. భిన్నదృక్పథాల, పొందికల భిన్న రాష్ట్రాలున్న దేశం మనది.



ఆయా రాష్ట్రాల రాజకీయ సామాజిక అవసరాల దృష్ట్యా ఆయా పార్టీలు, ప్రాంతీయ పార్టీలేగాదు జాతీయ పార్టీలు కూడా ఎన్నికల్లో వాగ్దానాలు చేస్తాయి. స్థానికావసరాలకు తగ్గ ప్రణాళికలు రూపొందిస్తాయి. దీనికి తగ్గట్టు నిధులు సమకూర్చుకొంటాయి. కేంద్రం నుంచి వాటా కోరుతాయి.

జి.యస్.టి.తో ఈ వ్యవహారమంతా తల్లకిందులైంది. ఇప్పటి లాగా ఇక రైతుల రుణమాఫీలూ, నవరత్నాలూ లాంటివి కుదరవు. దీన్ని టాక్స్ న్యూట్రాలిటీ అన్నారు గానీ ఇది పొలిటికల్ న్యూట్రాలిటీ కోసం చేసిన పని.

అలాగే స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని చూడండి. ఎక్కడో ఢిల్లీలో కూచుని ఒక పారిశ్రామిక వాణిజ్య సంస్థ రూపొందించి రాష్ట్రాల మీదరుద్దింది. ప్రైవేటు వైద్య సంస్థల చట్టం కూడా ఇంతే. (దీన్ని మొన్న శాసన మండలిలో తిప్పిపంపాము). చిన్న ప్రైవేటు స్కూలు, ఆసుపత్రి ఎలా వుండాలో కూడా కేంద్రమే చెపుతుంది. చట్టాలు చేసిమరీ పంపుతుంది. రాష్ట్రాలు దీన్ని గుడ్డిగా ఆమోదించి అమలు చెయ్యాలి.

ఇలా బిజెపి అధికారంలోకి వచ్చాక ఒక పద్ధతి ప్రకారం నరుక్కొస్తోంది. దీనికి తోడు రాజకీయంగా వీలున్నంత బలహీనులు, తమపై ఆధారపడ్డవారు మాత్రమే వుండాలని సకల ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నది కూడా ఇదే. గతంలోనూ ఇందిరాగాంధీ ఇలానే చేసినా రాష్ట్రాలు అంతో ఇంతో బలంగా వుండేవి. బలమైన నాయకత్వం కూడా వుండేది. ఎమెర్జెన్సీ తర్వాత కేంద్రాన్ని శాసించగల నాయకులు, పార్టీలూ కూడా ప్రాంతీయంగా మనం చూచాం. బిజెపి దీన్ని ఆమోదించడానికి సిద్ధంగా లేదు.

మన రాజ్యాంగం 'యూనియన్' అని మన దేశాన్ని పేర్కొంది. ఫెడరలిజాన్ని మనం జాతీయోద్యమ లక్ష్యంగా వారసత్వంగా పేర్కొంటున్నాం. భాషా ప్రయుక్త రాష్ట్రాల స్ఫూర్తి కూడా ఇదే.

ఇప్పుడు దీనికి తీవ్రమైన ఎదురుదెబ్బ కేంద్రం నుంచి తగులుతోంది. ఫలితంగా రాష్ట్రాలు ఉనికి కోల్పోపోతున్నాయి. ఆర్థిక మంత్రుల సమావేశం తిరువనంతపురం, విజయవాడల్లో జరగడాన్ని గమనించండి. దక్షిణాది రాష్ట్రాలు దేశం నుంచి విడిపోవాలని కూడా కొందరు మాట్లాడాన్ని గమనించండి. ప్రాంతీయ పార్టీల ఫ్రంట్ ప్రస్తావనల్ని గుర్తించండి. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలను ఆఘమేఘాల మీద అనర్హుల్ని చెయ్యడాన్ని చూడండి. అన్నా డియంకెలో పెట్టిన చిచ్చును, చౌరబాటునూ చూడండి. మన రాష్ట్రంలో జరుగుతున్నది పరిశీలించండి. ఇక్కడ కూడా తమకు ఎక్కువ సీట్లు ఇచ్చేవారు, తమపై ఆధారపడేవారూ కావాలి గానీ వెన్నుముక వుండేవా వుండరాదు. తెలుగుదేశం దానికి సిద్ధపడలేకపోతోంది.

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ రాజకీయ ధోరణిని చూడకుండా ప్రత్యేక హోదాను విడిగా మనం చూడలేము. దీనికోసం జరిగే పోరాటం కూడా క్రమంగా ఫెడరలిజాన్ని కాపాడుకోనే పోరాటంగా, బిజెపి రాజకీయ సిద్ధాంతాన్ని ప్రతిఘటించే పోరాటంగా, కేంద్ర ఆధిపత్య ధోరణికి ధిక్కారంగా మారకతప్పదు. అప్పుడిది దేశ వ్యాప్తపోరాటంగా దీర్ఘకాలిక పోరాటంగా కూడా మారితీరుతుంది. ఆర్థిక పోరాటాన్ని దాటి ఆత్మాగౌరవ పోరాటంగానూ రూపాంతరం చెందుతుంది.

**(దాచూరి రామిరెడ్డి స్మారకోపన్యాసం చేస్తూ వి.బి.యస్ చేసిన వాఖ్యలు)**

## ఎస్‌టిఎఫ్ఐ మహాసభల కర్తవ్యాలు

1) సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిని పునరుద్దరించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా జూన్ 12వ తేదీన AISGEFతో కలిసి రాష్ట్ర, జిల్లా కేంద్రాలలో నిరసన ర్యాలీలు నిర్వహించాలి.
2) Education for Progress with Scientific Temper & Protect Teacher Rights with Dignity.

అనే 7వ మహాసభల లక్ష్యాన్ని జూన్, జులై రెండు నెలల పాటు దేశవ్యాప్తంగా సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా ఉపాధ్యాయుల్లోకి తీసుకెళ్ళాలని నిర్ణయించారు.

# ఆదర్శనేత అమరజీవి రామిరెడ్డి




కొండవీటి జోజయ్య
యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు


రాష్ట్ర, జాతీయ ఉపాధ్యాయ ఉద్యమాలకు నేతృత్వం వహించి, ఎన్నో సేవలందించిన రామిరెడ్డి గారు అమరులై అప్పుడే రెండు సంవత్సరాలు అవుతోంది. రామిరెడ్డిగారి వ్యక్తిత్వం, త్యాగం, నిబద్ధతలు ఉద్యమ కార్యకర్తలకు స్ఫూర్తినిస్తూ చిరకాలం కొనసాగుతూనే వుంటాయి. కాగా ఆయనతో కూడిన జ్ఞాపకాలు, అనుభూతులు ఎన్నెన్నో నిరంతరం మన మదిలో మెదులుతూనే వుంటాయి. ఆయన ద్వితీయ వర్ధంతి (02.05.2018) సందర్భంగా వాటిని మరోసారి స్మరించుకోవడం ఉద్యమవారసులు మరింత నిబద్ధతతో పని చేయడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నాను.

రామిరెడ్డిగారి జీవితమంతా ఉద్యమాల చరిత్రే! ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయునిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం ఉపాధ్యాయ ఉద్యమంలో తాలూకా, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు కొనసాగింది. వారు వేసిన ఆ పునాదుల బలంతోనే ఆ ఉద్యమాలన్నీ నేటికి ఎన్నో ఆటుపోటుల మధ్య నిలదొక్కుకొని మునుముందుకు కొనసాగ గలుగుతున్నాయి.

రాష్ట్ర, జాతీయ ఉపాధ్యాయ ఉద్యమాలలో రెండున్నర దశాబ్దాల పాటు రామిరెడ్డిగారితో కలిసి పనిచేయడం నాకు లభించిన మహదావకాశం. ఆయన శిక్షణలో కార్యకర్తలుగా ఎదిగి, పనిచేసిన వారు తమ వ్యక్తిత్వాన్ని చివరికంటా నిలుపుకొని, నిబద్ధతతో పని చేశారని, చేస్తారని నాకున్న గట్టి నమ్మకం. అట్టి వ్యక్తిత్వాన్ని, నిబద్ధతను నేటితరం కార్యకర్తలు కూడా పుణికిపుచ్చుకొని పని చేయడానికి రామిరెడ్డిగారి కార్యప్రస్థానాన్ని తెలుసుకోవడం ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తాను.




**యుటియఫ్ నిర్మాణం.... రామిరెడ్డిగారు**

ఒక చారిత్రక అవసరంగా 1974 ఆగస్టు 10వ తేదీన యుటియఫ్ ఆవిర్భవించడంలోను, అది రాష్ట్ర వ్యాపిత తొలి ఉపా ధ్యాయ సంఘంగా విస్తరించడంలోను రామిరెడ్డిగారు అమరజీవులు అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం గార్లతో కలిసి అవిశ్రాంత కృషి చేశారు. యుటియఫ్ పురోభివృద్ధిని జీర్ణించుకోలేని కొన్ని సోదర సంఘాలు ఆనాడు చేసిన అసత్య, అనైతిక ప్రచార దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతూ కార్యకర్తలకు మరింత ఉత్తేజాన్ని అందించిన ఆయన ఉపన్యాసాలు, రచనలు అమూల్య మైనవి. కాగా యుటియఫ్‌కు ప్రభుత్వ గుర్తింపును (జనవరి 1988), జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వంను (జులై 1997) సాధించుటలోను రామిరెడ్డిగారి కృషి మరువలేనిది.

రోజువారీ సంఘ కార్యకలాపాలు సజావుగా సాగటానికి స్వంత కార్యాలయ భవనాలు అవసరమని భావించిన యుటియఫ్ అందుకు పలు సందర్భాలను వినియోగించు కొన్నది. ఆ క్రమంలో తొలుత విజయవాడలోను, ఆ తదుపరి హైదరాబాద్‌లోను, వివిధ జిల్లాలు, ప్రాంతాలలోను యుటియఫ్ భవనాలను నిర్మించుకోవడంలో రామిరెడ్డి గారి చొరవ, కృషి ఎంతో వున్నది.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైయున్న ప్రభుత్వ ఉత్తర్వుల పరిజ్ఞానాన్ని అత్యంత సులభ శైలిలో ఉద్యమ తరగతుల ద్వారా వారికి అందించిన రామిరెడ్డిగారి ఒరవడి సాటిలేనిది. అంతేగాదు, ప్రభుత్వ ఉత్తర్వులు అందరికి అందుబాటులో వుండటానికై వాటిని అధ్యాపక దర్శినీల పేరుతో కూర్పుచేసి, ప్రచురించడంలో ఆయన పాత్ర ఎంతగానో వున్నది. అట్లే నియమ నిబంధనల సారాంశాన్ని ఉపాధ్యాయులు సులభంగా గ్రహించడానికి రాష్ట్రంలోనే మొదటగా యుటియఫ్ డైరీని 1981లో ప్రచురించడంలోను ఆయన కృషి ఎంతో వున్నది. ఐక్య ఉపాధ్యాయ మాసపత్రికలో నియమ నిబంధనలు, ప్రశ్నోత్తరాలు వంటి ప్రత్యేక శీర్షికలను నిర్వహించడంలో ఆయనకు ఆయనేసాటి. ఉపా ధ్యాయులకు, కార్యకర్తలకు ఉత్తేజాన్ని, విజ్ఞానాన్ని అందించే యుటియఫ్ మహాసభలు, విద్యా సదస్సులు మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం, వాటిలో విద్య, సామాజిక, ఆర్థిక అంశాలపై విలువైన విశ్లేషణలను అందించే ఉపన్యాసకులను సమ కూర్చడం వంటివి ఆయన సమర్థతకు నిదర్శనాలుగా వుండేవి.

యుటియఫ్ ఆవిర్భావం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పనిచేస్తూ వచ్చిన రామిరెడ్డిగారు 1980లో రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలను చేపట్టి, అందులో పూర్తికాలం పనిచేయడానికి 16 సం॥లు సర్వీసును తృణప్రాయంగా వదలివేసి ఉద్యమానికి అంకితమైన త్యాగశీలి. రాష్ట్ర అధ్యక్షునిగా 2000 జనవరి వరకు, గౌరవాధ్యక్షునిగా 2001 మే వరకు, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధానసంపాదకునిగా 2005 ఫిబ్రవరి వరకు నిబద్ధతతో పనిచేసిన రామిరెడ్డిగారు ఆ పదవులన్నిటికి వన్నె తెచ్చారనడం ఏ మాత్రం అతిశయోక్తికాదు.

ఉద్యమ పోరాటాలకు దన్నుగా శాసనమండలిని కూడా వేదికగా వినియోగించుకోవాలని యుటియఫ్ నిర్ణయించినప్పుడు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎన్నికై 1982 నుండి 1985 వరకు, ఆపై 22 సం॥ల తరువాత శాసనమండలి పునరుద్ధరణ జరిగినప్పుడు మరల అదే నియోజకవర్గం నుండి

2007లో ఎన్నికై 2011 వరకు ప్రాతినిధ్యం వహించారు. యుటియఫ్ మద్దతుతో 2007లో గెలుపొందిన 7గురు శాసన మండలి సభ్యులతో పిడిఎఫ్ అనే ఫ్రంట్‌ను ఏర్పాటుచేసి, దాని ఫ్లోర్ లీడర్‌గా విద్యారంగ సమస్యలపైననే గాక, పలు సామాజిక సమస్యలపై చేసిన అసాధారణ కృషి ద్వారా శాసనమండలి చరిత్రలో పిడిఎఫ్‌కు ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టారు.

**ఐక్యఉద్యమాలు.... రామిరెడ్డి గారు...**

ఐక్యఉద్యమాల ఆవశ్యకతను గుర్తించిన యుటియఫ్ ఐక్య ఉద్యమ వేదికలుగా ఫ్యాప్టో, జాక్టో, సిసిఆర్‌టియు, యుయస్‌పిఎస్; ఉద్యోగ-ఉపాధ్యాయ జెఏసి వంటి సంస్థల నిర్మాణంలో గణనీయ మైన పాత్ర నిర్వహించింది. యుటియఫ్ ప్రతినిధిగా రామిరెడ్డిగారు వాటన్నిట మార్గదర్శక పాత్రను నిర్వహించారు.

రాష్ట్ర స్థాయిలోనేగాక జాతీయ స్థాయిలోను ఐక్యఉద్యమాల అవసరాన్ని గుర్తించిన యుటియఫ్ వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో సిసియస్‌టిఓ (1997 మార్చి) ఏర్పాటులోను, ఆ తదుపరి యస్‌టిఎఫ్ఐ (2000 ఆగష్టు) స్థాపనలోను ముఖ్యపాత్రను పోషించింది. రామిరెడ్డిగారు సిసియస్‌టిఓ కన్వీనర్‌గాను, యస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శిగాను, తరువాత కాలంలో అధ్యక్షునిగాను బాధ్యతలు చేపట్టి జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ ఐక్యఉద్యమం వేళ్ళూనుకొనేందుకు విశేషమైన కృషిని అందించారు.

**ఆదర్శనేత, అధ్యయనశీలి, విశిష్ట విశ్లేషకుడు**

వివిధ అభిప్రాయాలు కలిగి, వివిధ కేడర్లకు వివిధ యాజమాన్యా లకు చెందిన ఉపాధ్యాయులను ఉద్యమంలో యిముడ్చుకొని, వారిని కార్యకర్తలుగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన మెళుకువలు అసాధారణంగా వుండేవి. ఆయా సందర్భాలలో ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై కూలంకషంగా చర్చించడం, పరిష్కారానికై దశాల వారీ కార్యక్రమాలను సూచించడం, అవసరమైతే స్వయంగా ప్రాతినిధ్యాలు చేయడం ద్వారా ఉపాధ్యాయులకు, యుటియఫ్ శాఖలకు అండదండలు అందించేవారు. సభలు, సమావేశాలలో కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ సూటిగా మాట్లాడటం, వనరులు సమకూర్చుకోవడంలో మెళకువలను నేర్పడం, దాతలను కలిసి విరాళాలను సేకరించడం, కార్యకర్తల ఇళ్ళలో బసచేసి, వారి కుటుంబ సభ్యులు సహకరించే విధంగా నచ్చజెప్పడం వంటి నిరంతర కార్యక్రమాలలో ఆయన అవిశ్రాంతంగా పనిచేస్తుండేవారు.

మంచి కార్యకర్తగా ఎదగాలంటే నిరంతర అధ్యయన శీలిగా వుండాలని రామిరెడ్డిగారు గట్టిగా నమ్మేవారు. అందుకనే విద్యారంగ విషయాలనేగాక, వాటికి నేపధ్యంగా వుండే సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను లోతుగా అధ్యయనం చేసేవారు. వాటన్నిటిని సూటిగా, సులభగ్రాహ్యంగా విశ్లేషించి చెప్పడం ఆయనకున్న ఒక ప్రత్యేక నైపుణ్యం. అట్టి విశ్లేషణలతో ఆయన వ్రాసే వ్యాసాలు, ప్రచురించే చిరుపుస్తకాలు కార్యకర్తలకు కరదీపికలుగా ఉపయోగ పడుతుండేవి. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళు యివ్వాలనే డిమాండులోని హేతుబద్ధతను, భాషా పండితులకు కూడా అప్‌గ్రేడెడ్ స్కేళ్ళను యివ్వాలనడంలోని న్యాయబద్ధతను, ప్రభుత్వ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలను అమలు పరచవలసిన ఔచిత్యాన్ని తెలుపుతూ ఆయన వ్రాసిన విశ్లేషణాత్మక రచనలను అందుకు ఉదాహరణలుగా మనం చూడవచ్చు.

**అందరికీ ఆత్మీయుడు.... రోల్‌మోడల్... రామిరెడ్డిగారు**

రామిరెడ్డిగారు కార్యకర్తలను అమితంగా ప్రేమించేవారు. వారిని అభిమానంతో ఆదరించి కష్టసుఖాలు తెలుసుకొనేవారు. సాధారణ ఉపాధ్యాయులను కూడ స్నేహపూర్వకంగా పలకరిస్తూండేవారు. కనుకనే రాష్ట్రమంతటా వివిధ స్థాయిలలో పనిచేసే కార్యకర్తలతో పాటు, సాధారణ ఉపాధ్యాయులూ ఆయనను తమ ఆత్మీయుడుగా భావించేవారు.

ఉత్తమ వ్యక్తిత్వం, నీతి-నిజాయితీలకు నిర్భీతికి నిలువుటద్దంగా వుండే రామిరెడ్డిగారు కార్యకర్తలకు ఒక 'రోల్‌మోడల్"గా వుండే వారు. అధ్యక్షునిగా వున్నా, శాసనమండలి సభ్యుడుగావున్నా ఆయన వంట ఆయనే చేసుకోవడం, ఆయన బట్టలు ఆయనే ఉతుక్కోవడం నిత్యకృత్యంగా వుండేది. శారీరకంగా, మానసికంగా ఎంతో దృఢమైన వ్యక్తి ఆయన. అందుకు తగినట్లుగానే ఆయన వ్యవహార శైలికూడ ఒక ప్రత్యేకతను కలిగివుండేది. కార్యకర్తల పట్ల ఎంత ఆప్యాయత చేసేవారో, సందర్భంవస్తే అంత నిర్మొహటంగా ఎవరి తప్పులనైనా ఎత్తిచూపేవారు, ఖండించేవారు; వాటిని సవరించుకోవ డానికి అవకాశమిస్తూ తగు సూచనలు చేసేవారు.

**రామిరెడ్డిగారితో నా అనుబంధం**

యుటియఫ్ కార్యకర్తలు పలువురితో పోల్చిచూసినప్పుడు నేను జూనియర్ కార్యకర్తను. అయినా అమరజీవులు వెంకటస్వామిగారు, మైనేనిగారు, రామిరెడ్డిగారు నిబద్ధతగల కార్యకర్తగా గుర్తించి, ప్రోత్సహించి, నన్నొక రాష్ట్రస్థాయి కార్యకర్తగా తీర్చిదిద్దారు. ఆ ముగ్గురిలోను బాధ్యతలరీత్యా నాకు రామిరెడ్డిగారితో మరింత అనుబంధం వుండేది.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శిగా, సహాధ్యక్షులుగా, అధ్యక్షునిగా, పత్రిక ప్రధాన సంపాదకులుగా, ప్రచురణల విభాగం బాధ్యునిగా, జాతీయస్థాయిలో సిసిఎస్‌టిఓ, ఎస్‌టిఎఫ్ఐలలోను రామిరెడ్డిగారితో కలిసి పనిచేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తాను. ఆ కాలమంతా ఆయన నాకందించిన ఆత్మీయత, అనురాగాలు, జీవితాంతం తీపిగుర్తులుగా మిగిలే వుంటాయి.

కాగా, కొన్ని కుటుంబ యిబ్బందులు వలన, సంస్థాగత కారణాలు మరికొన్నింటివలన ఉద్యమంలో యాక్టివ్ కార్యకర్తగా పనిచేయలేక పోయినను రామిరెడ్డి గారు అందించిన విలువలతో చివరి వరకు జీవించగలననే నమ్ముతున్నాను. అట్లే నేటితరం కార్యకర్తలు కూడా రామిరెడ్డిగారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, నిబద్ధతతో మన ఉద్యమ పురోభివృద్ధికై నిరంతర కృషి చేస్తారని ఆశిస్తున్నాను. అదే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుంది.

**ఆ ఆదర్శనేత అమరజీవి రామిరెడ్డిగారికి జోహార్లు!**

# STFI 7వ జాతీయ మహాసభలు విజయవంతం




స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిఎఫ్ఐ) 7వ జాతీయ మహాసభలు ఒరిస్సా రాష్ట్రంలోని పూరి పట్టణంలో టౌన్ హాలు నందు మే 4,5,6 తేదీలలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. దేశవ్యాప్తంగా 29 ఉపాధ్యాయ సంఘాల నుండి 750 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. మే 4వ తేది ఉదయం 10 గం॥లకు ఎస్‌టిఎఫ్ఐ అధ్యక్షులు కామ్రేడ్ అభిజిత్ ముఖర్జీ ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి సి.ఎన్.భారతి అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది. ఆహ్వాన కమిటి చైర్మన్ పద్మశ్రీ దేవి ప్రసన్న పట్నాయక్ స్వాగతోపన్యాసం చేసారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మాజీ ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి.గోపాల్ గౌడ్ ప్రారంభోపన్యాసం చేసారు. గోపాల్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో నేడు నెలకొన్న రాజకీయ సామాజిక పరిస్థితుల వలన పౌరుల రాజ్యాంగ హక్కులు కాలరాయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. లౌకిక విలువలను నాశనం చేస్తూ మహిళలపై మీద లైంగిక దాడులు, మతపరమైన దాడులు చేస్తుంటే పాలకులు వాటికి వత్తాసు పలకటం శోచనీయం అన్నారు. దేశంలో చోటు చేసుకుంటున్న జమ్మూ కాశ్మీర్ కధువా, ఉత్తరప్రదేశ్ ఊనా వంటి సంఘటనలు దేశ ప్రతిష్టకు మాయనిమచ్చ వంటివి అన్నారు. ప్రతిరోజు ఏదోఒకచోట మహిళలుపై జరుగుతున్న లైంగిక దాడులు వలన మహిళలలో పూర్తి అభద్రతాభావం చోటు చేసుకుందన్నారు. శాస్త్రీయ దృక్పథంపైన విజ్ఞాన శాస్త్రాలను కించపరచేవిధంగా ప్రధాన మంత్రి, మంత్రులు దాడి చేయడం వెనుక మతోన్మాధ పాసిస్టు పోకడలు తెలియజేస్తున్నాయన్నారు. ఎన్‌డిఏ నాలుగేళ్ళ పాలనా కాలంలో అభ్యుదయ శక్తులపైనా, ప్రశ్నించే శక్తులపైన దాడులు జరుగుతున్నాయన్నారు. గౌరీలంకేష్, దబోల్కర్, పన్సారి, కల్బుర్గి వంటి వారిని ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ మతోన్మాద శక్తులు బలితీసుకుంటే హంతకులపై ఎటువంటి చర్యలు లేవన్నారు. న్యాయ వ్యవస్థలో కూడా ప్రభుత్వ జోక్యం మితిమీరిందన్నారు. విద్యారంగంలో కూడా మతోన్మాద తిరోగమన విధానాలు అమలు చేయడంపై అభ్యుదయ భావాలు కలిగిన ఉపాధ్యాయులు ఉద్య మించాలని పిలుపునిచ్చారు. ఒరిస్సా విధాన సభలోని ప్రతిపక్షనేత నర్సింగ మిశ్రా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్‌టిఎఫ్ఐ మహాసభలకు ఒరిస్సా రాష్ట్రం వేదిక కావడం సంతోషంగా ఉందని, 3 రోజుల చర్చలలో దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఉపాధ్యాయులంతా సంఘటితంగా పోరాడాలన్నారు. నానాటికి దేశ విద్యారంగంలో కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ వేగవంతం అవుతుందన్నారు. దీని వలన బలహీనవర్గాలకు నష్టం కలుగుతుందన్నారు. ఎఐఎఫ్‌యుసిటిఓ చైర్మన్ శ్రీ కేశవ్ భట్టాచార్య మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనివర్శిటిలలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిందన్నారు. యూనివర్శిటీలలో మతోన్మాద శక్తులను బలపరుస్తూ దేశ సమగ్రత సమైక్యతలకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తుందన్నారు. జెఎన్‌యు సెంట్రల్ యూనివర్శిటీలలో జరిగిన సంఘటనలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యాలన్నారు. పరిశోధనలపై బడ్జెట్‌లోని నిధులు కేటాయింపులు తగ్గిస్తూ అధ్యాపక పోస్టులు, ఆచార్య పోస్టులు సంవత్సరాల తరబడి భర్తీ చేయకుండా యూనివర్శిటీలను నిర్వీర్యం చేస్తుందన్నారు.

మధ్యాహ్నం నుండి జరిగిన ప్రతినిధుల సభకు చైర్మన్ అభిజిత్ ముఖర్జీ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి సి.ఎన్.భారతి సంఘ నివేదికను ప్రవేశ పెట్టారు. అంతర్జాతీయ, జాతీయ అంశాలతోపాటు ప్రభుత్వ విద్యారంగంపై జరుగుచున్న దాడులు, సంఘ నిర్మాణము, సంఘ కార్యకలాపాలు, ఉద్యమాలు, ప్రాతినిధ్యాలు భవిష్యత్ కర్తవ్యాలు మొదలగు అంశాలను గురించి వివరించారు. సంఘ ఆర్థిక నివేదికలను టి.కన్నన్ ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్న ప్రతినిధులు 8 గ్రూపులుగా నివేదికలోనికి అంశాలపైన 2 గంటల పాటు చర్చించారు.

రెండవ రోజు నివేదికపై చర్చలను ఎబిటిఎ ప్రతినిధులు ప్రారంభించారు. నివేదికలపై ఎపియుటియఫ్ నుండి అభిప్రాయాలను సంఘ అధ్యక్షులు షేక్ సాబ్జీ వివరించారు. కార్యకలాపాల రిపోర్టును రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీదేవి ప్రవేశపెట్టారు. 29 సంఘాలనుండి ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు.

మధ్యాహ్నం జరిగిన ఎడ్యుకేషన్ సెమినార్‌లో విక్రమ్‌సింగ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగంలో ఎన్‌డిఏ ప్రభుత్వం చొప్పిస్తున్న మతోన్మాద అంశాలు, కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణల గురించి వివరించారు. జాదవ్‌పూర్ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అశోక్‌నాధ్ బసు, భగవతి మహావిద్యాలయం అధ్యాపకులు సురేంద్రజనా మాట్లాడారు.

మూడవరోజు మహిళ ఉపాధ్యాయుల సమస్యలు అను అంశంపై ఎస్‌టిఎఫ్‌ఐ ఆలిండియా వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ యం.సంయుక్త అధ్యక్షతన జరిగింది. సదస్సును ఎస్‌టిఎఫ్‌ఐ వైస్ ప్రెసిడెంట్ ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య వక్తగా ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియు దావలే ఉత్తేజితమైన ప్రసంగం చేసారు. సమాజంలో కీలకమైన బాధ్యతలు పోషిస్తున్నప్పటికీ మహిళలకు తగిన రక్షణ కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నానాటికి మహిళలపై లైంగిక వేధింపులు తీవ్రమవుతున్నాయన్నారు. పనిచేసే ప్రాంతాలలో మహిళలకు రక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా మహిళలంతా ఇంటిపని, వంటపని చేయకుండా సమ్మెచేస్తే దేశం ఏమవుతుందో ఆలోచించుకోవాలన్నారు. సంఘటితంగా పోరాడటం ద్వారానే మహిళల హక్కులను కాపాడుకోగలమన్నారు. డెమోక్రాటిక్ వుమెన్స్ అసోసియేషన్ ఒడిస్సా అధ్యక్షురాలు శ్రీమతి పుష్పాదాస్ మాట్లాడారు.

ఎస్‌టిఎఫ్‌ఐ ఆలిండియా నూతన కమిటి ఎన్నికలు జరిగాయి. 80 మందితో జనరల్ కౌన్సిల్, 39 మందితో కార్యవర్గం, 22 మందితో ఆఫీస్ బేరర్స్ కమిటి ఏకగ్రీవంగా ఎన్నికైంది. నూతన కమిటి అధ్యక్షులుగా కామ్రేడ్ అభిజిత్ ముఖర్జీ, ప్రధాన కార్యదర్శి సి.ఎన్. భారతి జాయింట్ జనరల్ సెక్రటరీ కె.సి.హరికిషన్ తిరిగి ఎన్నికైనారు. ఎపియుటియఫ్ నుండి రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ వైస్ ప్రెసిడెంట్‌గాను, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, యుటియఫ్ మహిళా కార్యదర్శి కె.అరుణకుమారి (తూ॥గో॥) కార్యదర్శులుగాను ఎన్నికైనారు.

**సమావేశం పలు తీర్మానాలు ఆమోదించింది:**


1) నూతన పెన్షన్ పథకం(సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని,
2) విద్యాహక్కు చట్టాన్ని అర్థవంతంగా సమాజ అవసరాలకు అనుగుణంగా సవరించి 3 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలందరికి విద్యను ఉచితంగా అందించాలి.
3) దేశంలో కొఠారి సిఫారసులననుసరించి కామన్ స్కూలు సిస్టమ్ అమలు చేయాలి.
4) అడహక్, టెంపరరీ ఉపాధ్యాయులందరిని నాన్ టీచింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి.
5) రాష్ట్రాలలో ఖాళీగాయున్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.
6) 7వ వేతన సంఘ సిఫారసులు అలవెన్సులతో సహా అమలు చేయాలి.
7) విద్యారంగంలో మతోన్మాద విధానాలు విడనాడి సెక్యులర్ విలువలను కాపాడాలి.
8) విద్యారంగంలో అభ్యుదయ పురోగమన శాస్త్రీయ విలువలు పెంపొందించాలి.
9) ఉపాధ్యాయుల జవాబుదారీతనం పని సంస్కృతిని పెంపొందించుకోవాలి.
10) పార్లమెంటులో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేయాలి.
11) త్రిపుర, బెంగాల్‌లలో ఉపాధ్యాయులపై ప్రజలపైన జరుగుచున్న దాడులు అరికట్టాలి.

## కవిత — చెమట చుక్కను చిందిస్తేనే...

**– మహాకవి శ్రీశ్రీ**

కుదిరితే పరిగెత్తు...
లేకపోతే నడువు...
అదీ చేతకాకపోతే...
పాకుతూ పో...
అంతేకానీ ఒకే చోట అలా
కదలకుండా ఉండిపోకు...
ఉద్యోగం రాలేదని,
వ్యాపారం దెబ్బతినిందని,
స్నేహితుడొకడు మోసం చేశాడని,
ప్రేమించినవాళ్ళు వదిలి వెళ్ళి పోయారని..
అలాగే ఉండిపోతే ఎలా?
దేహానికి తప్ప, దాహానికి పనికిరాని
ఆ సముద్రపు కెరటాలే ఎగిసి ఎగిసి పడుతుంటే..
తలుచుకుంటే...
నీ తలరాత ఇంతే అన్నవాళ్ళు కూడా...
నీ ముందు తలదించుకునేలా
చేయగల సత్తా నీది,
అలాంటిది ఇప్పుడొచ్చిన
ఆ కాస్త కష్టానికే తలొంచేస్తే ఎలా?
సృష్టిలో చలనం ఉన్నది ఏదీ ఆగిపోకూడదు.
పారే నది... వీచే గాలి... ఊగే చెట్టు...,
ఉదయించే సూర్యుడు...
అనుకున్నది సాధించాలని
నీలో కసికసిగా ప్రవహిస్తుండే
ఆ నెత్తురుతో సహా...
ఏదీ ఏది ఆగిపోడానికి వీల్లేదు...
లే... బయలుదేరు...
నిన్ను కదలనివ్వకుండా చేసిన
ఆ మానసిక బాధల
సంకెళ్ళను తెంచేసుకో...,
పడ్డ చోటు నుండే పరుగు మొదలుపెట్టు...
నువ్వు పడుకునే పరువు...
నిన్ను చీదరించుకోకముందే
బద్ధకాన్ని వదిలేయ్...
నీ అర్థం...
నిన్ను ప్రశ్నించకముందే
సమాధానం వెతుక్కో...,
నీ నీడ నిన్ను
వదిలేయకముందే
వెలుగులోకి వచ్చేయ్...,
మళ్ళీ చెప్తున్నా...
కన్నీళ్ళు కారిస్తే కాదు...,
చెమట చుక్కని చిందిస్తేనే
చరిత్రను రాయగలవని తెలుసుకో...
చదివితే ఇవి పదాలు మాత్రమే,
ఆచరిస్తే... అస్త్రాలు.

# ఉపాధ్యాయుల గురించి గిజుబాయి..



తన జీవితమంతా పిల్లల చదువులకోసం కృషి చేసిన గిజుబాయి ఉపాధ్యాయుల గురించి చెప్పిన మాటలు....

కొట్టి దండించే టీచర్ల పట్ల పిల్లలు భయంతోనూ ద్వేషంతోనూ రగిలిపోతుంటారు. కాబట్టి టీచర్లు పిల్లలకు తమ మీద ద్వేషభావం కలుగకుండా నడుచుకోవాలి. కొందరు టీచర్లు క్రమశిక్షణ గురించి నిరంతరం పిల్లలకు నీతులు చెబుతూ బహిర్ముఖులై ఆత్మతృప్తి పొందుతూ ఉంటారు. ఇలా ఉండ కూడదు. టీచరు ఎల్లప్పుడూ అంతర్ముఖుడై ఉండాలి. ఉపాధ్యాయుడు శిక్షణా పద్ధతులు తెలుసుకొని ఉండడం మాత్రమే చాలదు అతడు పిల్లల పట్ల ప్రేమ కల్గిఉండాలి. బాలలతో కలిసి పోవాలి. పిల్లలు అభివృద్ధివైపు పరుగులు దీస్తూ ఉంటారు. కొత్త విషయాలవైపు ఆకర్షితులవుతూ ఉంటారు. టీచర్ అన్ని విషయాల పట్ల శ్రద్ధ కలిగిఉండాలి.

ఉత్తమ ఉపాధ్యాయుడు గర్విష్టిగా ఉండకూడదు. వినయశీలిగా ఓర్పుతో స్వతంత్రుడిగా స్నేహశీలిగా శాస్త్రబద్ధుడిగా ఉండాలి.

**ఉపాధ్యాయులంతా ఒక వర్గంగా సమీకృతం కావాలి. వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఆశయాలు ఉండాలి. సమాజాన్ని సుసంపన్నం చేసే విద్య బాలలకు అందించే బాధ్యత ఉపాధ్యాయు లందరిపైన ఉంది. ఉపాధ్యా యులంతా స్వయంగా సామాజిక బాని సత్వంనుండి, రాజకీయ బానిసత్వం నుండి విముక్తులై ఇతరులను కూడా (ప్రజలను) విముక్తులను చేయడానికి కృషి చేయాలి.**



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

**అధ్యయనం, అధ్యాపనం, ఉపాధ్యాయుల ఊపిరిగా ఉండాలి. ఉపాధ్యాయుడు చెట్లకిందనైనా బోధన చేయవచ్చు గాని బానిసత్వాన్ని అంగీకరించకూడదు. ఉపాధ్యాయుడు మొదట తాను సేవాభావంతో ఇతరులకు తోడ్పడాలి. అప్పుడే విద్యార్థులలో కూడా సేవా భావము పెంపొందుతుంది. సేవాభావం మనలో ఉంటే ట్యూషన్లు ఆగిపోతాయి. కులమతాల తేడా లేకుండా పిల్లలందరిని సమ భావంతో చూస్తాం.**

**ఉపాధ్యాయుడు విద్యాలయమూ ఎల్లప్పుడూ స్వతంత్రంగా ఉండాలి. సమాజానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరం ఉంటే అందుకు సిద్ధపడాలి.**

ఉపాధ్యాయుడు నిరంతరం జ్ఞాన సముపార్జనతో మునిగిపోయి ఉండాలి. జ్ఞాన సంపదలేని ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుడే గాదు. భిక్షుడు మాత్రమే. ఒక పేదవాడు మహాదాతగా నటించినట్లు అవుతుంది. సరకులేకుండా వ్యాపారం ప్రారంభించినట్లు వుంటుంది.

ఉపాధ్యాయుడు అన్ని పనులు తాను చేసుకోవాలి. పిల్లలు తమ పని తాము చేసుకొనేటట్లు శిక్షణనివ్వాలి.

ఇవన్నీ ఉపాధ్యాయుడు గురించిన గిజుబాయి అభిప్రాయాలు. అసలు ఎవరు ఈ గిజుబాయి.

**ఎవరు ఈ గిజుబాయి**

పిల్లల కోసం, పిల్లల వికాసం కోసం తన జీవితం సర్వస్వం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి గిజుబాయి. పై పై మాటలతో ఉపన్యా సాలతోగాక ఆచరణతో జీవి తాంతం పిల్లల గురించి చదువుల గురించి తపన బడ్డ యుగ పురుషుడు. పిల్లల గురించి ఇంతగా తపన బడ్డ మరో భారతీయుడు ఇప్పటికి పుట్టలేదు.

1885లో సరిగ్గా 130 సంవత్సరాల క్రిందట గుజరాత్ రాష్ట్రంలో 'చిత్తాల్' అనే చిన్న గ్రామంలో పుట్టాడు. బి.యల్ చదివి హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించాడు.

ఆయనకు ఉండే నిబద్ధత తార్కిక జ్ఞానం, పుస్తక పఠనం ఆయన్ని విద్యారంగంవైపు అడుగులు పడేటట్లు చేశాయి. ముఖ్యంగా "మాంటిస్సోరి మదర్" అనే చిన్న పుస్తకం ఆయన జీవితాన్ని మార్చివేసింది. ఈ పుస్తకం చదవడం పూర్తికాగానే ఆయనకు తన చిన్న నాటి చదువులు గుర్తుకు వచ్చాయి. ఏది ఏమైనా ఈ అశాస్త్రీయపు చదువుల నుండి పిల్లల్ని విముక్తి చేయాలను కొన్నాడు. అందుకోసం నడుం కట్టాడు.

"మాంటిస్సోరి మదర్" అనే పుస్తకం తనను ఎలా మార్చిందో గిజుబాయి మాటల్లోనే విందాం.

**వెలుగు నింపిన పుస్తకం**

"ఆ చిన్న పుస్తకం చదవగానే ఒక్కసారి నా బాల్యం గుర్తుకు వచ్చింది. నాబడి, నా టీచర్లు, నా చదువులు గుర్తుకు వచ్చాయి. ఆ బడి ఒక వధ్యశాలగా కన్పించింది. మనిషి కోల్పోయిందీ, కోల్పోతున్నదీ, బాల్యం చదువుల పేరుతో ఎంతగా బలి అవుతున్నదో తెలుసుకొన్నాను.

న్యాయశాస్త్ర గ్రంథాల్లో దొరకనిది. విద్యార్థి జీవితంలో నేర్చుకో లేనిదీ ఏ గ్రంథంలో కూడా లభించని ఒక సత్యం ఒక స్వాంతన, ఒక వెలుగు ఈ పుస్తకం ద్వారా దొరికాయి.

అంధుడికి అకస్మాత్తుగా కంటిచూపు లభిస్తే ఈ ప్రపంచం దేదీప్య మానంగా ఎలా అనిపిస్తుందో అలాగా అనిపించింది.

ఈ పుస్తకం చదివిన ఫలితంగా బాలల జీవితాన్ని ఉపా ధ్యాయుల జీవితాన్ని మన సమాజ జీవితాన్ని ఒక ప్రత్యేక దృష్టితో అవలోకించాను. మాంటిస్సోరి పుస్తకంలోని విషయాలన్నీ నా బిడ్డ ద్వారా బాగా అర్థం చేసుకొన్నాను.

పెద్దలమైన మనం అభివృద్ధికి ఎలా దోహదం చేస్తామో ఎలా అడ్డంకులు కల్పిస్తామో వారి మెత్తటి మనస్సులను అర్థం చేసుకోలేక వారి హృదయాలను ఎలా గాయపరుస్తామో తెలుసుకొన్నాను. మన మొండి పట్టుదలచేత తర్క వితర్కాలచేత మనం ఎలా అయోమయం లో పడిపోయి ఉంటామో అర్థం చేసుకొన్నాను.

ఇది మాంటిస్సోరి పద్ధతి వల్ల నాకు లభించిన శాశ్వత జ్ఞానంగా భావిస్తున్నాను. దీన్ని నా జీవితాంతం ప్రచారం చేయడానికి ఉపయో గించుకొంటాను."

ఒక పుస్తకం తనలో ఎలాంటి మార్పు తెచ్చిందో గిజుబాయి చెప్పిన మాటలు ఇవి.

గిజుబాయి అనేక బాల మందిరాలు, విద్యాలయాలు నెల కొల్పాడు. సొంత అనుభవాలతో పిల్లల చదువుల గురించి అనేక పుస్తకాలు రచించాడు. ఆయన రాసిన పుస్తకాలు అనేక భారతీయ భాషలలోకి అనువదింపబడ్డాయి. ఆయన రాసిన "పగటి కల" లక్షలాది కాపీలు ముద్రింపబడింది. ఇది ప్రతి విద్యావేత్త, ఉపాధ్యాయుడు చదవాల్సిన పుస్తకం.

ఒక సత్యవాదిగా, సంస్కర్తగా, పిల్లల ప్రేమికుడిగా గిజుబాయి ఉపాధ్యా యులందరికీ మార్గదర్శి.

ఆయన స్ఫూర్తితో మనం ఒక్కమంచి పుస్తకమైనా చదువుదాం. పుస్తకం చదవకపోవడం కంటే దారిద్ర్యం ఏముంది?




# మహిళా టీచర్ల రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు

ఏప్రిల్ 14,15 తేదీలలో విజయవాడలో యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో మాకినేని బసవ పున్నయ్య భవనంలో అత్యంత ఉత్సాహవంతమైన వాతావరణంలో రాష్ట్రస్థాయి మహిళా టీచర్ల నాయకత్వ తరగతులు ప్రారంభం అయ్యాయి.

తరగతుల ప్రారంభానికి ముందుగా అంబేద్కర్ 187వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ జయంతి సభను రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజాన్ని అన్ని కోణాల నుండి అధ్యయనం చేసి గొప్ప రాజ్యాంగాన్ని భారతీయులకు అందజేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని పిలుపు నిచ్చారు. ఈ సంభలో రాష్ట్ర కార్యదర్శులు బి.శ్రీదేవి, యం.వాగ్దేవి, వి.కనకదుర్గ, ఎ.కె.సుందరరావులు పాల్గొన్నారు.



అనంతరం మొదటి రోజు శిక్షణా తరగతులలో భాగంగా శిక్షణా తరగతుల ప్రాధాన్యతను, రెండు రోజుల క్లాసుల లక్ష్యాలను క్లాసులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన విజయగౌరి తెలియజేశారు. అనంతరం "మహిళలు-చట్టాలు" అనే అంశంపై నాగార్జున యూనివర్శిటీ ప్రొ॥ అనిత 12 రకాల చట్టాలు – అమలు – తీరుతెన్నులపై సుదీర్ఘంగా బోధిస్తూ చట్టాలపై మహిళలను, బాలికలను చైతన్యపరచవలసిన బాధ్యత మనపై కూడా ఉందని అన్నారు.

రెండవ క్లాసును ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టిఎస్ఎల్ ఎన్. మల్లేశ్వరరావు ఉపాధ్యాయుల సెలవు నిబంధనలు గురించి వివరించారు.

భోజన విరామం అనంతరం సమానత్వ సాధనలు-ప్రజాస్వామిక విలువలు అనే అంశాన్ని ఐద్వా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.స్వరూపరాణి బోధించారు. ఆమె మాట్లాడుతూ ఉద్యమాలు, పోరాటాలు ఫలితంగానే కొన్నింటిని సాధించుకున్నా, ప్రజాస్వామిక విలువలను ఏ విధంగా రక్షించు కోవాలో తెలిపారు.

ఉపాధ్యాయ ఉద్యమాలలో మహిళా నాయకత్వం ఎలా తయారు కావాలి అనే అంశాన్ని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి బోధించారు. ఉపాధ్యాయ సమస్యలపై జరుగు అన్ని పోరాటాలలో పాలుపంచుకోవడం, విద్యారంగ పరిణామాలను అధ్యయనం చేయటం, చొరవతో పనిచేయడం, ప్రాతినిధ్యాలలో పాల్గొనడం వంటివి మహిళా నాయకత్వం అలవాటు చేసుకోవాలన్నారు.

రెండవ రోజు ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ మహిళా ఉద్యమాలపై ప్రధానంగా సమాజ పరిణామాలు క్రమంలో స్త్రీ పాత్ర, ఆవిర్భవించిన ఉద్యమాలు, ప్రస్తుత ఉద్యమాలు అనే అంశాలను ప్రస్తావించారు.

అనంతరం యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ విద్యారంగ పరిణామాలు-విద్యా పరిరక్షణ అనే అంశాని బోధించారు.

జమ్మూ కాశ్మీరు కధువాలో అసిఫాపై జరిగిన అత్యాచారాన్ని, హత్యను ఖండిస్తూ తీర్మానాన్ని విజయగౌరి, ప్రత్యేకహోదా– ఆంధ్రుల హక్కు తీర్మానాన్ని యం.వాగ్దేవి ప్రవేశ పెట్టారు. అనంతరం రాఘవయ్య పార్కువద్ద అసీఫాపై అమానుషత్వాన్ని ఖండిస్తూ ప్రదర్శన, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

భోజనం అనంతరం భవిష్యత్ కర్తవ్యాలను రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి ప్రవేశ పెట్టగా, కర్తవ్యాలపై 12 జిల్లాల నుండి ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు. ప్రధానంగా మహిళా కమిటీలు, సదస్సులు, స్టడీ సర్కిల్లు, ఉద్యమాలు, క్లాసులు వంటి అంశాలపై జరిగిన చర్చలలో...

1. వసుంధర (శ్రీకాకుళం), 2.రాధాభవానీ (విజయనగరం), 3. పద్మ (విశాఖ), 4. యం.విజయగౌరి (తూర్పుగోదావరి), 5.సుభాషిణి (పశ్చిమగోదావరి), 6. పి.లీల(కృష్ణా), 7. ఆదిలక్ష్మి (గుంటూరు), 8. లెనినా (ప్రకాశం), 9. (నెల్లూరు), 10. డి.నిర్మల (చిత్తూరు), 11. యన్.నాగమణి(కర్నూలు), 12. సరళ (అనంతపురం) జిల్లాల నుండి చర్చలలో పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ అర్హతల పత్రాల రిపోర్టును ప్రవేశ పెట్టారు. ఆద్యంతం సాంస్కృతిక కార్యక్రమాలతో, కొత్త కొత్త విషయాలతో సృజనాత్మకంగా జరిగిన ఈ క్లాసులు మాకెంతగానో దోహదపడ్డాయని శిక్షణా తరగతులలో పాల్గొన్నవారు అభిప్రాయ పడ్డారు.

రెండ్రోజుల తరగతులలో 13 జిల్లాల నుండి 174మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫెడరల్ వ్యవస్థ - సవాళ్లు



కె.ఎస్.లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు

ప్రస్తుతం భారత దేశంలో సమాఖ్య విధానం అనగా ఫెడరల్ వ్యవస్థపై దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రాల హక్కులు కేంద్రంచే హరించబడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ "సహకార సమాఖ్య" గురించి మాట్లాడుతున్నప్పటికి, ఆచరణలో కేంద్ర ప్రభుత్వం తన చర్యల ద్వారా రాష్ట్రాలను అణచివేస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా యివ్వకపోవటం, విభజన చట్టం హామీలు అమలు చేయకపోవటం దీనిలో భాగమే.


భారత దేశానికిగల భిన్నత్వం దృష్ట్యా ఫెడరల్ రాజ్యాంగం అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. రాజ్యాంగంలో 'ఫెడరల్' అనుపదం ఉపయోగించనప్పటికి, 1వ నిబంధనలో "యూనియన్ ఆఫ్ స్టేట్స్" అను వాక్యాన్ని ఉపయోగించారు. అనగా కేంద్రం, రాష్ట్రాలు రెండూ బలంగా ఉండాలని భావించారు. ప్రఖ్యాత రాజనీతి శాస్త్రవేత్త ఏవి డైసీ ఫెడరలిజానికి నాలుగు లక్షణాలు ప్రతిపాదించాడు. అవి కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన, లిఖిత రాజ్యాంగం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, ద్విసభా విధానం. ఈ నాలుగు లక్షణాలు భారత రాజ్యాంగంలో ఉన్నాయి. రాజ్యాంగం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలతో అధికార విభజన జరిగినది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం సాధారణ సమయాలలో ఫెడరల్ రాజ్యాంగంగాను, అత్యవసర సమయాలలో ఏక కేంద్ర రాజ్యాంగంగాను ఉంటుందని పేర్కొన్నాడు.

రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత మొదటి రెండు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ అధిపత్యం కొనసాగినది. కేంద్రంలో, అన్ని రాష్ట్రాలలో ఆ పార్టీయే అధికారంలో ఉండేది. 1967 ఎన్నికలలో తొలిసారిగా 8 రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమి చెంది, ఇతర పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తమిళనాడులో అన్నాదురై నాయకత్వంలో ఏర్పడిన డిఎంకె ప్రభుత్వం కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో మార్పులు సూచించటానికి రాజమన్నార్ కమిటీని నియమించినది. 1980వ దశకంలో అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం ప్రారంభమై రాష్ట్రాలలో భిన్నమైన ప్రభుత్వాలు ఏర్పడినాయి. 1983 నాటికి కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, రాష్ట్రాలలో ఎన్‌టి రామా రావు, జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, ఫరూక్ అబ్దుల్లా, కరుణానిధి, ఇకె నయనార్ వంటి నాయకులు ముఖ్యమంత్రులై రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఉండాలని డిమాండ్ చేశారు. 1983లో కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో మార్పులు సూచించటానికి సర్కారియా కమీషన్‌ను నియమించారు. ఇదే సమయంలో ఫెడరల్ సూత్రాలకు భిన్నంగా గవర్నర్ వ్యవస్థను ఉపయోగించారు. గవర్నర్లు రాష్ట్రాల ఏజెంట్లుగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ రామ్‌లాల్ వ్యవహరించిన తీరు దీనికి సజీవమైన ఉదాహరణ రాజ్యాంగంలోని 356వ నిబంధనను యిష్టానుసారం ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేశారు. ఇప్పిటికి 125సార్లు 356వ నిబంధనను ఉపయోగించారు. భారతదేశంలో ప్రాంతీయ పార్టీల పెరుగుదలకు ఒక కారణం ప్రాంతీయ ఆకాంక్షలను అణచివేయటం, రాష్ట్రాల హక్కులను హరించటమే.

**నరేంద్రమోడీ – ఫెడరల్ హక్కులపై దాడి**

గత నాలుగేళ్లుగా నరేంద్రమోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులపై పరోక్ష దాడి చేస్తున్నది. సహకార సమాఖ్య గురించి మాట్లాడుతూ ఆచరణలో రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు. జాతీయ దృక్పథంతో కాకుండా, బిజెపికి ఉపయోగపడే విధంగా రాజకీయ ప్రయోజనాలతో వ్యవహరిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల 15వ ఆర్థిక సంఘాన్ని నియమించినది. ఈ సంఘం 2019లో సమర్పించే నివేదిక 2020 నుండి అమలు చేస్తారు. ఆర్థిక వనరుల పంపిణీకి 2011 జనాభా లెక్కలు ప్రాతిపదికగా తీసుకుంటామని ఆర్థిక సంఘం ప్రకటించినది. దీని వలన దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు లక్షకోట్లు నష్టపోతాయి. గత ఆర్థిక సంఘాలు 1971 జనాభా లెక్కలు ప్రాతిపదికగా చేసుకున్నాయి. 1971-2011 మధ్య దక్షిణాది రాష్ట్రాలలో జనాభా బాగా నియంత్రించబడి, జనాభా పెరుగుదల రేటు తగ్గినది. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా కొనసాగుతూనే ఉన్నది. ఇప్పుడు 15వ ఆర్థిక సంఘం 2011 జనాభా లెక్కలు పరిగణనలోకి తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు 30వేల కోట్ల నష్టం జరుగుతుంది. ఇది ఫెడరల్ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. 1971 జనాభా లెక్కలు ఆధారం చేసుకోవాలని దక్షిణాది రాష్ట్రాలు కోరుతున్నాయి.



ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ప్రత్యేక హోదా యిస్తామని ఆనాటి ప్రధానమంత్రి ప్రకటించారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంద్వారా కడపలో ఉక్కు కర్మాగారం, రైల్వేజోన్, నౌకాశ్రయ నిర్మాణం, ఆయిల్ రిఫైనరీ, 11 జాతీయ విద్యా సంస్థల ఏర్పాటు, వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజ్, పోలవరం నిర్మాణం మొ॥ ప్రకటించారు. వీటిని అమలు చేయకుండా, ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయటం రాజ్యాంగం సూచించిన ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమే.

నరేంద్రమోడీ ఇటీవల తరచుగా "జమిలి ఎన్నికలు" గురించి ప్రస్తావిస్తున్నారు. నీతి అయోగ్ ఆ ప్రతిపాదనను బలపరుస్తున్నది. జమిలి ఎన్నికలు అనగా లోకసభకు, అన్ని రాష్ట్రాల శాసన సభలకు

(తరువాయి 16వ పేజీలో)

# రాష్ట్ర ఉద్యమ శిక్షణా తరగతులు

## తిరుపతిలో శిక్షణా తరగతులు




యుటియఫ్ రాష్ట్ర శిక్షణా తరగతులు ఏప్రిల్ 26,27,28 తేదీలలో తిరుపతిలో, 27,28,29 తేదీల్లో కాకినాడలో రెండు కేంద్రాల్లో జరిగాయి.

తిరుపతిలో చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల నుండి 135 మంది పాల్గొన్నారు.

3 రోజులపాటు జరిగిన శిక్షణా తరగతులకు రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

మొదటి రోజు "ఫైనాన్స్ కేపిటల్–మారుతున్న ప్రపంచం" అంశం వి.శ్రీనివాసరావు, "దేశ రాజకీయ పరిణామాలు" అంశంపై వి.కృష్ణయ్య, "పోరాట పథంలో ఉపాధ్యాయ ఉద్యమం"ను షేక్ సాబ్జీ, రెండవ రోజు "కేంద్ర, రాష్ట్ర విద్యా విధానాలు – కార్పొరేటీకరణ"ను వి.బాలసుబ్రహ్మణ్యం, "విద్యావికాస ఉద్యమం" యన్.వెంకటేశ్వర్లు, "ప్రజాస్వామ్య పని పద్ధతులు – నిబంధనావళి' పి.బాబురెడ్డి, సోషల్ మీడియా నక్కా వెంకటేశ్వర్లు.

మూడవ రోజు 'ఫెడరల్ వ్యవస్థ – ప్రత్యేకహోదా' అనే అంశంపై కె.ఎస్. లక్ష్మణరావు, 'ఉపాధ్యాయ ఉద్యమం–ప్రజా సంఘాలు' యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు బోధించారు. ఉద్యమ భవిష్యత్ కర్తవ్యాలు ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.గుణశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టారు.

తిరుపతి క్లాసులకు చిత్తూరు జిల్లా శాఖ, తిరుపతి డివిజన్ మండలాల బాధ్యులు పూర్తి సహకారం అందించారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ పర్యవేక్షణలో తిరుపతి రూరల్, రేణిగుంట, తిరుపతి అర్బన్, వడమాలపేట, తిరుపతి డివిజన్‌లోని జిల్లా బాధ్యులు, మండలాల కార్యకర్తల సహకారం అందించారు.



## కాకినాడ శిక్షణా తరగతులు




యుటియఫ్ రాష్ట్ర శిక్షణా తరగతులు ఏప్రిల్ 27,28,29 తేదీలలో 3 రోజులపాటు వి.సూర్యనారాయణరాజు టీచర్స్ హోమ్, కాకినాడలో జరిగాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు ఏడు జిల్లాల నుండి 162మంది వివిధ జిల్లాల ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు, యువ నాయకత్వం ఈ క్లాసులలో పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ క్లాసులకు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు.

మొదటి రోజు "ఫైనాన్స్ కేపిటల్–మారుతున్న ప్రపంచం" అంశం వి.శ్రీనివాసరావు, "దేశ రాజకీయ పరిణామాలు" మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, "ఉపాధ్యాయ ఉద్యమం–ప్రజా సంఘాలు" యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావులు బోధించారు. రెండవ రోజు ''కేంద్ర, రాష్ట్ర విద్యా విధానాలు – కార్పొరేటీకరణ''ను రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, "విద్యావికాస ఉద్యమం"ను రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, "పోరాట పథంలో ఉపా ధ్యాయ ఉద్యమం"ను షేక్ సాబ్జీ, "సోషల్ మీడియా – టెక్నాలజీ – ప్రభావం"ను కా॥ శంకర్ బోధించారు. మూడవ రోజు "ఫెడరల్ వ్యవస్థ – ప్రత్యేక హోదా''ను తెలకపల్లి రవి, ''ప్రజాస్వామ్య పని పద్ధతులు – నిబంధనావళి'ను రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ బోధించగా, ఉద్యమ భవిష్యత్ కర్తవ్యాలను రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రవేశ పెట్టారు.

క్లాసులు ముగింపు సందర్భంగా పలువురు తమ అభిప్రాయాలను తెలుపుతూ ఈ 3 రోజుల క్లాసులు నాయకత్వం మరింత విషయ అవగాహనతో అభివృద్ధి అయ్యేలా ఉపయోగకరంగా ఉన్నాయని అభిప్రాయ పడ్డారు. క్లాసులు పూర్తైన తరువాత గ్రూపు చర్చలు కూడా నిర్వహిస్తే బాగుండునన్న అభిప్రాయం వచ్చింది. ఈ మూడు రోజుల శిక్షణా తరగతులకు తూర్పుగోదావరి జిల్లాశాఖ చక్కటి ఆతిథ్యం ఇచ్చింది. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు పర్యవేక్షణలో తాళ్లరేవు, కాజులూరు, కరప, కాకినాడ రూరల్ మరియు టౌను, తొండంగి మండలాల కార్యకర్తలు ఏర్పాట్లకు సహకరించారు.



# 2018 పదవ తరగతి పరీక్షా ఫలితాలు - విశ్లేషణ



ఎన్.కుమార్‌రాజా
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

మార్చి-2018లో 10వ తరగతి పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 29న విడుదల అయ్యాయి. సమగ్ర మూల్యాంకన విధానంలో జరిగిన ఈ పరీక్షల ఫలితాలు 80% బాహ్య మూల్యాంకనం ద్వారా, 20% అంతర్గత మూల్యాంకనం ద్వారా నిర్ణయించారు. ఈ పరీక్షా ఫలితాలు విశ్లేషించి పలు ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

2018 మార్చి ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 6,13,378 విద్యార్థులు హాజరు అయ్యారు. వీరిలో 6,04,527 మంది రెగ్యులర్ విద్యార్థులు, 8,851మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. రెగ్యులర్ విద్యార్థులలో 94.48% మంది, ప్రైవేటు విద్యార్థులలో 73.85% ఉత్తీర్ణత సాధించారు.

రెగ్యులర్ విద్యార్థులలో బాలుర ఉత్తీర్ణత శాతం 94.41 కాగా బాలికల ఉత్తీర్ణత శాతం 94.56గా ఉంది. బాలురకంటే బాలికలు 0.15% అధిక ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ విద్యార్థులలో బాలుర ఉత్తీర్ణత శాతం 77.69 కాగా బాలికల ఉత్తీర్ణతా శాతం 79.42గా ఉంది. బాలురకంటే బాలికలు 1.73% అధిక ఉత్తీర్ణతా శాతం సాధించారు.

ఈ సంవత్సరం 5,340 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. 17 పాఠశాలలు 0% ఫలితాలు సాధించగా వాటిలో 10 ప్రైవేటు పాఠశాలలు, 5 జిల్లా పరిషత్, 2 ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి.

**జిల్లాల వారీగా ఫలితాలు**

| జిల్లా | మార్చి-2017 | మార్చి - 2018 |
|---|---|---|
| ప్రకాశం | 91.78 | 97.93 |
| తూర్పుగోదావరి | 97.97 | 97.61 |
| విశాఖపట్నం | 93.69 | 96.61 |
| శ్రీకాకుళం | 95.10 | 96.58 |
| చిత్తూరు | 80.55 | 96.36 |
| కర్నూలు | 93.40 | 96.12 |
| విజయనగరం | 93.36 | 96.01 |
| అనంతపురం | 88.48 | 95.87 |
| కృష్ణా | 93.01 | 95.85 |
| వై.ఎస్.ఆర్.కడప | 95.02 | 95.37 |
| గుంటూరు | 94.02 | 95.17 |
| పశ్చిమగోదావరి | 84.30 | 83.81 |
| నెల్లూరు | 94.80 | 80.37 |

జిల్లాల వారీగా ఫలితాలు పరిశీలిస్తే పలు జిల్లాల ఉత్తీర్ణతా శాతం, గత సంవత్సరంకంటే పెరిగాయి. ప్రకాశం జిల్లా 97.93% తో ప్రథమ స్థానంలోను, నెల్లూరు జిల్లా 80.37%తో చివరి స్థానంలో నిలిచాయి.

**మేనేజిమెంట్ వారీగా ఫలితాలు**

| విభాగం | ఉత్తీర్ణత శాతం |
|---|---|
| ప్రైవేట్ | 98.11 |
| బిసి వెల్ఫేర్ | 97.99 |
| మోడల్ స్కూల్స్ | 97.38 |
| ఏపిఆర్ఎస్ | 97.10 |
| కెజిబివి | 95.52 |
| ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ | 93.91 |
| జెడ్‌పి | 92.57 |
| ఏపిటిడబ్ల్యుఆర్ఎస్ | 91.32 |
| ప్రభుత్వ | 90.77 |
| మున్సిపల్ స్కూల్స్ | 90.40 |
| ఎయిడెడ్ | 87.97 |
| మొత్తం | 94.48 |

ఈ సంవత్సరం అన్ని మేనేజిమెంట్ పాఠశాలల ఉత్తీర్ణతా శాతం గత సంవత్సరంకంటే పెరిగాయి. ప్రైవేట్ పాఠశాలలో 98.11%. ఉత్తీర్ణత శాతం సాధించి ప్రథమ స్థానంలో ఉన్నప్పటికి గత సంవత్సరంకంటే 0.85% మాత్రమే పెరుగుదల సాధించాయి. గత సంవత్సరకంటే ప్రభుత్వ పాఠశాలలో 6.48%. మున్సిపల్ పాఠశాలలు 3.73%, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 3.34%, మోడల్ పాఠశాలలు 2.98%, కెజిబివి 4.52%, ఏపిఎస్‌డబ్ల్యు ఆర్ఎస్ 9.3%, ఏపిటిడబ్ల్యుఆర్ఎన్ 0.46%, బిసి వెల్ఫేర్ 2.15%, ఏపిఆర్ఎస్ 0.73% ఫలితాలు పెరుగుదల సాధించాయి.

**100% ఉత్తీర్ణత పాఠశాలలు**

| యాజమాన్యం | మార్చి-2017 | | మార్చి-2018 | |
|---|---|---|---|---|
| | మొత్తం స్కూల్స్ | 100% స్కూల్స్ | మొత్తం స్కూల్స్ | 100% స్కూల్స్ |
| ప్రైవేట్ | 4736 | 2479 | 4945 | 3125 |
| జిల్లా పరిషత్ | 4392 | 1181 | 4400 | 1593 |
| ప్రభుత్వ | 568 | 117 | 567 | 169 |
| కెజిబివి | 172 | 56 | 172 | 94 |
| ఎయిడెడ్ | 416 | 65 | 407 | 83 |
| ఏపి మోడల్ | 148 | 61 | 150 | 76 |
| ఏపి సోషల్ | 169 | 52 | 172 | 73 |
| ఏపి ట్రైబల్ | 157 | 30 | 158 | 53 |
| మున్సిపల్ | 316 | 22 | 316 | 35 |
| ఏపి ఆర్ఇఐఎస్ | 44 | 27 | 46 | 22 |
| బిసి వెల్ఫేర్ | 25 | 12 | 25 | 17 |

నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు సంఖ్య ఈ

సంవత్సరం 5340. గత సంవత్సరంకంటే 1238 పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించాయి. గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు అన్ని మేనేజ్‌మెంట్లలోను 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల సంఖ్య పెరిగింది.

**10 జిపిఏ సాధించిన విద్యార్థులు**

| పాఠశాలలు | హాజరైన విద్యార్థులు | 10 జిపిఏ పొందిన వారు |
|---|---|---|
| ప్రైవేట్ | 229405 | 26475 |
| మోడల్ స్కూల్స్ | 10406 | 287 |
| ఏపిఆర్ఎస్ | 2589 | 58 |
| బిసి వెల్ఫేర్ | 1789 | 30 |
| మున్సిపల్ స్కూల్స్ | 24746 | 303 |
| ఎయిడెడ్ | 20423 | 196 |
| జిల్లా పరిషత్ | 255220 | 2336 |
| ప్రభుత్వ | 34576 | 165 |
| ఏపి సోషల్ వెల్ఫేర్ | 12342 | 54 |
| కెజిబివి | 5741 | 11 |
| ఏపి ట్రైబల్ వెల్ఫేర్ | 7290 | 6 |
| **మొత్తం** | **604527** | **29921** |

గత సంవత్సరం 10 గ్రేడ్ యావరేజి పాయింట్లు (జిపిఏ) పొందిన విద్యార్థుల సంఖ్య 18,225 అయితే ఈ సంవత్సరం ఆ సంఖ్య 29921కు పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో 44 నుండి 165కు, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 619 నుండి 2336కు మున్సిపల్ పాఠశాలల్లో 49 నుండి 303కు 123 నుండి 196కు ఇలా అన్ని మేనేజ్‌మెంట్లలోను 10 జిపిఏ పొందిన వారి సంఖ్య పెరిగింది.

**సామాజిక వర్గాల వారీగా ఉత్తీర్ణత**

| సామాజిక వర్గం | హాజరు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| ఓసి | 144291 | 139629 | 96.77 |
| ఎస్‌సి | 114929 | 104726 | 91.12 |
| ఎస్‌సి | 29551 | 27031 | 91.47 |
| బిసి | 315756 | 299789 | 94.94 |
| **మొత్తం** | **604527** | **571175** | **94.48** |

సామాజిక వర్గాల వారీగా ఫలితాలు విశ్లేషించినా ఉత్తీర్ణతా శాతం గతంకంటే పెరిగింది. ఓసి మరియు బిసి సామాజిక వర్గాల ఉత్తీర్ణతా శాతం 96.77% మరియు 94.94%గా ఉంటే ఎస్‌సి మరియు ఎస్టీ వర్గాల వారీ ఉత్తీర్ణతా శాతం 91.12% మరియు 91.47%గా ఉంది.

**సబ్జెక్టులవారీ ఉత్తీర్ణత**

| భాష | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| తెలుగు | 604327 | 601132 | 99.47 |
| హిందీ | 603922 | 603788 | 99.98 |
| ఇంగ్లీష్ | 603919 | 601975 | 99.68 |
| గణిత శాస్త్రం | 604436 | 582984 | 96.45 |
| సామాన్య శాస్త్రం | 604422 | 588086 | 97.30 |
| సాంఘీక శాస్త్రం | 604399 | 603449 | 99.84 |

సబ్జెక్టుల వారీ ఉత్తీర్ణత శాతం గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం అన్ని సబ్జెక్టులలో పెరుగుదల ఉన్నది. ఈ సంవత్సరం ప్రథమ స్థానంలో హిందీ తర్వాత వరుసగా సోషల్, ఇంగ్లీషు, తెలుగు, సైన్సు చివరి స్థానంలో గణితం ఉన్నాయి. గణితంలో 3.05% పెరుగుదల, సైన్సులో 0.38% తగ్గుదల ఉంది.

**మీడియం వారీ ఉత్తీర్ణత**

| మీడియం | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| హిందీ | 10 | 10 | 100 |
| కన్నడ | 504 | 503 | 99.80 |
| ఉర్దూ | 2577 | 2531 | 98.21 |
| ఇంగ్లీషు | 361166 | 351503 | 97.32 |
| తమిళం | 349 | 338 | 96.85 |
| ఒరియా | 1023 | 988 | 96.58 |
| తెలుగు | 238898 | 215302 | 90.12 |
| **మొత్తం** | **604527** | **571175** | **94.48** |

మీడియంవారీ ఉత్తీర్ణత పరిశీలిస్తే ఇంగ్లీషు మీడియం 97.32%, తెలుగు మీడియం 90.12% ఉత్తీర్ణత ఉన్నది. గత సంవత్సరం పోలిస్తే తెలుగు మీడియం ఉత్తీర్ణతా శాతం 3.67% పెరిగింది. ఇంగ్లీషు మీడియం ఉత్తీర్ణతా శాతం 1% పెరిగింది.

మొత్తంమీద గత సంవత్సరం ఫలితాలతో ఈ సంవత్సరం ఫలితాలు పోలిస్తే అన్నింటిలోను పెరుగుదల కనిపిస్తుంది. పాఠశాలల్లో మీడియం ప్రకారం స్టాఫ్ ప్యాట్రన్ లేకపోయినా, సంక్షేమ పాఠశాలల్లో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంకాలేపోయినా విద్యా ర్థులకు వసతి సౌకర్యాలు లేమి ఉన్నా అన్నింటిలో అధిగమించి ప్రభుత్వ, ప్రభుత్వరంగ పాఠశాలలు గణనీయమైన అభివృద్ధిని సాధించడం హర్షనీయం. ఈ సమస్యలను రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో పరిష్కరించడం, సర్వీసు రూల్సు సమస్యలను పరిష్కరించి పర్యవేక్షణాధికారుల శాశ్వత నియామకాలు జరపడం, విద్యాహక్కు చట్టం మేరకు తగిన నిష్పత్తిలో సబ్జెక్టు టీచర్ల నియామకాలు చేపట్టడం వంటి చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తే వచ్చే సంవత్సరం మరిన్ని ఫలితాలు సాధించవచ్చు.

(13వ పేజీ తరువాయి) **ఫెడరల్ వ్యవస్థ – సవాళ్ళు**

ఒకేసారి ఎన్నికలు నిర్వహించటం. భారతదేశంలో 1952,1957, 1962,1967 ఎన్నికలు మాత్రమే జమిలి ఎన్నికలు జరిగాయి. తరువాత కాలంలో భిన్నమైన రాజకీయ పార్టీల ప్రాబల్యం పెరగటం, సంకీర్ణ రాజకీయాల యుగం ప్రవేశించటంతో జమిలి ఎన్నికలు చరిత్రలో కలిసిపోయాయి. బహుపార్టీ వ్యవస్థ బలంగా ఉన్న భారత దేశంలో ఇక జమిలి ఎన్నికలు సాధ్యంకాదు. జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం.

గత మూడేళ్లుగా మోడీ ప్రభుత్వం చేపట్టిన పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి కూడా రాష్ట్రాల ఆర్థిక వనరులను దెబ్బతీశాయి. పెద్దనోట్ల రద్దు మొత్తం ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేదైనప్పటికి, రాష్ట్రాలను సంప్రదించలేదు. పెద్దనోట్ల రద్దు తరువాత అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడి, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీశాయి. జిఎస్‌టి ప్రవేశ పెట్టే సమయంలో రాష్ట్రాలకు, కేంద్రానికి 60:40 పంపిణీ చేస్తామని చెప్పి ప్రస్తుతం 50:50 మాత్రమే యిస్తున్నారు. దీనివలన రాష్ట్రాలు ఆదాయం కోల్పోయాయి. జిఎస్‌టి వలన ఆంధ్రప్రదేశ్‌కు షుమారు 900 కోట్ల నష్టం వాటిల్లినది.

భిన్నత్వం కలిగిన భారత దేశంలో ఫెడరల్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తేనే జాతీయ సమగ్రత కొనసాగుతుంది. నరేంద్రమోడీ ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థపై చేస్తున్న దాడులను రాష్ట్రాలు సమైక్యంగా ఎదుర్కోవాలి.

# యుటియఫ్ కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా పనిచేయాలి







యుటిఫ్ కార్యాలయాలు ఉపాధ్యాయ, విద్య, సామాజిక అంశాలపై ఉద్యమ కేంద్రాలుగా పనిచేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అన్నారు. ఏప్రిల్ 25న తెనాలిలో నూతనంగా కొనుగోలుచేసిన ప్రాంతీయ కార్యాలయం ప్రారంభోత్సవ సభలో ఆయన పాల్గొని పాల్గొని ప్రసంగించారు. సభకు ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. సాబ్జీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సిపిఎస్ రద్దు అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అతి స్వల్ప కాలంలోనే కార్యాలయం ఏర్పాటు చేసుకోవటం పట్ల అభినందనలు తెలియజేశారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ స్ఫూర్తిగా కార్యాలయాన్ని నిర్వహించాలని సూచించారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీల అమలుకు జరిగే పోరాటంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యాలయం నిరంతర అధ్యయన వేదికగా తీర్చిదిద్దాలని అన్నారు. రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య మాట్లాడుతూ తెనాలి ఉద్యమ, రాజకీయ చైతన్యం కేంద్రం అన్నారు. కార్యకర్తలను నిరంతరం చైతన్యవంతం చేసుకోవటానికి కార్యాలయం దోహదం చేస్తుందన్నారు.

శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తల నిరంతర కృషి వల్లనే ఈ కార్యాలయం ఏర్పడిందన్నారు. శాసనమండలిలో ఉపాధ్యాయ ఉద్యమానికి తమ తోడ్పాటు ఉంటుందన్నారు.

మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలతోపాటు విద్య, సామాజిక అంశాలను చర్చించడానికి కార్యాలయాన్ని వినియోగించుకోవాలన్నారు. సీనియర్ నాయకులు వి.విశ్వనాథం, ఉపవిద్యాశాఖాధికారి టి.వి.సుబ్బారావు, సహాయ ఖజానాధికారి జి.రమణయ్య, సిఐటియు నాయకులు ఎం. శివసాంబిరెడ్డి, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు గయా సుద్దాలా, జి.శాంతారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాధ్ ప్రసంగించారు. అనంతరం తెనాలి ప్రాంతీయ శాఖలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సీనియర్లను సన్మానించారు.

తొలుత జాతీయ పతాకాన్ని హెచ్ఎం కుర్రా శ్రీనివాసరావు, ఎన్‌టిఎఫ్ఐ పతాకాన్ని కె. జోజయ్య, యుటియఫ్ పతాకాన్ని వి.విశ్వ నాథం ఆవిష్కరించారు. అనంతరం భవాన్ని షేక్ సాబ్జీ, మీటింగ్ హాల్‌ని పి.బాబు రెడ్డి, ఆఫీస్ రూమ్‌ని బొడ్డు నాగేశ్వరరావు, కంప్యూటర్ రూమ్‌ని కె.ఎస్.లక్ష్మణరావు ప్రారంభించారు. సభా కార్యక్రమానికి ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. పద్మావతి, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్. తాండవకృష్ణ, ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్. కుమార్‌రాజా, జిల్లాశాఖ నుండి ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, ప్రాంతీయ శాఖల కన్వీనర్ పి.ఎల్.జి. సూర్యప్రకాశరావు, కోశాధికారి అహ్మద్ హుస్సేన్, రాంబాబు, పరిశుద్ధరావు, మరియదాసు, ఇస్మాయేల్, శివన్నారాయణ, ఏసుబాబు, నేతాజి, దేవదాసు, చాన్‌భాషా, ప్రసన్నత్‌కుమార్, బసవేశ్వరరావు, సురేష్, విజయ కుమార్, రవికుమార్, దేవిడ్‌రాజు, సందీప్, స్మిత్, ఉదయ భాస్కర్, అమరభాస్కర్, సతీష్, 500మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూజివీడు ప్రాంతీయ కార్యాలయ నిర్మాణ విరాళం



యుటియఫ్ నూజివీడు ప్రాంతీయ కార్యాలయ నిమిత్తం ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు రూ. 25,000/-లు విరాళం ఏప్రిల్ 22న విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్‌పి మనోహర్ కుమార్, కె.ఎ.ఉమామహేశ్వరరావు జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలియజేశారు.

**2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ చెల్లించాలి**

డిఎస్‌సి-2003 ద్వారా ఉపాధ్యాయులుగా నియమించిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 22.03.2018 తేదీన విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకి ప్రాతినిధ్యం చేయడమైనది.

2003 డిఎస్‌సి నోటిఫికేషన్ 13.11.2003న విడుదల చేశారు. వ్రాత పరీక్షలు 2004 ఏప్రిల్ 4,5,6 తేదీల్లో నిర్వహించి, 16.06. 2004న ఫలితాలు ప్రకటించి 2004 జూన్ నాటికి నియామకాల ప్రక్రియ పూర్తి చేయాల్సివుంది.

కామన్ సర్వీస్‌రూల్స్ కారణంగా ప్రభుత్వమే ఆలస్యంగా 2005 నవంబర్ నాటికి నియామకాలు పూర్తి చేశారు.

2003 డిఎస్‌సి నోటిఫికేషన్‌లు సిపిఎస్ విధానం గురించి ప్రకటన లేదు. ఛత్తీస్‌గడ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఇదే సమస్యపై కోర్టు ఉత్తర్వులు నోటిఫికేషన్ యిచ్చిన తేదీ ఉన్న రూల్స్ అమలు చేయాలి అనే తీర్పులు యిచ్చివున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 2003 డిఎస్‌సి ద్వారా నియమించిన ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని మంత్రికి ప్రాతినిధ్యం చేయగా ముఖ్యమంత్రి తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**సిపిఎస్ ఖాతాల్లో జమ చేసిన సొమ్ము**
**పిఎఫ్ ఖాతాలోకి మార్చాలి**

01.09.2004కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయుల నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఖాతాకు జమచేసిన బకాయిలను వారి వారి పిఎఫ్ ఖాతాల్లో జమ చేయాలని ట్రెజరీస్ డైరెక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

ఇప్పటికే ఈ సమస్యపై ఆదేశాలు ఇచ్చామని మరోమారు అన్ని జిల్లా ఖజానా అధికారులకు మరోసారి ఉత్తర్వులు పంపుతామని హామీ ఇచ్చారు.

**మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్స్ ఇవ్వాలి**

మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్స్‌పై వచ్చిన కేసులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖలో ఉన్న ప్రమోషన్స్ నిబంధనల ప్రకారం ప్రమోషన్స్ చేపట్టాలని, రిక్వెస్టు బదిలీలు, అంతర్‌జిల్లా, అంతర్ యాజమాన్య బదిలీలకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శికి 17.04.2018వ తేదీన ప్రాతినిధ్యం చేయడమైనది.

అందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ప్రపోజల్స్ సిద్ధం చేయాలని డిఎంఏకి ఆదేశాలు పంప బడ్డాయి.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపైన చర్చించేందుకు మున్సిపల్ శాఖ మంత్రితో, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరడమైనది.

ఆ మేరకు మున్సిపల్ శాఖ మంత్రి, అధికారులు 03.05. 2018న సెక్రటేరియేట్‌లో సమావేశం నిర్వహించడమైనది. మంత్రితో ఏర్పాటు చేసిన సమావేశంలో యుటియఫ్-ఫ్యాప్టో నాయకత్వంతో చర్చలు జరిగాయి.

సెలవుల్లో బదిలీల షెడ్యూల్ ఇచ్చేందుకు అంగీకరించారు. కోర్టులో కేసులు పరిష్కారం చేయుటకు చర్యలు చేపట్టి, ప్రమోషన్స్ ఇచ్చేందుకు అంగీకరించారు.

పిఎఫ్ నిర్వహణకు తగు విధివిధానాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



పి.బాబురెడ్డి

**జ్ఞానాధార కార్యక్రమాలు**
**వాయిదా వేయాలి**

వేసవి సెలవుల్లో డి1, డి2 గ్రేడ్‌లు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక మైన సెంటర్లు ఏర్పాటు చేసి నిర్వహించదలచిన జ్ఞానాధార కార్య క్రమం వాయిదా వేయాలని, జూన్ 1 తర్వాత నిర్వహించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

వేసవి తీవ్రత, జిల్లాల్లో క్లాసుల నిర్వహణకు గుర్తించిన కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో పాటు ఎస్ఏ-1 ఫలితాల్లో ఉన్న లోపాలవల్ల డి1, డి2లను గుర్తించడంలోనే శాస్త్రీయత లేదని ఈ కార్యక్రమం వాయిదా వేయాలని కోరడమైనది. 07.05.2018వ తేదీన జరిగిన సమావేశంలో జూన్ 1 తర్వాతనే జ్ఞానాధార కార్య క్రమాలు నిర్వహించేందుకు నిర్ణయం జరిగింది.

**2017 బదిలీల్లో రిలీవ్‌కాని వారిని రిలీవ్ చేయాలి**

2017 బదిలీల్లో రిలీవర్ లేక రిలీవ్ కానివారిని ఏప్రిల్ 24లోగా రిలీవ్ చేయాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్‌లకు ప్రాతినిధ్యం చేయడమైనది. ఆ మేరకు కమీషనర్ నుండి ఉత్తర్వులు వెలువడినాయి.

కాని తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుండి బదిలీ అయిన వారిని డిఇఓ రిలీవ్ చేయలేదు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కి, విద్యాశాఖ మంత్రికి మరోమారు ప్రాతినిధ్యం చేయడమైనది. అందరినీ రిలీవ్ చేయుటకు ఆదేశాలు ఇస్తామని, రిలీవ్ చేయడం వల్ల పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడితే రిలీవ్ చేసి మరల తాత్కాలికంగా డెప్యుటేషన్ వేస్తామని హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు అమలు కాలేదు.

**ఇన్విజిలేటర్ల సస్పెన్షన్‌లు రద్దు చేయాలి**

10వ తరగతి పరీక్షల సందర్భంగా చేసిన ఉపాధ్యాయులను సస్పెన్షన్‌లు రద్దు చేయాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కమీషనర్ లకు ప్రాతినిధ్యం చేయడమైనది. ఉపాధ్యాయ సస్పెన్షన్‌లు రద్దు చేయుటకు డిఇఓలకు ఆదేశాలు ఇవ్వడమైనది.


**పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ వైఖరిపై**
**ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు**

పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ విద్యాశాఖలో విపరీత జోక్యం చేసుకోవడం, ఉపాధ్యాయులకు సంబంధం లేని బోధనేతర పనులు అప్పగించడంతోపాటు అనుచితమైన వాఖ్యలతో ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించడంపై ఉపాధ్యాయ సంఘాలు జెఏసి మరియు ఫ్యాప్టో నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీని కలిసి ఫిర్యాదు చేయడమైనది.

**ఉపాధ్యాయులకు బదిలీల అవకాశం ఇవ్వాలి**

రాష్ట్ర ప్రభుత్వం బదిలీలపై నిషేధం తొలగించిన నేపథ్యంలో ఉపాధ్యాయులకు రిక్వెస్టు బదిలీలు, అంతర్‌జిల్లా బదిలీలకు అవకాశం ఇవ్వాలని ఆ మేరకు ప్రత్యేకంగా షెడ్యూలు, విధివిధానాలు ప్రకటిం చాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది. విద్యా శాఖమంత్రి ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడమైనది.

# జ్యోతిరావు పూలే జయంతి సభలు



**పశ్చిమగోదావరి జిల్లా**

### ఘనంగా జ్యోతిరావ్‌పూలే జయంతి



**భీమవరం :** మహాత్మా జ్యోతిరావు పూలే 192వ జయంతిని భీమవరం యుటియఫ్ కార్యాలయంలో ఏప్రిల్ 11న ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ జ్యోతిరావుపూలే బలహీన వర్గాల కొరకు అనేక పాఠశాలలు నిర్మించి వారికి చదువు చెప్పడం జరిగిందన్నారు. తన భార్య సావిత్రిబాయిపూలేకు చదువు చెప్పడమే కాకుండా ఆమెను ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దడం బాలికలకు ప్రత్యేక పాఠశాలలు నిర్మించి ఆమె చేత వారికి చదువు చెప్పించడం జరిగిందన్నారు. చదువే కాకుండా ఆనాటి సమాజంలో ఉన్న అనేక మూఢాచారాలపై అలుపెరగని పోరాటంచేసి బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిలిచారన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, విజయ్‌కుమార్, పి.శ్రీనివాసరాజు, జి.మురళి, మల్లుల శ్రీనివాస్, పి.ఎస్.విజయరామరాజు, ఎన్.ప్రసాద్‌బాబు, డి.పుల్లారావు, జి.అబ్రహం, ఎం.రవితేజ, కె.మల్లేశ్వరరావు, కె.ఆర్.సిహెచ్.రవి కుమార్, పి.డేవిడ్‌రాజు, వామనమూర్తి, అబ్దుల్ అమర్, కె.త్రిమూర్తులు, ఆర్.పి.శర్మ, సూర్యనారాయణ, జె.ఎన్.వి.హను మంతరావు, బి.జె.డి.వి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



నెల్లూరులోని యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు జ్యోతి రావు పూలే జయంతి ఏప్రిల్ 11న నిర్వహించడం జరిగింది. పూలే పటానికి సీనియర్ నాయకులు టి.కొండాచారి పూలమాలవేసి నివాళులర్పించారు. తరువాత కార్యకర్తలందరూ నివాళులర్పించారు. తదనంతరం జరిగిన పూలే జయంతి సభకు జిల్లా అధ్యక్షులు ఎం. మస్తానయ్య అధ్యక్షత వహించి ఆనాటి సనాతన ధర్మాలను ఎదిరించిన ధీశాలి పూలే అని వారి సేవలను కొనియాడారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ బాలికల విద్యకు పునాది వేశారని, సనాతన ధర్మాలకు ఎదురీది నిలబడ్డాడని, సామాజిక న్యాయం ఆ రోజుల్లోనే కాదు నేడు ప్రమాదంలో ఉందని, సామాజిక న్యాయకోసం జరిగే పోరాటాలకు మనస్ఫూర్తిగా అండ దండలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా "సామాజజిక న్యాయం – ఉపాధ్యాయుల పాత్ర" అనే అంశంపై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఎం.సి.అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్, ఎ.హరి బాబు తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే



జ్యోతిరావు పూలే నవయుగ వైతాళికుడని, అణగారిన వర్గాలలో విద్యా చైతన్యాన్ని కల్పించిన మహనీయుడని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ కొనియాడారు. పూలే జయంతిని పురస్కరించు కొని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి సభలో ఆయన మాట్లాడుతూ పూలే భవిష్యత్ దర్శనం వున్న గొప్ప దార్శనికుడని అన్నారు. కులాల్లో వున్న పేదలను అణగారిన వర్గాలను కలుపుకొని విద్యా సంస్కృతిక విప్లవాన్ని విజయవంతం చేసినప్పుడే ఆయనకు మనం నిజమైన నివాళి ఇచ్చినట్లువుతుందని తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ పూలే మహిళా

# భద్రత లేని ప్రయివేటు ఉపాధ్యాయుల బతుకులు
# పిటిఎల్‌యు ఆత్మ గౌరవ సభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు

ఐక్య ఉద్యమంతోనే డిమాండ్లను సాధించుకోగలమని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ (పిటిఎల్‌యు) ఆత్మ గౌరవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రయివేటు ఉపాధ్యాయుల బతుకులు భద్రత లేకుండా తయారయ్యాయన్నారు. ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలే ప్రభుత్వాలు ఏర్పాటు చేసే స్థాయికి వెళ్లాయన్నారు. పాఠశాల విద్యలో 48 శాతం మంది, ఇంటర్ మీడియట్ విద్యలో 78 శాతం మంది విద్యార్థులు ప్రైవేటులోనే ఉన్నా వాటితో పనిచేసే వారికి మాత్రం కనీస సౌకర్యాలు లేవన్నారు. వసూలు చేసే ఫీజులో 50 శాతం వేతనాలకు ఖర్చు చేయాలని నిబంధన ఉన్న 10 శాతం మాత్రమే వేతనాలకు ఖర్చు చేస్తున్నారని అన్నారు. లాభాలు తప్ప ఉపాధ్యాయుల వెతలు యాజమాన్యాలకు పట్టడం లేదన్నారు. ప్రయివేటు ఉపాధ్యాయులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని, వారిలో 62 శాతం మంది మహిళలు కూడా ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయుల వివరాల రికార్డును తయారుచేసి వారికి విద్యా శాఖ తరపున గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్డు ఇచ్చిన వారికి పిఎఫ్ సదుపాయం కల్పించాలని మండలిలో కోరామన్నారు. వీటికి మంత్రి కూడా అంగీకరించారని, అది హామీలకే పరిమితం కాకుండా అమలు జరిగేలా ఒత్తిడి తీసుకు రావాల్సిన అవసరముందని అన్నారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, యాజమాన్యం, ప్రభుత్వం కలిసి కామన్ ఫండ్‌ను ఏర్పాటు చేసి అవసరాల్లో ఆదుకోవాలని, ప్రయివేటు ఉపాధ్యాయుల సంక్షేమ చట్టం తేవాలని మండలిలో కోరామన్నారు. సోషల్ మీడియాను వేదిక చేసుకుని పోరాటాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్లాలని, పోరాటానికి పిడిఎఫ్ ఎమెల్సీల తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు

### ఇక దోపిడీ సాగదు : యుటిఎఫ్ అధ్యక్షులు సాబ్జీ

ప్రయివేటు యాజమాన్యాలు ఉపాధ్యాయులను ఇప్పటి వరకూ పీల్చి పిప్పిచేశారని, ఇక దోపిడీ సాగదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సాబ్జీ అన్నారు. దోపిడీకి గురవుతున్న వారందరూ ఒక్క గొడుకు కిందకు రావడం అభినందనీయమన్నారు. ఐక్యంగా ఉంటే యాజమాన్యాల గుండెల్లో దడ పుడుతుందన్నారు. పిటిఎల్‌యు ఒక శక్తిగా ఎదగాల్సిన అవసరముంటుందన్నారు. ప్రయివేటు విద్యా సంస్థల లావాదేవీలు ఆడిట్ చేసి ఆ వివరాలను ప్రభుత్వం వెల్లడించాల్సి ఉన్నా ఎక్కడా జరగడం లేదన్నారు. పిటిఎల్‌యు పోరాటానికి యుటిఎఫ్ మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింగరావు, పిటిఎల్‌యు వ్యవస్థాపక అధ్యక్షులు డి అంబేద్కర్, ఉపాధ్యక్షులు టి తాతయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జయ భరత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు రియాజ్ ఖాన్, శ్రీనివాస్, కార్యదర్శి శ్రీరాం, ఆత్మ గౌరవ సభ కన్వీనర్ చాంద్‌బాషా, ఎస్ నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యం కొరకు మహిళా విద్యను ప్రోత్సహించి స్వయంగా తానే తన భార్య సావిత్రిబాయిని తొలిమహిళా ఉపాధ్యాయునిగా తయారుచేసి, సంతానాన్ని త్యజించి పూర్తిగా సమాజసేవకు జీవితాన్ని అంకితం చేసి మహనీయుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్యమేరి, జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి ఏ.డి.దేవదత్తం, జెవివి జిల్లా ఆర్థిక కార్యదర్శి మహేష్, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, రామాంజనేయులు, మస్తానయ్య, సి.వి.రమణ, నాయకులు వీరనారాయణబాబు, నాగేశ్వరరావు, సూర్యకుమార్, జి.వి.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

**ఎమ్మిగనూర్ :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావ్‌పూలే 192వ జయంతి సందర్భంగా ఎమ్మిగనూరు యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగగా జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి మాట్లాడుతూ అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి, సాధికారికత కల్పనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే అని అన్నారు.

రాష్ట్ర కౌన్సిలర్ బి.రాఘవేంద్ర మాట్లాడుతూ బాలికల విద్యకొరకు పాఠశాలలు పూనేలో స్థాపించా రన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, రామాంజనేయులు, కౌలన్న, భీమేష్, ప్రసాద్, వేణుగోపాల్, సుధాకర్, లక్ష్మన్న, రాజు, వీరభద్రయ్య, జి.నాగరాజు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభలు



**పశ్చిమగోదావరి జిల్లా**

### ఉపాధ్యాయులకు రామిరెడ్డి జీవితం ఆదర్శం



**భీమవరం :** యుటియఫ్ వ్యవస్థాపకులలో ఒకరైన అమరజీవి దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ భీమవరం యుటియఫ్ డివిజన్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన మే 1 జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ రోజు ఉన్నతమైన జీవితాన్ని పొందుతున్నారంటే దానికి కారణం రామిరెడ్డి గారుచేసిన త్యాగాలు, పోరాటాలు ఫలితం అని అన్నారు. జిల్లా కార్యదర్శి ఎంఐ విజయకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రీగ్రూప్ స్కేల్స్ తీసుకురావడంలో రామిరెడ్డిగారు కృషి చేశారని అందుకే ఈ రోజు ఉపాధ్యాయులు ఉన్నత జీతాలు పొందు తున్నారన్నారు. పూర్వపు జిల్లా కార్యదర్శి జి.వి.రామానుజరావు మాట్లాడుతూ రామిరెడ్డిగారు తన చిన్ననాటినుండే పోరాటాలకు ఆకర్షితుడైన నాయకుడన్నారు. పి.సీతారామరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రామిరెడ్డి సేవలు మరువలేనివన్నారు.

ఈ కార్యక్రమంలో భీమవరం, పాలకోడేరు అధ్యక్షులు జి. అబ్రహం, పి.ఎస్.విజయరామరాజు, పాలకోడేరు, వీరవాసరం ప్రధానకార్యదర్శులు సి.సుధాకర్, డి.పుల్లారావు, మల్లుల శ్రీనివాస్, నాగమల్లేశ్వరరావు, సిహెచ్.ప్రసాదరావు, జెఎన్వి హనుమంతరావు, ఆర్.రామమూర్తి, కె.చంద్రరావు, కె.త్రిమూర్తులు, ఆర్ఎస్ఆర్ శర్మ, సూర్య నారాయణ, బ్రహ్మాజీ, జివి మురళీధర్, నర్సింహయ్య తదితరులు హాజరయ్యారు.

**కృష్ణా జిల్లా**

### ప్రాంతీయ కార్యాలయంలో డిఆర్ఆర్ వర్ధంతి



**గుడివాడ :** దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయంలో మే 2న జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్ మాట్లాడుతూ యుటియఫ్ నిర్మాత, ఎస్టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి దాచూరి రామిరెడ్డి జీవితం ఈ తరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్, టి. సీతారామయ్య, కె.యం.శ్రీనాధ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు ఎంవి బేతాళరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు లంకా నరేంద్ర, మాజీ జిల్లా కార్యదర్శి నీలం ప్రభాకర్, వివిధ మండల బాధ్యులు పాల్గొని రామిరెడ్డికి ఘనమైన నివాళులర్పించారు.

### డిఆర్ఆర్ వర్ధంతి సభ



**కలిదిండి :** కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి వర్ధంతి కార్యక్రమం యుటియఫ్ కలిదిండి మండల కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.వి.సాగర్‌బాబు మాట్లాడుతూ రామిరెడ్డి వారి సేవలు ఈనాటి ఉపాధ్యాయులందరికీ స్ఫూరిదాయకం అని, ఆయన ఆశయాలను కాపాడుతూ విద్యాభివృద్ధి కి అందరం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నున్న ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి మత్తి శ్రీను మరియు కార్యదర్శులు రేణుకాలరావు, వాకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రామిరెడ్డి పటానికి పుష్పమాల అలంకరించి ఘన నివాళులర్పించారు.

### అలుపెరగని పోరాట యోధుడు దాచూరి



**నూజివీడు :** యుటియఫ్ వ్యవస్థాపకునిగా, ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన మహామనిషి, నిస్వార్ధ నాయకుడు దాచూరి రామిరెడ్డి అని యుటియఫ్ జిల్లా

కార్యదర్శి గొర్రుముచ్చు వెంకటేశ్వరరావు అన్నారు. రామిరెడ్డి ద్వితీయ వర్ధంతిని మే 2న నూజివీడులోని యుటియఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు సాధించుకున్న రీగ్రూపింగ్ స్కేళ్ళు, ప్రధానోపాధ్యాయుల స్కేళ్ళు, భాషా పండితుల అప్‌గ్రేడేషన్, ఎయిడెడ్ ఉపా ధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సదుపాయాలు ఆయన నేతృత్వంలో సాధించిన విజయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు సాకా రవి, ప్రధానకార్యదర్శి ఎంవి విరూపాక్షరావు, కోశాధికారి టి.హరిప్రసాద్, ఎం.సత్యానందం, ఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**ఉపాధ్యాయ ఉద్యమాల స్ఫూర్తిప్రదాత దాచూరి రామిరెడ్డి**



ఉపాధ్యాయ ఉద్యమాల స్ఫూర్తిప్రదాత దాచూరి రామిరెడ్డి అని యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య అన్నారు. గుంటూరు యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ ఉద్యమ నిర్మాత దాచూరి రామిరెడ్డి 2వ వర్ధంతి సభ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగ మల్లేశ్వరరావు అధ్యక్షత మే 2న జరిగింది. ఈ సందర్భంగా కె.జోజయ్య మాట్లాడుతూ మానవతావాది, నిబద్ధత కలిగిన ఆదర్శ జీవిగా రామిరెడ్డి గొప్పవారని కొనియాడారు. నేటి ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సదుపాయాలన్నీ ఉపాధ్యాయ ఉద్యమ ఫలితమే నని, అలాంటి ఫలితాలు అందించడానికి తన ఉద్యోగాన్ని, వ్యక్తిగత జీవితాన్ని త్యాగంచేసిన మహోన్నతవ్యక్తి రామిరెడ్డి అని అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రామిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యమంలో చివరికంటూ పనిచేయడంలో మార్క్సిజాన్ని ఆచరించడమే కారణం అని తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి విద్యా విధానంలో వ్యాపార సంస్థ 'ఫిక్కి' ప్రతిపాదనలను అమలుకోసం ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వ్యాపారంగా విద్యను మార్చి కార్పొరేట్ వారికి తాకట్టు పెట్టడం సరైనది కాదని తెలిపారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ రామిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడం కోసం గుంటూరు జిల్లా శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రచురణ విభాగం చైర్మన్ ఎన్. తాండవకృష్ణ, యుటియఫ్ సీనియర్ నాయకులు వి.విశ్వనాథం, గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, ఆదిలక్ష్మి, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, శివపూర్ణయ్య, ఆదినారాయణ, టి.వినోద తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**రామిరెడ్డి సేవలు మరువలేనివి**

**ఆత్మకూరు :** ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి సేవలు ఉపాధ్యాయ లోకం మరువలేనిదని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జనార్ధన్‌రావు అన్నారు. దాచూరి రామిరెడ్డి రెండో వర్ధంతి సభ ఆత్మకూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయులు పొందుతున్న అనేక హక్కులు రామిరెడ్డి చొరవతో సాధించినవేనని అన్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే సామాజిక స్పృహతో సమాజ స్థితిగతులను అర్ధం చేసుకుని వివిధ ప్రజా సంఘాలతో సమన్వయం తో పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు ఎం.జాకీర్‌హుస్సేన్, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, రఘుస్వామి, శ్రీనివాసులు, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**ఉపాధ్యాయ ఉద్యమ స్ఫూర్తి దాచూరి రామిరెడ్డి**

**ఆదోని :** ఉపాధ్యాయ ఉద్యమాలకు యుటియఫ్ వ్యవస్థాపకుడు దాచూరి రామిరెడ్డి స్ఫూర్తిగా నిలిచారని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమూర్తి, సీనియర్ నాయకుడు పాపయ్య అన్నారు. దాచూరి రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా యుటియఫ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నా సమాజ స్థితిగతులను అవలోకనం చేసుకున్న మహామేధావి అని కొనియాడారు. ఆనాటి నుంచి ఆయన స్ఫూర్తితో ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం యుటియఫ్ పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గాదిలింగప్ప, భాస్కర్, మల్లయ్య, శేకన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**డిఆర్ఆర్ వర్ధంతి సభ**



**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ ఉద్యమ నిర్మాత, ఎస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి దాచూరి రామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సభ మే 2న ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు రఘునాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ దాచూరి ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తన సర్వీస్‌ని తృణ ప్రాయంగా వదిలేశారని కొనియాడారు. మండల కోశాధికారి చిన్నప రెడ్డి, అంజనప్ప, రాజ కుల్లాయప్ప, భాస్కర్ రెడ్డి, పవన్, జయ రాముడు, యేసురాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : **టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : 1. **పెన్షన్ పేపర్లు ఆంధ్రప్రదేశ్‌లో ఏజి కార్యాలయంకు పంపే చిరునామా తెలియజేయండి.**
2. **ముందుగా ఇంక్రిమెంట్ పొందటం ద్వారా జూనియర్ ఎక్కువ వేతనం పొందుతుంటే సీనియర్‌కి న్యాయం ఎలా చేయాలి? స్టెప్‌అప్ ద్వారానా? ప్రీ పోన్మెంట్ ద్వారానా?**

**– పి.మధు**

**జవాబు** : 1. ప్రస్తుతానికి హైదరాబాద్‌లోని ఏజి కార్యాలయానికే పెన్షన్ పేపర్లు పంపుకోవాలి.
2. అన్ని షరతులు సరిపోతే ప్రీపోన్మెంట్ ద్వారా సరి చేయవచ్చును.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుని సేవా పుస్తకంలో సెన్సూర్ అని శిక్షా కాలము నమోదు చేయబడినది. దాని వివరము తెలుపగలరు.**

**–కృష్ణమనాయుడు, విజయనగరం**

**జవాబు** : సిసిఏ నిబంధనలలో రూల్ 9(i) ప్రకారము మరియు జిఓ ఎంఎస్ నం.53; తేది.04.02.1997 ప్రకారం సెన్సూర్ స్వల్ప దండనగా పరిగణించబడుతుంది. సెన్సూర్ వర్తించిన ఉద్యోగికి ఒక సంవత్సర కాలం పదోన్నతులకు అర్హత ఉండదు.

ప్రశ్న : **2017 వేసవి సెలవులలో, 2018 వేసవి సెలవులలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లిమెంటరి పరీక్షల నిమిత్తం విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్ని రోజులు సంపాదిత సెలవులు వస్తాయి?**

**–పి.సాంబశివరావు, గుంటూరు**

**జవాబు** : 2017 వేసవి సెలవులలో మే 6వ తేదీనుండి విధులకు హాజరుకావటం జరిగింది. అనగా వేసవి సెలవులు 15 రోజులకన్నా తక్కువగా వినియోగించుకున్నారు. అలాగే 2018 వేసవి సెలవులలో కూడా ఏప్రిల్ 29 నుండి పాఠశాల విధులకు హాజరుకావలసి వుంటుంది. కాబట్టి 15 రోజులకన్న తక్కువగానే వేసవి సెలవులు వినియోగించుకుంటున్నందున ఎఫ్ఆర్ 82(బి) ప్రకాశం మొత్తం వేసవి సెలవులు కోల్పోయినట్లు భావించి రెండు సంవత్సరాలలోను భావించి 24 రోజులు సంపాదిత సెలవు జమ చేయాలి.

ప్రశ్న : **ఈ సంవత్సరం టీచర్ల బదిలీలు జరుగుతాయా?**

**–సీతారామాచార్యులు, చిత్తూరు**

**జవాబు** : సాధారణ బదిలీలు జరిగే అవకాశం లేదు. అంతర జిల్లా, అంతరాష్ట్ర బదిలీలు జరగొచ్చు.

ప్రశ్న : **జూన్ 1 నుండి జ్ఞానధార ప్రోగ్రాం అంటున్నారు కదా? జూన్ 1 నుండి స్కూల్ ప్రారంభంవరకు పాల్గొనే ఉపాధ్యాయులకు ఇ.ఎల్.ఇస్తారా?**

**–బి.కృష్ణకిషోర్, శ్రీకాకుళం**

**జవాబు** : తప్పనిసరిగా ఇస్తారు. జిఓ నం.35 విద్య; తేది.16.1.1981 ప్రకారం వేసవి సెలవులలో పనిచేసిన కాలానికి సంపాదిత సెలవు వస్తుంది.

ప్రశ్న : **నేను 31.01.2018న ఉద్యోగ విరమణ చేశాను. నాకు జిఐఎస్ చెల్లింపు కొరకు జిఓ రాలేదు అంటున్నారు. నిజమేనా?**

**– బి.రమణమూర్తి, నెల్లూరు**

**జవాబు** : 01.01.2018 నుండి 31.03.2018 వరకు రిటైరైన / మరణించిన ఉద్యోగుల జిఐఎస్ లెక్కింపు పట్టిక జిఓ నం.51 ఆర్థిక; తేది.24.04.2018 ద్వారా విడుదల చేయడం జరిగింది. పట్టిక ఈ సంచికలోనే ప్రచురించడం జరిగింది. పరిశీలించండి.

ప్రశ్న : **మా తల్లిగారికి నిమ్స్‌లో వైద్య చికిత్స ఫిబ్రవరిలో చేయించుట జరిగినది. మెడికల్ రీయింబర్స్‌మెంట్ కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు ఆ హాస్పిటల్ పేరు లేదు. ఏమి చేయాలి.**

**–పి.నాగలక్ష్మి, విజయవాడ**

**జవాబు** : నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్సపొందిన వాటికి ఆన్‌లైన్ చేయనవసరం లేదు. నేరుగా సిఎస్ఇకి పంపుకోండి.

ప్రశ్న : **వేసవి సెలవులలో ప్రసవించిన ఉపాధ్యాయినికి ప్రసూతి సెలవు ఎప్పటినుండి వర్తిస్తుంది?**

**–బి.కిరణకుమారి, ఒంగోలు**

**జవాబు** : ప్రసవించిన తేది నుండి 180 రోజులు మంజూరు చేస్తారు.

ప్రశ్న : **సిఎఫ్ఎంఎస్‌లో ఏదైనా సవరణలు అవసరమైతే ఎలా సవరించాలి?**

**–ఎల్‌పికె నాయుడు, చీపురుపల్లి**

**జవాబు** : సిఎఫ్ఎంఎస్ హెల్ప్‌లైన్ డెస్క్‌లో లాగిన్ అయి మీ ఫిర్యాదు నమోదు చేయండి. అవసరమైన పత్రాలు స్కాన్‌చేసి అప్‌లోడ్ చేయండి. ఇన్సిడెంట్ నెంబరు మీ ఫోన్‌కి వస్తుంది. ఆ నెంబరు ద్వారా మీ ఫిర్యాదు ఏ స్థితిలో ఉందో పరిశీలించుకోవచ్చు.

ప్రశ్న : **ప్రభుత్వ సెలవు దినంలో పనిచేసిన కాలానికి సిసిఎల్ ఎప్పటిలోగా వాడుకోవాలి? పనిచేసిన 6 నెలలలోపు మాత్రమే వాడుకోవాలంటున్నారు వాస్తవమేనా?**

**– రామిరెడ్డి, కనిగిరి**

**జవాబు** : ఆర్థిక శాఖ మెమో నం.13112/67–2; తేది.01.03.1958నందలి రూల్–2 ప్రకారం, ప్రభుత్వ సెలవు దినంలో పనిచేసిన రోజు నుండి 6 నెలలోపు, లేదా కార్యాలయాధిపతి అనుమతించిన 6 నెలలోపు వాడుకోవచ్చు.

ప్రశ్న : **ఏపిపిఎస్‌సి ప్రకటించిన డిపార్ట్‌మెంట్ పరీక్షలను మున్సిపల్ టీచర్లు కూడా రాయాలా?**

**– బి.వి.రావు, తణుకు**

**జవాబు** : అవును. రాయాలి. ★

# ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు

**శ్రీకాకుళం జిల్లా**

### రాష్ట్రానికి హోదా కల్పించాలి




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అడ్డగోలుగా జరిగి రాష్ట్రానికి తీరని నష్టం కలిగిందని, కేంద్రం స్పందించి రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 16న తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శులు హెచ్.అన్నాజీరావు, పి.సూర్యప్రకాష్, శ్రీకాకుళం రూరల్ నాయకులు బి.శ్రీనివాసరావు, బి.రవికుమార్, నగర నాయకులు డి.నారాయణరావు, పి.వైకుంఠరావు, లక్ష్మణరావు, పి. మోహనరావు, త్రినాథరావు, ఏవీ రమన, టి.పాపారావు పాల్గొన్నారు.

### ప్రత్యేకహోదాకై నిరసన



ప్రత్యేకహోదా ఆంధ్రులహక్కు అని, విభజన చట్టంలో హామీలను అమలు చేయాలని యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక పదవ తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం జరిగింది. నల్లబ్యాడ్జీలతో పాఠశాలలో మరియు మూల్యాంకన కేంద్రంలో విధులను నిర్వర్తించాలని యుటియఫ్ రాష్ట్రకార్యదర్శి యం.వాగ్దేవి కోరారు. విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాలని జాతీయ విద్యా సంస్థలకు నిధులు మంజూరు చేయాలని, గిరిజన యూనివర్శిటీకి అనుమతులు పొందాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.సూర్యప్రకాశ రావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎ.చిన్నవాడు, టి.మోహనరావు, కె.ప్రసాద్, పురుషోత్తం, పద్మశ్రీ, విజయకుమారి, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు బి.ధనుంజయరావు, జి.షణ్ముఖ రావు, పి.శ్యామురావు, యస్.చక్రధరరావు, జి.దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

### 5కోట్ల ఆంధ్రులకు సంజీవని ప్రత్యేకహోదా



**రాజాం :** ప్రత్యేకహోదా సాధించే వరకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి మోహనరావు కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏప్రిల్ 10న 'ప్రత్యేకహోదా – ఆంధ్రులహక్కు' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పక్కివాసు, రాష్ట్ర కౌన్సిలర్ వైకుంఠరావు, జె.నీలయ్య, జి.చంద్రశేఖర్, పి.మురళీ, పి.సురేష్‌కుమార్, ఎం.కృష్ణమూర్తి, వి.సత్యంనాయుడు, బి.గౌరీశ్వర రావు, వై.కిషోర్, డి.రామారావు, టి. అరుణ్‌కుమార్, కె.తాతన్నాయుడు, రవికుమార్, సుధాకర్, గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదా కోసం నిరాహారదీక్ష



**కొత్తూరు :** కొత్తూరు యుటియఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ ఏప్రిల్ 22న నిరాహారదీక్ష నిర్వహించడం జరిగింది. ఈ నిరాహారదీక్షలో కొత్తూరు మండల ప్రధానకార్యదర్శి బర్రి పురుషోత్తం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలని, కేంద్రం స్పందించి విభజన చట్టం హామీలను అమలు చేయాలని కోరారు. అధ్యక్షులు శ్రీను, జిల్లా కార్యదర్శి దండు ప్రకాశరావు మాట్లాడుతూ విభజన వల్ల నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని కోరారు. పెన్షనర్స్ సంఘం నాయకులు ఎద్దు గోపాలదాసు నాయుడు, ఎన్‌జిఓ నాయకులు బాలరాజు, మాధవరావు, లక్ష్మణరావు, శ్రీను, గిరి, మధుసుధనరావు, దార రాజు, రాజశేఖర్, గణేష్, క్రాంతి, సంతోష్, హరనాధరాజు, జమ్మరాజు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

### ఏపికి ప్రత్యేకహోదా ఇవ్వాలి

**గరివిడి :** ఏపికి ప్రత్యేకహోదా ఇవ్వాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మిరియాల కృష్ణారావు ఏప్రిల్ 10న గోడపత్రిక విడుదల చేశారు. జిల్లా కార్యదర్శులు ఎ.సత్యశ్రీనివాసు, మీసాల అప్పలనాయుడు, యుటియఫ్ గరివిడి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.రాజ శేఖర్, యం.రఘునాథరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.బంగా ర్రాజు, సీనియర్ కార్యకర్త మర్రాపు అప్పారావులతోపాటు యుటియఫ్ కార్యకర్తలు ఆర్.నాగేశ్వరరావు, ఎ.కనకేశ్వరరావు, మీగడ శ్రీనివాస్, డి.సతీష్, కె.సత్యం, యన్.శ్రీనివాసరావు, వై.వాసు, ఎ.పార్వతి, టి.సంధ్య తదితరులు పాల్గొన్నారు.



### ప్రత్యేకహోదా ఇవ్వాలి



**పార్వతిపురం :** రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పించాలని కోరుతూ ఐక్యఉపాధ్యాయ సమాఖ్య పోరాటం నిర్వహిస్తుందని జిల్లా సహాధ్యక్షుడు ఎస్.మురళీమోహనరావు అన్నారు. ఈ మేరకు ప్రత్యేక హోదా పోరుకు సంబంధించిన గోడపత్రికలను ఏప్రిల్ 10న పార్వతీపురంలో విడుదల చేశారు. ఈ నెల 23 వరకు ఉపాధ్యా యులంతా వల్ల రిబ్బన్లను ధరించి పాఠశాలలకు హాజరవుతారని ఆయన తెలిపారు.

### ప్రత్యేకహోదా రాష్ట్ర ప్రజల హక్కు

**సాలూరు :** ప్రత్యేకహోదా రాష్ట్ర ప్రజల హక్కని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 11న గోడపత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి సింహాచలం, సహాధ్యక్షులు మన్మధరావు, సిహెచ్. లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ జగదీష్, యు.తిరుపతి, సారా గ్రేస్, లక్ష్మి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమగోదావరి జిల్లా

### విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్యఉ పాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ డిమాండ్ చేసారు. 10వ తరగతి స్పాట్ కేంద్రం వద్ద యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.

సాబ్జీ మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీ మేరకు మొదటి సంవత్సరం రెవెన్యూలోటు 16,079 కోట్లు ఇవ్వాల్సి ఉండగా 3979 కోట్లు మాత్రమే విడుదల చేసారని అన్నారు. 11 జాతీయ విద్యా సంస్థలు నెలకొల్పడానికి 11,673 కోట్లు కేటాయించాల్సి ఉండగ 521 కోట్లు మాత్రమే విడుదల చేసారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 58 వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా 5 వేల కోట్లు మాత్రమే విడుదల చేసారని అన్నారు. విశాఖ రైల్వేజోన్, విశాఖ- చెన్నై పారిశ్రామిక కారిడార్, దుగరాజు పట్నం పోర్టు, వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహాలో 24 వేల కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. పాఠశాలలు ముగిసే వరకు ఉపా ధ్యాయులు ప్రత్యే హోదా - ఆంధ్రుల హక్కు విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని బ్యాడ్జీలు ధరించాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఉపాధ్యాయులు సాయంత్రం వేళల్లో ప్రత్యేక హోదా సాధన కోసం ర్యాలీలు నిర్వహిస్తామని అన్నారు. ధర్నాలో జిల్లా అధ్యక్షులు పి.జయకర్, జిల్లా కార్యదర్శులు ఆర్.రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శ్రీదేవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.లింగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లిపూడి రాజు, ప్రవీణ్ కుమార్, ఆలీషా, ఎస్.తాతారెడ్డి, ఆరుమిల్లి శ్రీనివాస్, యిమ్మడి శేఖర్‌బాబు, జయబాబు, డి.పూర్ణశ్రీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలని కోరుతూ ర్యాలీ



రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం హామీ మేరకు ప్రత్యేక హోదా ఇవ్వాలని మరియు విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ ఏలూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా శాఖ అధ్యక్షులు పి.జయకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు, జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్, బి.సుభాషిణి, ఎస్ఎస్ బేగం, నంబూరి రాంబాబు, జి.సాయి శ్రీనివాస్, కె.వి.అప్పారావు, బి.మోహనరావు, ఆరుమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణా జిల్లా

## విభజన హామీలు అమలు చేయాలి




**గుడివాడ :** యుటియఫ్ మరియు విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో 'ప్రత్యేకహోదా – ఆంధ్రుల హక్కు', విభజన హామీలు అమలు చేయాలనే డిమాండ్స్‌తో ఏప్రిల్ 24న పాదయాత్ర, ర్యాలీ – బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్, టి.సీతారామయ్య, కె.ఎల్.శ్రీనాథ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యన్.రాజా, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్స్ సాయికృష్ణ, వి.నవీన్ కుమార్, యుటియఫ్ జిల్లా మాజీ కార్యదర్శి టి.శ్రీనివాస్, కె.రత్నం, గుడివాడ రూరల్ మండల ప్రధానకార్యదర్శి కె.దుర్గా రావు, జి.జయరాజు, గుడివాడ టౌన్ ప్రధాన కార్యదర్శి పాషా, పెదపారుపూడి సుధాకర్, సిపిఎం నాయకులు ఆర్‌సి రెడ్డి, సిఐటియు నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

## ఏపికి ప్రత్యేకహోదా కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ

ఏపికి ప్రత్యేకహోదా సాధించేవరకు యుటియఫ్ పక్షాన పోరాట కార్యక్రమాన్ని ఉధృతంగా నిర్వహించుట జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న గుంటూరులో ఉపాధ్యాయుల ర్యాలీ నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా యిచ్చిన విభజన హామీలను అమలు పర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించుట జరిగిందని, రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా పోరాటాలు చేయాలని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రత్యేకహోదా వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ప్రత్యేక ప్యాకేజీని అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేయడం జరిగిందని తెలిపారు.

ర్యాలీని రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులు బి.ఆది లక్ష్మి, జిల్లా కార్యదర్శులు జి.శివపూర్ణయ్య, పిఐ పాల్‌రాజు, ఎం.కళాధర్, సిహెచ్.ఆదినారాయణ, ఎం.డి.షకీలాబేగం, జిల్లా ఆడిట్ సభ్యులు ఎన్.వి. జగదీష్‌కుమార్, వై.శ్రీనివాసరావు, ప్రధా నోపాధ్యాయులు ఏడుకొండలు, టి.వినోద, పుష్పావతి మరియు వివిధ శాఖల బాధ్యులు 200మంది వరకు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

## ప్రత్యేక హోదా కోసం యుటియఫ్ ర్యాలీ




**చీరాల అర్బన్ :** యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రత్యేకహోదా నినాదంతో యుటియఫ్ చీరాల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20న పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని యుటియఫ్ సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ర్యాలీలో 150మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ర్యాలీలో జిల్లా కార్యదర్శి జి.సూరిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ కె.వీరాంజనేయులు, కె.శ్రీనివాసరావు, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, పట్టణశాఖ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, జానీబాషా, వేటపాలెం శాఖ నాయకులు సాంబ, చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, చీరాల మండల శాఖ నాయకులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

## ప్రత్యేకహోదా - ఆంధ్రుల హక్కు ఉపాధ్యాయుల ఆందోళన



**దగదర్తి :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకహోదాతోపాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలంటూ దగదర్తి మండల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఏప్రిల్ 11న ఆందోళన చేశారు. కార్యక్రమంలో యుటియఫ్ శాఖ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు శేషులు, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు కోసం యుటియఫ్ ర్యాలీ




**కావలి :** యుటియఫ్ కావలి డివిజన్ ఆధ్వర్యంలో "ప్రత్యేకహోదా – ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో ఏప్రిల్ 27న కావలిలో భారీ

ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి పి.మాధవ మాట్లాడుతూ భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేకహోదా సాధించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. ఈ ర్యాలీలో కావలి టౌన్, రూరల్, బోగోలు, జలదంకి, కొండాపురం మండలాలలో పనిచేస్తున్న యుటియఫ్, జనవిజ్ఞాన వేదిక ప్రధాన బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, పూర్ణిమ, రాజేశ్వరి, మాధవా, తిరుమల, ఆనంద్, లూర్దురాజు, శీను, వేణుగోపాల్, ఆకుల రమణయ్య, బ్రహ్మ రెడ్డి, చలపతి, తోట వెంకటేశ్వర్లు, రామరావు, జ్ఞానశేఖర్, సుధాకర్, ఐహెచ్ఎల్ ప్రసాద్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### స్పాట్ కేంద్రంలో ప్రత్యేక హోదా కోసం నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



ప్రత్యేకహోదా విషయంలో కేంద్ర ప్రభుత్వ ధోరణిని నిరసిస్తూ ఉపాధ్యాయులు యుటియఫ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఏప్రిల్ 11న యస్ఎస్సి స్పాట్ కేంద్రంలో నిరసన తెలియజేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో యుటియఫ్ సీనియర్ నాయకులు యన్.సోమచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా నాయకులు కె.శేఖర్, యువ రాణి, యోగానంద్, మోహన్‌కుమార్, మోహన్, ఎస్.పి.బాషా, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదా కోసం యుటియఫ్ ర్యాలీ




**మదనపల్లె సిటీ :** ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అని యుటియఫ్ డివిజన్ అధ్యక్షుడు సుధాకర్ తెలిపారు. స్థానిక ఎన్‌జిఓ హోమ్‌లో ఏప్రిల్ 15న యుటియఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేకహోదాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు రవిప్రకాష్, పురం వెంకట్రమణ, లేపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదాతోనే రాష్ట్రాభివృద్ధి

**రామకుప్పం :** ప్రత్యేకహోదాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని యుటియఫ్ జిల్లా కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్ 16న రామకుప్పంలో యుటియఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేకహోదా సాధన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకహోదా సాధన కోసం కలిసికట్టుగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 'ప్రత్యేకహోదా – ఆంధ్రులహక్కు' ప్రచార గోడపత్రికల ను ఆవిష్కరించారు. బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్‌దేవ్, రామ్మూర్తినాయక్, సూర్యప్రకాష్, హేమంత్, రవికుమార్, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**కడప జిల్లా**

### విభజన హామీలను అమలు చేయాలి



ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదా ఇవ్వాలని, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 16న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు మద్ధతుగా యుటియఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు చేసిన అన్యాయాన్ని సరిచేసి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇచ్చి ఆదుకుంటామని ప్రకటించిన బిజెపి, అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళయినా హామీలు అమలు చేయక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ కార్యవర్గ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎస్.శశధర్‌కుమార్, జి.శ్రీనివాసులు, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.తిరుపాల్‌రెడ్డి, డి.గురు ప్రసాద్, గోపవరం మండల ప్రధానకార్యదర్శి సి.కంచిరెడ్డి, ట్రెజరర్ యన్.మస్తాన్‌వలి, బి.మళం, మండల అధ్యక్షులు ఆర్.ముని యోగీంద్ర, జిల్లా కౌన్సిలర్లు జె.గురుమూర్తి, ఎస్.దేవానందం, కృష్ణుడు, యం.దస్తగిరి, ఎన్.విజయభాస్కర్, చక్రపాణి, బి.ఓబు లేసు, ఎన్.దస్తగిరి, యస్.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు

**కడప అర్బన్ :** విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వెంటనే ఇవ్వాలని

యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఏప్రిల్ 15న ప్రత్యేక హోదా-ఆంధ్రుల హక్కు అంటూ పదవ తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ మాట్లాడుతూ విభజన చట్టం హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విజయ్‌కుమార్, సుబ్బరాజు, కోశాధికారి బి.హరి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన 11 జాతీయ విద్యా సంస్థలకు అరకొరగా నిధులు కేటాయించడం వల్ల విద్యార్థు లకు నాణ్యమైన విద్య అభించకుండా పోతోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, రమణ, మస్తానయ్య, చెంగల్‌రాజు, శ్రీనివాసులు, రామాంజనేయులు, గంగన్న, జెవివి నాయకులు దేవదత్తం, రాహుల్, యుటియఫ్ నాయకులు సూర్యకుమార్, గంగరాజు, జి.వెంకట సుబ్బయ్య, అమీర్‌బాబు, సుజిత్, నాగేశ్వరరావు, బాబు, దావుద్ పాల్గొన్నారు.


**కర్నూలు జిల్లా**

**విభజన హామీలు అమలు చేయాలి**



ఆంధ్రప్రదేశ్‌కు పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలు అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న పదో తరగతి మూల్యాంకన శిబిరం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి ఉపా ధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జె.ఎల్లప్ప, జె.సుధాకర్ మాట్లాడుతూ విభజన సమయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పర్చాలన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లతో పాటు ప్రత్యేక హోదా ప్రకటించి పారిశ్రామికాభివృద్ధి సాధనకు ప్రోత్సాహకాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాకు రావాల్సిన జాతీయ విద్యా సంస్థ (ఐటిఐ)ను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర నాయకులు డి.రామశేషయ్య, జిల్లా నాయకులు ఎస్ఎం జయరాజ్, హేమంత్‌కుమార్, ఇబ్రహీం, రవికుమార్, మోహన్ పాల్గొన్నారు.

**ప్రత్యేక హోదా - ఆంధ్రులహక్కు**



**కోవెలకుంట్ల :** విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్ కోవెలకుంట్లలో జరిగిన సమావేశంలో డిమాండ్ చేశారు. ఇందుకోసం ప్రతి ఉపా ధ్యాయుడు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జాతీయ ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి, సంజామల మండల యుటియఫ్ నాయకులు వెంకటయ్య, బాబా ఫక్రుద్దీన్, నబిరసూల్, కిరణ్, అనిల్, వలి, విజయ్, వెంకటేశ్వర్లు, సిఐటియు సుధాకర్ మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ప్రత్యేక హోదా ఇవ్వాలి**

**కంబలదిన్నె (పెద్ద కడబూరు) :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని యుటియఫ్ నాయకులు కౌలన్న, రాజు డిమాండ్ చేశారు. ఏప్రిల్ 11న యుటియఫ్ ఆధ్వర్యంలో మండంలోని వివిధ పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు బెల్‌షేజార్, ప్రసాద్, అంజి, తిరుపాల్, అల్లాబకాష్, రామాంజనేయులు, పరమేష్, రఫీక్, మల్లికార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల నిరసన**

**డోన్ :** ఏపికి ప్రత్యేకహోదా కల్పించాలంటూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కమిటీ మాజీ గౌరవాధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ హోదా సాధించేందుకు అన్ని పార్టీల నాయకులు సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

**హోదా కోసం సంఘటిత ఉద్యమం**

**గోనెగండ్ల :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, విభజన హామీల అమలుకై ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలతో కలిసి సంఘటిత ఉద్యమాలను చేపడతామని యుటియఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జిక్రియా, నరసింహా అన్నారు. ఏప్రిల్ 17న యుటియఫ్ సీనియర్ నాయకులు శాంతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల యుటియఫ్ నాయకులు కాశయ్య, పాల్, రామన్, నజీర్, బాషు, నాయక్, ఎఎన్ రావు, రంగన్న, లలిత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

**ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**

**గోవిందపల్లె :** ప్రత్యేకహోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని యుటియఫ్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. ఏప్రిల్ 18న మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రత్యేకహోదా సాధనకు నిరసన తెలిపారు.

**విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలి**



**నంద్యాల పాత పట్టణం :** ప్రత్యేకహోదాతోపాటు విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని ఏప్రిల్ 17న యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరికైన ప్రత్యేకహోదా ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం ముగిసేంత వరకు ఉపాధ్యాయులందరూ ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరెడ్డి, లోకేశ్‌కుమార్, రామ్మోహన్, శ్రీరాములు, శ్రావణ్, ప్రేమకాంత్, గోపాల్, వెంకటేశ్వర్లు రవికుమార్, సామన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలి



**ఓర్వకల్లు :** విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని యుటియఫ్ మండల అధ్యక్షుడు నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి చిన్న వీరారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 13న ఎమ్మార్సీ భవనంలో ప్రత్యేకహోదా పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలి



**ప్యాపిలి :** విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి లతీఫ్ డిమాండ్ చేశారు. స్థానిక మండల వనరుల కార్యాలయంలో ఏప్రిల్ 10న ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు, విభజన చట్టంలోని హామీలపై రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, యుటియఫ్ సీనియర్ నాయకులు పురుషోత్తం నాయుడు, భాస్కర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మురళీరెడ్డి, మధు, శేషయ్య, అంజనప్ప, నాగమద్దయ్య, జలీల్‌బాష, అరవిందకుమార్, శివ, రాజన్న, కైసర్, అనురాధ, నూర్జహన్, సమీర, లక్ష్మేశ్వరమ్మ, హేమలత, శ్రీదేవి, శశికళ, జయలక్ష్మి, శ్రీలత, మంజుల, భోగేశ్వరమ్మ, అస్మాబేగం తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

### "ప్రత్యేకహోదా - ఆంధ్రుల హక్కు" కరపత్రం విడుదల

"ప్రత్యేకహోదా- ఆంధ్రుల హక్కు" కరపత్రాన్ని అనంతపురం యుటియఫ్ జిల్లాశాఖ ఏప్రిల్ 20న విడుదల చేసింది. రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ వెంటనే ప్రత్యేకహోదా ఇవ్వాలని లేని పక్షాన పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి. రమణ్యలు మాట్లాడుతూ ప్రత్యేకహోదా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. ఆ మేరకు కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, కార్యదర్శులు కోటేశ్వరప్ప, అనిల్ కుమార్, రూత్, సరళ, ప్రమీలమ్మ, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, నాయకులు గోపాల్, చంద్రారెడ్డి, సిద్దన్న, బసవరాజు, ఆంజనేయులు, రమేష్‌రెడ్డి, చౌడప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రానికి హోదా ఎంత అవసరమో సీమకు ప్యాకేజీ అంతే అవసరం

**ఉరవకొండ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఎంత అవసరమో రాయలసీమకు ఖుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ అంతే అవసరమని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు యం.సుధాకర్ పేర్కొన్నారు. యుటియఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన "ప్రత్యేకహోదా - ఆంధ్రుల హక్కు" విభన చట్టంలోని హామీలు అమలు చేయాలని నినాదాలతో కూడిన గోడపత్రికల విడుదల కార్యక్రమం పట్టణంలోని స్థానిక ఎస్.కె.ఉన్నత పాఠశాల ఫెడరేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండలశాఖ ప్రధానకార్యదర్శి బి.సంజీవ్‌కుమార్, గౌరవాధ్యక్షులు సి.రాజశేఖర్, కోశాధికారి లక్ష్మి నారాయణ, కార్యదర్శులు ఇస్లాంబాషా, సి.ఎర్రిస్వామి, గౌరిశంకర్, సి.నాగరాజు, ఉమాపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జి.బండయ్య, మారుతి ప్రసాద్, జి.రామచంద్ర, పి.వెంకటేశులు, ఎస్.శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదా పోరాటం ఆగదు



**ధర్మవరం అర్బన్ :** రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చేంతవరకు పోరాటం ఆపమని యుటియఫ్ జిల్లా కోశాధికారి శెట్టిపి జయచంద్రా రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకహోదా కోసం యుటియఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న ధర్మవరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ర్యాలీలో జెవివి జిల్లా అధ్యక్షుడు డా॥ ఆదిశేషు, నాయకులు నాగేంద్ర, యుటియఫ్ నాయకులు ఆంజనేయులు, రామకృష్ణనాయక్, లక్ష్మయ్య, రాంప్రసాద్, హరిక్రిష్ణ, సాయిగణేశ్, ఆదిశేషు, జగదీశ్, రామాంజనేయులు, ఆంజనేయులు మల్లేశ్ పాల్గొన్నారు.

# డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**పశ్చిమగోదావరి జిల్లా**

### యుటియఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




**భీమవరం :** యుటియఫ్ ఆధ్వర్యంలో డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14న భీమవరం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరం యుటియఫ్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనగా వెళ్ళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన అంబేద్కర్ జయంతి సభ జరిగింది.

ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, ప్రస్తుతం అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ రోజు దేశంలో పరిపాలన కొనసాగుతుందని లౌకికవాదం దెబ్బతినే విధంగా రాజకీయ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామ రాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, పి.ఎస్.విజయ రామరాజు, జి.అబ్రహం, జి.సుధాకర్, జె.సురేష్, ఎం.రవితేజ, పివిఆర్ఎస్ఎస్ సూర్యనారాయణ, జి.మురళి, మల్లుల శ్రీనివాస్, సిహెచ్.ప్రసాదరావు, ఎన్‌డివి ప్రసాద్, లోకేశ్వరరావు, ఆర్.రామ భద్రరావు, పి.విట్టల్‌పాల్, ఆర్.రామమూర్తి, పి.శ్రీనివాసరావు, కె.చంద్రరావు, కె.వామనమర్తి, కె.సత్యనారాయణ, మనోహరరావు, కె.ఎల్.రమణరావు, బి.నాగబాబు, చైతన్యప్రసాద్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### డా॥ బిఆర్ అంబేద్కర్ 127వ జయంతి




**గుడివాడ :** భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ 127వ జయంతి ఉత్సవాలు యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ కృష్ణా జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉపాధ్యాయులమైన మనం మన పాఠశాలలో చదువు తున్న బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు చక్కటి విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి యుటియఫ్ కృష్ణా జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్, కె.యల్.శ్రీనాథ్, జె.రామ్‌ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులు బేతాళరావు, మాజీ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.సుబ్బారావు, మాజీ జిల్లా కార్యదర్శి నీలం ప్రభాకర్ మరియు గుడివాడ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని మండల బాధ్యులు, యుటియఫ్ కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**గుంటూరు జిల్లా**

### డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి




వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందడమే నిజమైన అభివృద్ధి అని చెప్పిన బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి అంబేద్కర్ విగ్రహానికి యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, కార్యదర్శులు సిహెచ్ ఆదినారాయణ, ప్రేమ్‌కుమార్, కె.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### యుటియఫ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నెల్లూరు యుటియఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకల సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకవర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరి పాల్గొని అంబేద్కర్ జీవితం గురించి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన ఒంటరి పోరాటం గురించి వివరించారు.



జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ పోరాట ఫలితంగా అప్పుడున్న అసమానతలు ప్రస్తుతం తగ్గాయని ఇంకా ముందు ముందు పోరాటాల ద్వారానే తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు, కోశాధికారి వి.వి. శేషులు, జిల్లా కార్య దర్శులు అచ్చయ్య, బాబు, రాష్ట్ర బాధ్యులు డి.గోపాల్, వాసుదేవ రావు, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ బాధ్యులు మురళీధరరావు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, 100మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి**



**ప్యాపిలి :** ప్యాపిలిలోని ప్రియదర్శిని పాఠశాలలో డాక్టరు అంబేద్కర్ జయంతి కార్యక్రమం యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్యాపిలి ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి ప్రసంగిస్తూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఆంజనేయ ప్రసాద్, అయ్య స్వామి, అంబేద్కర్, శివప్రసాద్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మే డే సంబరాలు



**తూర్పుగోదావరి జిల్లా**

**మే డే ఉత్సవం**



**అయినవిల్లి :** మేడే సందర్భంగా యుటియఫ్ అయినవల్లి మండల శాఖ యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు పి.వి.వి.సూర్య నారాయణ మూర్తి ఎగురవేశారు. కేవలం పోరాటాలు ద్వారానే మన హక్కులను కాపాడుకోగలమని, అందరు సామాజిక ఉద్యమాలలో పాల్గొనాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.బంగార్రాజు, బి.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాస రావు, ఎం.రంగమహాలక్ష్మి, ఎం.రామకృష్ణ, కుసుమ శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, జి.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**మేడే వేడుకలు**



**ఏలూరు :** ప్రపంచాకార్మిక దినోత్సవ వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆధ్వర్యంలో ఏలూరు యుటియఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన వహించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పతాకాన్ని ఆవిష్కరించి హాజరైన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ 8 గం॥ పనిని కోరుతూ జరిగిన పోరాటం ఫలితంగానే నేడు అనేక హక్కులు కార్మిక, కర్షకులకు లభించాయని, ఏ సమస్య అయినా పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతుందని అన్నారు.

జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నేటి పాలక ప్రభుత్వాలు కార్మిక చట్టాలను మార్పులు చేస్తూ ఉన్న హక్కులను కాలరాస్తున్నాయని హక్కుల కొరకు భవిష్యత్తులో ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఆర్.రవికుమార్, బి.సుభాషిణి, ఎస్.ఎస్.బేగం, నంబూరి రాంబాబు, ఈ.శేఖర్‌బాబు, జి.సాయి శ్రీనివాస్, వి.మోహనరావు, ఎస్.కె. ముస్తాఫాలి, ఓ.వి. ధనుంజయ రావు, ఎస్.కె. తస్లీమా తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**ప్రాంతీయ కార్యాలయంలో మే డే సంబరాలు**

**గుడివాడ :** యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయంనందు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించ బడినాయి. ఉద్యోగులు, ఉపా ధ్యాయులు, కార్మికులు ఐక్యంగా వుండి పోరాటాల ద్వారా సమస్యలను సాధించుకోవాలని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి టి.సీతా రామయ్య అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్,

కె.యల్.శ్రీనాథ్, జె.రామ్‌ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వి. బేతాళరావు, మాజీ జిల్లా కార్యదర్శి నీలం ప్రభాకర్ వివిధ మండల శాఖల కార్యకర్తలు, బాధ్యులు పాల్గొన్నారు.



**గుంటూరు జిల్లా**

### మే డే కార్యక్రమాలు



**మాచర్ల :** మేడే సందర్భంగా మాచర్ల సిఐటియు కార్యాలయంలో యుటియఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి షేక్ గాలిబ్ సాహెబ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాచర్ల సిఐటియు కార్యదర్శి వెంకట్రావు పాల్గొన్నారు. ఉపాధ్యాయ, కార్మిక వర్గాల హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చుని వక్తలు అభిప్రాయపడ్డారు. సీనియర్ నాయకులు పి.పట్టాభిరామారావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.నాసర్‌రెడ్డి, పల్లా రామారావు, కె.వి.నాగార్జున, విజె ఫ్రాంక్లిన్, ఏడుకొండలు, ఎస్‌కె నసీర్, ఆలీ ముస్తాఫా, టి.సత్యనారాయణ, టి.గోవిందరెడ్డి, వెంకట రెడ్డి, జె.వి.కె.ఎస్.ప్రసాద్, సిఐటియు నేతలు వెంకటరత్నం, శోభన్ బాబు, మాచర్ల, వెల్దుర్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెనాలి :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన 4 సం॥లలో కార్మిక హక్కులపైన పెద్దఎత్తున దాడి జరుగుతోందని ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు అన్నారు. మేడే కార్యక్రమాలలో భాగంగా యుటియఫ్ తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గయా సుద్దాలా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాథ్, అహ్మద్ హుస్సేన్, ఎం.ఏసుబాబు, విజయకుమార్, ఇస్మాయేలు, ప్రసన్నత్ కుమార్, ఐ.దేవిడ్‌రాజు, స్మిత్, రవికుమార్, అమరభాస్కర్, సందీప్, వి.వి.వి. సతీష్, వెంకటరమణ, సాంబశివరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెనాలి పట్టణశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు మాధవరావు పతాకావిష్కరణ చేశారు.

**ప్రకాశం జిల్లా**

### మే డే సంబరాలు

**కనిగిరి :** మేడే సందర్భంగా యుటియఫ్ కనిగిరి ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ సీనియర్ నాయకులు మాలకొండా రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రామిరెడ్డి, ఖాజా రహంతుల్లా, రాము, ఖాజా నాయబరసూల్, షరీఫ్, వెంకటరెడ్డి, రమణా రెడ్డి, జిలాని, ఉదుముల వెంకటేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, పదిలం బాబు, ఆదినారాయణ, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



**నెల్లూరు జిల్లా**

### జిల్లా కార్యాలయంలో మేడే వేడుకలు



మేడే సందర్భంగా నెల్లూరు యుటియఫ్ కార్యాలయంనందు యుటియఫ్ జెండాను జిల్లా అసోసియేట్ అధ్యఓఉలు ఎన్.వి.సుబ్బా రావు ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారా హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ దోపిడీకి అడ్డంకిగా ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేస్తున్నారని, రాజ్యాంగ విలువలకు పాతరేశారని, లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, విశాల ఐక్య వేదిక ద్వారా కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలకు అడ్డుకట్టవేయాలని అందుకోసం జరిగే పోరాటాల్లో యుటియఫ్ అగ్రభాగాన వుండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, కోశాధికారి వి.వి.శేషులు, జిల్లా కార్యదర్శులు ఎస్.కె.బాబు, ఎం.సి. అచ్చయ్య,

రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్, ఆడిట్ కన్వీనర్ వి.వీరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. కావలి, నాయుడు పేట, ఆత్మకూరు తదితర కేంద్రాలలో మేడే ఉత్సవాలు నిర్వహించారు.

**కడప జిల్లా**

**జిల్లా కార్యాలయంలో మేడే సంబరాలు**

మేడే సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా పతాకావిష్కరణ చేశారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ బడా పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మారుస్తు రన్నారు. హక్కుల రక్షణకై కార్మికులు సంఘటితంగా పోరాడాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, వై.మస్తానయ్య, సి.వి.రమణ, రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, మండల నాయకులు బి. నాగేశ్వరరావు, సుజిత్ కుమార్, బాబు, జి.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



**కర్నూలు జిల్లా**

**ప్రాంతీయ కార్యాలయంలో మే డే సంబరాలు**



మేడే సందర్భంగా కర్నూలు ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ సీనియర్ నాయకులు ఎ.నాగేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప మాట్లాడుతూ కార్మికవర్గం పోరాట ఫలితంగా 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పేరుతో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాఘ వేంద్ర, దావీదు, సుధాకర్, జ్ఞానప్రకాష్, కౌలన్న, దేవపాల్, లక్ష్మన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మే డే ఉత్సవాలు**

**ప్యాపిలి :** ప్యాపిలిలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పూర్వ గౌరవ అధ్యక్షులు ఎన్.నరసింహుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షుడు మాణిక్యం శెట్టి, యుటియఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



**అనంతపురం జిల్లా**

**ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతాం**



'మే డే' సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయం యుటియఫ్ జెండాను రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు ఆవిష్కరించి, యుటియఫ్ గేయాన్ని ఆలపించడమైనది.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని వారి హక్కుల కోసం యుటియఫ్ ముందుండి పోరాటం చేస్తామన్నారు. అలాగే 1890 నుంచి 'మే డే'గా ప్రకటించి ఈ రోజు దాదాపు ప్రపంచమంతా "కార్మిక దినోత్సవాల"ను జరుపు కుంటున్నాయి అని అన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో శ్రమ దోపిడీ ఎక్కువగా ఉంది. సమీకరణ శక్తి తగ్గుతుందని ఇది ప్రమాదకరమన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి. రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర పేర్లతో ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయించుకుంటూ శ్రమ దోపిడీ చేస్తున్నారు. జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ మే డే ఒక వర్గ పోరాటమని, దోపిడీ లేని సమాజాన్ని నిర్మించటమే ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌గా మనవంతు కర్తవ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, దేవేంద్రమ్మ, నాగేంద్ర, నారాయణప్ప, ఖాన్, జితేంద్ర, గోపాల్, పెన్నాబులేసు, వెంకటరాముడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**శ్రీకాకుళం జిల్లా**

### హిందీ పండిట్లకు జీతాలు చెల్లించండి
### అవినీతి అధికారులపై చర్యలు చేపట్టండి
### బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయండి



శ్రీకాకుళంలో ప్రధానోపాధ్యాయుల సమావేశానికి హాజరైన ఆర్‌జెడి దేవానందరెడ్డి పలు సమస్యలపై శ్రీకాకుళం జిల్లా కమిటీ ప్రాతినిధ్యం చేశారు. 2002 డిఎస్‌సి హిందీ పండిట్లకు 9 నెలలుగా జీతాలు లేవని, జీతాలు చెల్లించుటకు సత్వర చర్యలు చేపట్టాలని, వంగర మండల విద్యాశాఖాధికారి, ఆర్ఎంఎస్ఏ అసిస్టెంట్ డైరెక్టర్‌ల అవినీతి అక్రమాలపై సమ్గ విచారణ జరిపించాలని, సంతకవిటి మండలంలో అక్రమంగగా ఎర్నడ్ లీవు నమోదు చేసిన ఎంఇఓపై విచారణ జరిపించి, అక్రమాలు చేస్తున్న అవినీతి అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని, 2017 ఆగస్టులో బదిలీ కాబడి సబ్‌స్టిట్యూట్ లేని కారణంగా రిలీవ్‌కాని ఉపాధ్యాయులందరినీ, ఎంఇఓలు సబ్‌స్టిట్యూట్‌లను ఏర్పాటుచేసి రిలీవ్ చేయాలని కోరారు.

ఆర్‌జెడిని కలిసిన వారిలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, ఎం.వాగ్దేవి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహన రావు, చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శి హనుమంతు అన్నాజీరావులు అన్నారు. ఆర్‌జెడి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

### హెచ్ఆర్ఏ పరిధి నిర్ణయించాలి



**పలాస :** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని గ్రామాలకు ఎనిమిది కిలోమీటర్ల పరిధి నిర్ధారించి, ఉద్యోగులకు హెచ్ఆర్ఏ నిర్ణయించాలని యుటియఫ్ ప్రతినిధులు మే 1న జెసి-2 పి.రజనీకాంతరావుని కోరారు. ఉపాధ్యాయులకు 14.5 హెచ్ఆర్ఏ నిర్ణయం తీసుకోవాలంటే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కలెక్టర్ నోటిపై చేయాలని విన్నవించారు. దీనిపై జెసి-2 సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జెసి-2ని కలిసిన వారిలో చౌదరి రవీంద్ర, ఎల్.వెంకటాచలం, టి.తిరుపతిరావు, ఆర్.ధిల్లేశ్వర రావు, కె.జయరాం ఉన్నారు.

**విజయనగరం జిల్లా**

### పెంచిన హెచ్ఆర్ఏ అమలు చేయాలి

10వ పిఆర్‌సి సిఫార్సుల మేరకు పార్వతీపురం పట్టణం మరియు 8 కి.మీ. పరిధిలో ఉన్న గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 14.5% హెచ్ఆర్ఏ పెంచుతూ ఇచ్చిన జిఓను వెంటనే అమలు చేయాలని అందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని గనుల భూగర్భ జలవనరుల శాఖామాత్యులు సుజయకృష్ణ, రంగారావు, యుటియఫ్ విజయనగరం జిల్లా కమిటీ వినతిపత్రం ఇచ్చింది.

ఇప్పటికే సంబంధిత అధికార్లకు చాలాసార్లు విన్నవించినప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. జిఓ విడుదలయ్యి సుమారు 3 సం॥లు కావస్తున్న పరిష్కారం కాకపోవడం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ ఆర్ & బి మరియు పంచాయితీరాజ్ అధికారులతో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

మెరకముడిదాం మండలంలో బుదరాయవలస ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్‌ను గోపన్నవలస ఉన్నత పాఠశాలకు నిబంధనల ప్రకారం మార్చాలని ఆదేశించారు. మంత్రిని కలసిన వారిలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి, గౌరవాధ్యక్షులు అల్లూరి శివవర్మ, సహాధ్యక్షులు జి.నిర్మల, కోశాధికారి జె.రమేష్‌చంద్ర పట్నాయక్, జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, ఎ.సత్యశ్రీనివాస్, జెవివిఆర్‌కె తదితరులు ఉన్నారు.

**కృష్ణా జిల్లా**

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**ఎ.కొండూరు :** ఎ.కొండూరు మండల పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ నాయకులు ఎంఇఓ ఎం.రాజశేఖర్‌కు ఏప్రిల్ 20న వినతి పత్రం అందజేశారు. సెలవులు, ఇంక్రిమెంట్లు సేవా పుస్తకంలో నమోదు చేయాలని కోరారు. యుటియఫ్ నాయకులు బి.సూర్య, జి.ఇస్సాక్, ఎల్.చంటి, పి.రమేష్, సిహెచ్.వి.వి.కృష్ణారావు, బి.శ్రీరాములు, బి.రాము, చింతా అప్పారావు, ఎం.డి.భాషా, డి.సుధాకర్, డి.శ్రీనివాసరావు, సులోచనమ్మ, చంటిబాబు పాల్గొన్నారు.

# నిరసనలు - ధర్నాలు

**శ్రీకాకుళం జిల్లా**

### మహిళలపై అత్యాచారాలను ఖండిస్తూ ర్యాలీ



**టెక్కలి :** జమ్ము కాశ్మీర్‌లోను, ఇతర రాష్ట్రాలలోను మహిళలు, బాలికలపై జరుగుచున్న అత్యాచారాలను ఖండిస్తూ యుటియఫ్ టెక్కలి మండలశాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న ర్యాలీ, మానహారం నిర్వహించారు. అత్యాచారాలకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర నాయకులు కె.కామేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ టి.వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి పి.ధర్మారావులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు బి.వెంకటరావు, డి.వైకుంఠరావు, ఎమ్.రాము, ఎస్.రాంబాబు, పి.జగదీశ్వరరావు, ఆర్.విజయకుమార్, ఎమ్.కుమారస్వామి, ఎస్.సంజీవరావు, పాపా రావు, సింహాచలం, బి.అరుణకుమార్, బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### ఉపాధ్యాయులపై అనుచిత వాఖ్యలు చేసిన కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**భీమవరం:** ఉపాధ్యాయులను కించపరిచేలా కలెక్టర్ చేసిన వాఖ్యలను ఉప సంహరించుకొని ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలని పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ జెఏసి ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఏప్రిల్ 26న భీమవరం, ఉండి నియోజకవర్గాల శాసన సభ్యులు పి.రామాంజ నేయులు వివి శిరమరాజుకు భీమవరం డివిజన్ టీచర్స్ జెఏసి ఆధ్వర్యంలో కలెక్టర్‌పై చర్యలకు ముఖ్యమంత్రికి సిఫార్సు చేయాలని మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్. పట్టాభిరామయ్య, ఎంఐ విజయ్‌కుమార్, ఎస్‌టియు సంఘం నుండి వి.జనార్ధన్, వి.వి.ఎస్.సుబ్బరాజు, ఏపిటిఎఫ్ నుండి వై.బాలస్వామి, యుటియఫ్ నాయకులు పి.సీతారామరాజు, పి.శ్రీనివాసరాజు, జెవివి సాయిప్రసాద్, జి.సుధాకర్, పి.గోపాలరాజు, కె.చంద్రరావు, ఆర్. సుబ్రహ్మణ్యం, కె.అశోక్, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### కలెక్టర్ ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలి

**పాలకోడేరు :** కలెక్టర్ ఉపాధ్యాయులను అవమానించే విధంగా మాట్లాడడాన్ని పశ్చిమగోదావరి జిల్లా టీచర్స్ జెఏసి తీవ్రంగా ఖండిస్తూ కలెక్టర్ ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 23న పాలకోడేరు మండల కేంద్రంలో పెద్దఎత్తున ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేసి ఎం.ఆర్.ఓకి మెమోరాండం ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మరియు యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బి.గోపిమూర్తి పాల్గొన్నారు. బి.గోపీమూర్తి మాట్లాడుతూ విద్యా సమీక్షలో కలెక్టర్ అహంకారంతో ఉపాధ్యాయులనుద్దేశించి కదిలే శవాలని, నీతిలేని వారని మాట్లాడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. కలెక్టర్ ఈ విధంగా మాట్లాడడం ఇదే మొదటి సారి కాదని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు సన్మానాలు చేసుకుంటే వెంటాడి వేధిస్తానని, ఏమి సాధించారని సన్మానాలు చేయించుకుంటారని వ్యాఖ్యానించారని ఆ సందర్భంలో కూడా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే నేను ఆ విధంగా వ్యాఖ్యానించలేదని తప్పించుకున్నారన్నారు.

అదే విధంగా బయోమెట్రిక్ అటెనెన్స్ పెట్టి యంత్రాలు ఇవ్వకుండా బయోమెట్రిక్ హాజరు వేయవలసినదే అన్న కారణంగా పెరవలి మండలంలో బి.రత్న కుమారి అనే టీచర్ మరణానికి కారణం అయ్యారని ఉపాధ్యాయులను విద్యార్థులకు పాఠాలు స్వేచ్ఛగా చెప్పుకొనివ్వకుండా అనేక బోధనేతర పనులు అప్పచెప్పి పరోక్షంగా ప్రభుత్వ విద్యారంగాన్ని నీరుగార్చి కార్పోరేట్ విద్యారంగానికి కొమ్ము కాస్తున్నారన్నారు. 25వ తేదీ నుండి జిల్లాలోని ఎం.పి, ఎం.ఎల్.ఏ, ఎం.ఎల్.సిలకు కలెక్టర్ వైఖరిపై మెమోరాండాలు ఇస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు పి.ఎస్. విజయరామరాజు, ఎపిటిఎఫ్ నుండి వై.బాలస్వామి, ఎస్‌టియు నుండి వి.వి.సుబ్బరాజు, పి.ఆర్.టి.యు నుండి జె.ఆంజనేయులు, మహంకాళి మరియు మల్లుల శ్రీనివాస్, కె.చంద్రరావు, సుభాషిణి, సిహెచ్. మహాలక్ష్మి, బి.రెజీనా, ఆనందబాయి, ఉష, వై.భారతి, పి.చంద్రకళ, ఉమానరసమాంబ, వరలక్ష్మి, కుమారి, సి.హెచ్. పార్వతి, బెజవాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### ఆసిఫా మృతికి సంతాపం

**గుడివాడ :** జమ్ము కాశ్మీర్‌లో 8 సం॥ల బాలిక ఆసిఫా మృతికి సంతాపంగా యుటియఫ్, సిఐటియు, ఐడిడబ్ల్యుఏ మరియు ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో ఏప్రిల్ 20న గుడివాడలో క్యాండిల్ ర్యాలీ జరిగింది. యుటియఫ్ కృష్ణా జిల్లా కార్యదర్శి కెవిఎల్ శ్రీనాధ్ మాట్లాడుతూ ఆసిఫా మృతికి కారణమైన దోషులను వెంటనే శిక్షించాలని, ఆడ పిల్లకు రక్షణ కల్పించే సమగ్రమైన చట్టాలను ప్రభుత్వం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్, టి.సీతారామయ్య, మాజీ జిల్లా కార్యదర్శి యన్.ప్రభాకర్, సిఐటియు నాయకులు మరియు ఎక్కువ సంఖ్యలో యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



**గుంటూరు జిల్లా**

### నిందితులను వెంటనే ఉరి తీయాలి



అసీఫాను అత్యాచారం చేసి అతికిరాతకంగా హత్యచేసిన నిందితులను వెంటనే ఉరితీయాలని కోరుతూ యుటియఫ్, ఐద్వా, శ్రామిక మహిళా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ మహిళల పట్ల, పిల్లల పట్ల దాడులు చేసేవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

శ్రామిక మహిళా కమిటీ కన్వీనర్ శివకుమారి మాట్లాడుతూ ఘటనలో దోషులకు వత్తాసు పలుకుతూ ర్యాలీ నిర్వహించిన ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ మహిళా విభాగం కన్వీనర్ బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై దాడులు నిర్వహించే పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోడీ దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు మెటిల్డా మాట్లాడుతూ చిన్న పిల్లలకు కూడా రక్షణ కల్పించలేని పరిస్థితిలో ప్రభుత్వాలు ఉండడం శోచనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రతినిధులు రమాదేవి, సావిత్రి, యుటియఫ్ ప్రతినిధులు టి.వినోద, పి.కృష్ణతులసి, ఆర్.నిర్మల, ఎస్ఎఫ్ఐ బాధ్యులు భగవాన్‌దాస్, యుటియఫ్ జిల్లా నాయకులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, ఎండి గౌస్, పి.ప్రేమ్ కుమార్, పాల్‌రాజు, వివిధ ప్రజాసంఘాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

**ప్రకాశం జిల్లా**

### అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

**కందుకూరు పట్టణం :** దేశంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల కాలంలో బాలికలపై అత్యాచారాలు పెరిగాయని, ఆయా ఘటనల్లోని దోషులను కఠినంగా శిక్షించాల్సిన ప్రభుత్వాలు వారిని రక్షించడం వలన నేరాలు పెరిగిపోతున్నాయని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లెనీనా విమర్శించారు. యుటియఫ్ మహిళా విభాగం, సిఐటియు, ఐద్వాల ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ప్రభుత్వాలు నిర్భయవంటి చట్టాలు చేస్తున్నా ఆచరణలో విఫలమవుతున్నాయని విమర్శించారు. జిల్లా మహిళా కో-కన్వీనర్ టి.సరోజిని మాట్లాడుతూ ఉపాధ్యాయులు కూడా బాలికల్లో తమ రక్షణపై చైతన్యం తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినులు, ఐద్వా, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### సెలవుల నమోదులో ఎంఈఓ నిర్లక్ష్య ధోరణి

**ఆదోని :** ఉపాధ్యాయుల సంపాదిత సెలవులను ఎస్ఆర్‌లో నమోదు చేయడంలో ఎంఈఓ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.హనుమంతు, మండల నాయకుడు రుద్రముని ఆరోపించారు. ఏప్రిల్ 9న యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 సాధారణ ఎన్నికలకు సంబంధించిన సంపాదిత సెలవులను, వేసవి శిక్షణ సెలవులను ఎస్ఆర్‌లో నమోదు చేయలేదన్నారు. ఎంఇఓకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఏపి టెల్ యాప్‌లో అన్ని రకాల సెలవులను ఎంఇఓ లాగిన్ ద్వారా అప్‌డేట్ చేయాలని కోరారు. లేని పక్షంలో 18వ తేదీన మండల కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎంపిడిఓ అల్లాబక్షుకు వినతిపత్రం అందించారు.

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

## ప్రత్యేకహోదాపై రౌంట్‌టేబుల్ సమావేశం



ప్రత్యేకహోదా కల్పించాలని, విభజన హామీలను అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10న శ్రీకాకుళంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు ప్రసంగించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెఏసి జిల్లా చైర్మన్ హనుమంతు సాయిరామ్ ప్రసంగిస్తూ ప్రత్యేకహోదా కల్పించాలని, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర క్యాదర్శి గౌంటి గిరిధర్ ప్రసంగిస్తూ ప్రత్యేకహోదా, విభజన హామీలను అమలు చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వివిధ సంఘాల నేతలు పి.రాజశేఖర్, కె.భానుమూర్తి, పి.ప్రభాకర్, కె.అప్పలరాజు, పి.దాలినాయుడు, జి.బాలాజీరావు, భగవాన్, కె.శ్రీనివాస్ యాదవ్, పి.వసంతరావు, కె.పద్మావతి, చిరంజీవి, కె.డానియల్, కె.నూకరాజు, జి.భాస్కరరావు, బి.పూర్ణ చంద్రరావు, పి.కూర్మరావు, బి.ధనుంజయ రావు, బి.సత్యనారాయణ చర్చలలో పాల్గొన్నారు.

## స్టడీసర్కిల్ సమావేశం




**పాతపట్నం :** స్టడీసర్కిల్ సమావేశం పాతపట్నం స్థానిక ప్రాథమిక పాఠశాలలో లక్కోజి శ్రీను అధ్యక్షతన ఏప్రిల్ 14న జరిగింది. జిల్లా అధ్యక్షులు రెడ్డిమోహన రావు "భారత రాజ్యాంగం-విశిష్టత", అమలులో లోపాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు దండు ప్రకాశరావు, జె.చిన్నబాబు, మండలాల ముఖ్య నాయకులు ఎన్.వి.రమణ, నల్ల శ్రీను, ఆట్ల రవి, కె.బాలకృష్ణ, ఎ.మురళి, కె.చిన్నబాబు, జీవరత్నం, పెంటన్న, వై.హరిబాబు, ఎ.సుధ, బి.రవి, ప్రభాకర రావు, జి.ఖగేశ్వరరావు, టి.సుదర్శన్, లచ్చయ్య, రామచంద్రరరావులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

## ప్రాంతీయ విద్యా సదస్సు




**అచ్చుతాపురం :** ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని యుటియఫ్ రాష్ట్ర క్యాదర్శి డి.రాము అన్నారు. మండల కేంద్రంలో అచ్చుత కళాశాలలో ఏప్రిల్ 12న యుటియఫ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ విద్యా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను క్రమపద్ధతిలో మూసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు అయ్యేవరకు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. సదస్సులో పరవాడ, అచ్చుతాపురం, రాంబిల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులతోపాటు జిల్లా అధ్యక్షులు కెకె జాజులు, ప్రధాన కార్యదర్శి వైఏఆర్‌కె ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

## మరణించిన ఉపాధ్యాయులకు 3 లక్షల సహాయం



యుటియఫ్ కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్స్ బోర్డ్ సమావేశం రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ అధ్యక్షతన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు ఏప్రిల్ 18న జరిగింది. వర్మ మాట్లాడుతూ 24 ఏళ్ళుగా ఈ పథకం ద్వారా 207 ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకున్నట్లు తెలిపారు. యుటియఫ్ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ సిల్వర్ జుబిలీ నాటికి మరణించిన ఉపాధ్యాయ కుటుంబానికి ఇచ్చే సొమ్ము 3 లక్షలకు పెంచడానికి కృషిచేయాలని డైరెక్టర్స్‌కి పిలుపునిచ్చారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకునే యుటియఫ్ కార్యకర్తల కృషిని అభినందించారు. మరణించిన కుటుంబ సభ్యుని కుటుంబానికి చెల్లించే సంఘీభావ విరాళం సొమ్ము ఇకమీదట 2 లక్షల నుండి రెండున్నర లక్షల రూపాయలకు పెంచాలని తీర్మానించడమయినదని కార్యదర్శి సిహెచ్‌వి రమణ తెలియజేశారు.

ఈ సమావేశంలో వి.చంద్రశేఖర్, పి.సురేంద్ర, డి.ఎస్.నాగేశ్వర

రావు, పి.సూర్యచంద్రరావు, సిహెచ్.కేశవరావు, బి.ఎన్.వెంకటేశ్వర రావు, నక్కా డేవిడ్ రాజు, టి.విజయకృష్ణ, వి.బి.కె.వి.ఎస్.శాస్త్రి, వై.కోటేశ్వరరావు, పి.రామచంద్రారెడ్డి, ఎం.ప్రదీప్ కుమార్, ఐ.సాయి బాబా, సిహెచ్.సూరిబాబు, టి.సత్తిబాబు, జె.సోమరాజు, కె.గోవిందు, కె.నాగేశ్వరరావు, ఎం.నాగన్నదొర, కె.కృష్ణ, ఎస్.రాజబాబు తదితరు లు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ కొరకు యుటియఫ్ కరపత్రం ఆవిష్కరణ



బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఎస్ఎస్ఏ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు యుటియఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కరపత్రం ప్రతి పిల్లవాడిని బడిలో ఉండే టట్లుగా, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రచారంచేసే విధంగా ఉందని అన్నారు. డిఈఓ సివి రేణుక మాట్లాడుతూ మెరుగైన విద్యను అందించడం కొరకు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, యుటియఫ్ సంఘంతో కలిసి ప్రతి ఉపా ధ్యాయులు ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఎస్ఎస్ఏ పిఓ మాట్లాడుతూ యుటియఫ్ ఉపాధ్యాయుల హక్కుల కొరకు పని చేయడమే కాకుండా సామాజిక బాధ్యతగా బడిఈడు పిల్లలను బడిలో చేర్చే కార్యక్రమం చేయడం అభినందనీయం అని అన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు యుటియఫ్ ఆహర్నిశలు పనిచేస్తుందని, అందులో భాగంగానే బడిబయట పిల్లల్ని బడిలో ఉండే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఇఓ శ్రీమన్నారాయణ, జిల్లా అధ్యక్షులు పి.జయకర్, రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహరావు, జిల్లా కార్యదర్శులు ఆర్.రవికుమార్, సిహెచ్. పట్టాభిరామయ్య, బి.మోహనరావు, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేకహోదా కోరుతూ యుటియఫ్ ర్యాలీ



**భీమవరం :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో భీమవరం పట్టణంలో ఏప్రిల్ 20న ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనకు ముందు ప్రత్యేకహోదా వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గోపీమూర్తి మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా నాలుగు సంవత్సరాలు గడిపి నేడు ఆ హామీలు సాధ్యంకాదని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షపార్టీలు కూడా అధికార బిజెపికి అనుకూలంగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేసినాయని అన్నారు. వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదాను ప్రకటించాలని, విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య ఎం.ఐ.విజయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు పి.సీతారామరాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.శ్రీనివాసరాజు, విజయరామరాజు, జి.అబ్రహం, ఎం.రవితేజ, కె.మల్లికార్జునరావు, కె.రవిచంద్రకుమార్, వామనమూర్తి, గణపతిరావు, జె.హనుమంతరావు, పి.శ్రీనివాస్, బిఆర్ఎంకె స్వామి, అమీర్, త్రిమూర్తులు, రాజేశ్వరశర్మ, శ్రీనివాస శర్మ, ఆర్.సుబ్రహ్మణ్యం, పి.సత్యనారాయణరాజు, ఎం.ఎం.పాషా, సూర్యనారాయణ, సింహాచలం, రామచంద్రరాజు, ఎం.శ్రీనివాస్, ప్రేమరాజు, జి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

### టీచర్లపై కలెక్టర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రాలలో రిలే నిరాహారదీక్షలు



**భీమవరం :**పశ్చిమగోదావరి జిల్లా టీచర్స్ జెఏసి పిలుపు మేరకు మండల స్థాయి రిలే నిరాహారదీక్షలు విజయవంతానికి సన్నాహక సమావేశం యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి అధ్యక్షతన స్థానిక భీమవరం యుటియఫ్ కార్యాలయంలో మే 7న జరిగింది. బి.గోపీమూర్తి మాట్లాడుతూ కలెక్టర్ ఉపాధ్యాయులనుద్దే శించి వారిని అవమానించే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. ఇప్పటికే మండల కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి, ఎంఆర్ఓలకు మెమోరాండాలు ఇచ్చామని, జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశామని అయినప్పటికి స్పందించనందుకు జిల్లాలోని అందరి ఎమ్మెల్యేలకు కలెక్టర్‌పై చర్యలకు సిఫార్సులు చేయాలని మెమోరాండాలు ఇచ్చినా ఒక్క ఎమ్మెల్యే కూడా ఉపా ధ్యాయులకు అనుకూలంగా స్పందించకపోవడం విచారకరమన్నారు. పోరాటంలో కొనసాగింపుగా మే 11న తేదీ నుండి మే 20వ తేదీలలో మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు చేపడు తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.దావీదు, డిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, జి.ప్రకాశం, వి.బ్రహ్మానందం, జి.సుధాకర్, వై.బాలస్వామి, టి.వెంకటేశ్వరరావు, జి.అబ్రహం, డి.పుల్లారావు, బి. ప్రసన్నకుమార్, కె.సాయిరామ్, రామాంజనేయులు, టి.సురేష్, మోహనబాబు, ఎస్.మాణిక్యాలరావు, కె.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా



**గుడివాడ :** ప్రత్యేకహోదా – ఆంధ్రుల హక్కు, విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలనే పోస్టర్స్‌ను యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్, కె.యల్. శ్రీనాథ్, జె.రామ్‌ప్రసాద్‌లతో ఏప్రిల్ 19న ఆవిష్కరించడమైనది. జి.రమేష్ మాట్లాడుతూ ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షను గౌరవించి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి నీలం ప్రభాకర్, వివిధ మండల యుటియఫ్ బాధ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### స్టడీ సర్కిల్



**గుడివాడ :** యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం విశిష్టత – సామాజిక న్యాయంలో వైఫల్యం అనే అంశం మీద సదస్సు ఏప్రిల్ 21న గుడివాడ ఎన్‌జిఓ హోమ్‌నందు జరిగింది. ఈ సదస్సుకి జిల్లా కార్యదర్శి టి.సీతా రామయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా విచ్చేసిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించిందని, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా కార్యదర్శులు బి.గోవర్ధన్, కెయల్ శ్రీనాథ్, జె.రామ్‌ప్రసాద్, మాజీ జిల్లా కార్యదర్శి నీలం ప్రభాకర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బేతాళరావు, వివిధ మండల బాధ్యులు, సిఐటియు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు :**



యుటియఫ్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు ఎండిఓ ఆఫీసు నందు "ప్రత్యేకహోదా – ఆంధ్రులహక్కు", విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలనే పోస్టర్‌ను ఎంఆర్‌ఓ కె.స్వర్ణమేరి, ఎండిఓ కుమారి కె.వెంకట రమణ, ఎంఇఓ భవరి శంకర్‌నాథ్ ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన లక్ష్మి శ్రీనాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా – విభజన చట్టంలోని అన్ని హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ లంకా నరేంద్ర, మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కె.రత్నం, యుటియఫ్ నాయకులు పి.హరిశ్రీనివాస్, బి.శ్రీనివాస్, యుటియఫ్ మండల సహాధ్యక్షురాలు కె.టాని, ఉపాధ్యాయులు రహమాన్, శివశ్రీ, కిషోర్‌లు పాల్గొన్నారు.

**నూజివీడు :**



యుటియఫ్ నూజివీడు ప్రాంతీయ సమావేశం జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించినారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజించబడి నాలుగు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ విభజన చట్టంలోని హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మహిళ కో– కన్వీనర్ బి.అనూరాధ మాట్లాడుతూ ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అని విభజన చట్టంలోని హామీలు అమలు చేయకపోవడం వలన విద్యారంగం బాగా వెనుకబడి ఉందని తెలిపారు.

కార్యక్రమంలో నూజివీడు మండల అధ్యక్షుడు ఎస్.రవి, ప్రధాన కార్యదర్శి ఎం.వి.విరూపాక్షరావు, ముసునూరు మండల కోశాధికారి కె.గాంగేయుడు, నాంబ్ అధ్యక్షులు పి.జోజప్ప, నాంబ్ మాజీ అధ్యక్షులు వి.జగదీశ్వరరావు, నాయకులు జె.ఎన్.విఠల్‌బాబు, ఎం. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేకహోదా గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది.

## గుంటూరు జిల్లా



**మాచర్ల :** ప్రత్యేకహోదా, విభజన చట్టంలో హామీల అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. ఏప్రిల్ 15న మాచర్లలో మాచర్ల, వెల్దుర్తి శాఖల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి మాచర్ల మండల శాఖ అధ్యక్షుడు పల్లా రామారావు

అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధానకార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ పిఆర్‌సి కమిటీ వేయాలని, పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గాలిబ్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌వీఎస్ నాగరాజు, ఎ.నాసర్‌రెడ్డి, వి.జె.ఫ్రాంక్లిన్, టి.ఈశ్వరయ్య, పి.మల్లిఖార్జునరావు, అరుణ్‌కుమార్, కె.నాగార్జునరాజా, అయుషా సుల్తానా, సత్యనారాయణ, గోవిందరెడ్డి, ఎస్.కె.నసీర్, ఎస్‌కె ఖాదర్ వలి, రామకృష్ణ, బి.శ్రీనివాసరావు, ఎ.కృష్ణారెడ్డి, శంకర్‌నాయక్, వి.వెంకటేశ్వర్లు, డి.ఏడుకొండలు, ఎస్.ఏ.ప్రసాద్, సక్కు చౌక్కా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం**



జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షతన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం ఏప్రిల్ 8న జరిగింది.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవ కోటేశ్వరరావు కార్యదర్శి నివేదికను భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశ పెట్టారు. ప్రత్యేకహోదా – ఆంధ్రులహక్కు పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. జ్యోతిరావుపూలే జయంతి, అంబేద్కర్ జయంతిని జరపాలని, ప్రత్యేకహోదా – ఆంధ్రులహక్కు బ్యాడ్జీ ధరించి విధులకు హాజరుకావాలని, ర్యాలీలు సదస్సులు నిర్వహించాలని, రామిరెడ్డిగారి వర్ధంతి సభను విజయవంతం చేయాలని, రామిరెడ్డి గారి ఉద్యమ ఘట్టాలను పుస్తక రూపంలో తీసుకురావాలని, కార్యాలయానికి భవన నిర్మాణానికి ప్లాన్ అప్రూల్ చేయించాలని, మహిళా శిక్షణా తరగతులకు జిల్లా మహిళా నాయకులు అందరూ హాజరుకావాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఆఫీసు బేరర్లు మరియు రాష్ట్ర కౌన్సిలర్లు హాజరుకావడం జరిగింది.

**చిత్తూరు జిల్లా**

**జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం**



చిత్తూరు జిల్లా యుటియఫ్ ఆఫీస్‌బేరర్స్ సమావేశం ఏప్రిల్ 8న యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు జిల్లా అధ్యక్షులు కె.ముత్యాల రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి హాజరయి మాట్లాడుతూ యుటియఫ్ సంఘం ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా సామాజికరంగ సమస్యలపై పోరాటాలు చేస్తున్నదని అందులో భాగంగానే ప్రత్యేకహోదాపై జరిగే పోరాటాలలో పాల్గొంటోందని అన్నారు. ప్రత్యేకహోదా వచ్చే వరకు యుటియఫ్ పోరాటాలు చేస్తుందని తెలిపారు.

పట్టభద్రుల శాసన మండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ప్రతి ఒక్క ఆంధ్రుడు ప్రత్యేకహోదా సాధనకు రాజకీయాలకు అతీతంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రమణలు మాట్లాడుతూ జాతీయ విద్యాసంస్థలకు నిధులు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. యుటియఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎం.సోమశేఖర్‌నాయుడు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణలు మాట్లాడుతూ 'ప్రత్యేకహోదా–ఆంధ్రుల హక్కు' అనే గోడపత్రికల ద్వారా విశేష ప్రచారం కల్పించి అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాధ్యక్షులు డి.నిర్మల, కోశాధికారి పి.రమేష్, యుటియఫ్ కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ నాయుడు, పి.ఉదయలక్ష్మి, జిల్లా కార్యదర్శులు టి.రఘుపతిరెడ్డి, పి.ఆర్.మునిరత్నం సి.పి.ప్రకాష్, వి.మధు, చంద్రారెడ్డి, భాగ్యలక్ష్మి, కె.శేఖర్, రమేష్, దండు రామచంద్ర, రాష్ట్ర కౌన్సిలర్లు నాగభూషణం, సాంబశివన్, టి.భాస్కర్‌రెడ్డి, అక్రంబాషా, ఎస్ఇ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**ప్రత్యేకహోదా - ఆంధ్రుహక్కు**



**చింతకొమ్మదిన్నె :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు మరిచి ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయడం దారుణమైన విషయమని యుటియఫ్ జిల్లా కార్యదర్శి పాళెంమహేష్ పేర్కొన్నారు. చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో "ప్రత్యేకహోదా–ఆంధ్రుల హక్కు" గోడపత్రికలు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కౌన్సిలర్లు నాగిరెడ్డి, శ్రీధర్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు మురళిమోహన్, ఉపాధ్యాయులు కేదార్ నాధ్, నజిమున్నీసా, రామచంద్రయ్య, శైలజ, ప్రత్యూష, రవికుమార్, శ్రీవాణి, శ్రీలక్ష్మి, సుబ్బరత్నమ్మ, శోభారాణి, గురయ్య, మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**విభజన చట్టం అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంచనకు పాల్పడ్డాయి**

రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం చేసిన విభజన చట్టాన్ని

అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను వంచించాయని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ అన్నారు. స్థానిక వీవర్స్ కాలనీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకహోదా – ఆంధ్రుల హక్కు, విభజన చట్టంలోని హామీల అమలు అంశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజనకు కారకులైన పాలకులు, పార్టీలు నేడు రాష్ట్రానికి చట్టం ద్వారా రావాల్సినవి ఇవ్వడంలో మోసం చేస్తున్నారన్నారు.



ఈ కార్యక్రమంలో ఎన్.నాగమణి, బి.రాఘవేంద్ర, ఎస్.దావీదు, బి.జ్ఞాన ప్రకాష్, వీరభద్రయ్య, దేవపాలు, భాస్కర్, నాగరాజు, సంపత్ కుమార్, రాజు, కౌలన్న, నరసింహులు, నల్లారెడ్డి, పాపయ్య, లక్ష్మన్న మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**టిడిపి దీక్షలు ఎన్నికల స్టంట్**



**నంద్యాల :** అధికార పార్టీ చేస్తున్న దీక్షలు కేవలం ఎన్నికల స్టంట్ అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. ఏప్రిల్ 20న నంద్యాలలోని రామకృష్ణా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక హోదా అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేకహోదా ఇవ్వడానికి 14వ ఆర్థిక సంఘం సిఫారసు చేయ లేదని సాకులు చెబుతున్నారన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించి ప్రత్యేకహోదా సాధించాల్సిన టిడిపి మెతక వైఖరి అవలం భించిందని చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, శ్రీనివాసమూర్తి, అడ్వకేట్ మద్దులు, ఏపిఎన్‌జిఓ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**డోన్ పట్టణం :**



ప్రత్యేకహోదా–ఆంధ్రుల హక్కు, విభజన చట్టంలోని హామీలు చేయాలనే అంశంపైన ఏప్రిల్ 20న డోన్‌లో అధ్యక్షులు లక్ష్మయ్య అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ కార్యక్ర మానికి ప్రధానవక్తగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండ గడుతూ హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ ఉ పాధ్యాయులు, ఎన్‌జిఓ ఉద్యోగులు హాజరయ్యారు. జిల్లా కార్యదర్శులు సుబ్బారెడ్డి, అబ్దుల్ లతీఫ్, ప్యాపిలి ప్రధానకార్యదర్శి నరసింహా రెడ్డి, ఎన్.ఎస్.బాబు, చిన్నపరెడ్డి మరియు డోన్ ప్యాపిలి ఉపాధ్యాయులు దాదాపు 100మందికి పైగా పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**ప్రత్యేకహోదా సాధన కోసం**
**ఉపాధ్యాయులు నిరసనలు తెల్పండి**




ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వడంతోపాటు విభజన సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని యుటియఫ్ జిల్లాశాఖ డిమాండ్ చేసింది ఏప్రిల్ 14న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జరిగింది.

సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల తెలుగు ప్రజలు మరోసారి మోసపోయారని అన్నారు. విభజన సందర్భంగా హామీలు అమలుచేస్తే ఈ రాష్ట్రంలో ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎంతో అభివృద్ధి పొంది వుండేవారని అన్నారు. రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ఇస్తామన్న ప్రత్యేక ప్యాకేజి వస్తే ఆ ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందుతాయని వెంటనే కేంద్ర ప్రభుత్వము హామీలన్నీ అమలు చేయాని డిమాండ్ చేశారు. ఉపా ధ్యాయులందరూ విద్యార్థులతో కలిసి అన్ని గ్రామాల్లో పట్టణాల్లో నిరసనలను తెలియజేయాలని పిలుపు నిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని తెల్పారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్య దర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, అనిల్, సుధాకర్, రామప్పచౌదరి, రమణయ్య, శ్రీరాములు, ఓబులేసు, అశ్వతప్ప ఆడిట్ కన్వీనర్, సాయినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**01.01.2018 నుండి 31.03.2018 వరకు**

**రిటైరైన / మరణించిన వారి గ్రూపు ఇన్సూరెన్స్ లెక్కింపు పట్టిక**

**(జిఓ ఎంఎస్ నం.51 ఫైనాన్స్; తేది.24.04.2018)**

| year of start, | AC CUMULATED SAVING ONE UNIT APS EGIS UP TO March 2018 | | |
|---|---|---|---|
| | Jan-18 | Feb-18 | Mar-18 |
| 1984 | 21404.2 | 21550.34 | 21696.495 |
| 1985 | 19607. | 19742.4 | 19877.23 |
| 1986 | 17980.2 | 18104.61 | 18229.077 |
| 1987 | 16505.7 | 16620.80 | 16735.926 |
| 1988 | 15169.9 | 15276.53 | 15383.205 |
| 1989 | 13959.7 | 14058.70 | 14157.706 |
| 1990 | 12863.4 | 12955.40 | 13047.465 |
| 1991 | 11870.1 | 11955.87 | 12041.642 |
| 1992 | 10970.3 | 11050.34 | 11130.415 |
| 1993 | 10155.1 | 10229.98 | 10304.889 |
| 1994 | 9389.23 | 9459.203 | 9529.235 |
| 1995 | 8377.90 | 8441.462 | 8505.088 |
| 1996 | 7479.34 | 7537.212 | 7595.147 |
| 1997 | 6680.98 | 6733.797 | 6786.677 |
| 1998 | 5971.6 | 6019.974 | 6068.361 |
| 1999 | 5341.42 | 5385.751 | 5430.147 |
| 2000 | 4780.4 | 4821.226 | 4862.069 |
| 2001 | 4276.1 | 4313.719 | 4351.367 |
| 2002 | 3817.0 | 3851.755 | 3886.496 |
| 2003 | 3397.26 | 3429.279 | 3461.362 |
| 2004 | 3012.48 | 3042.064 | 3071.710 |
| 2005 | 2657.2 | 2684.589 | 2711.985 |
| 2006 | 2329.0 | 2354.337 | 2379.655 |
| 2007 | 2025.90 | 2049.236 | 2072.633 |
| 2008 | 1745.81 | 1767.369 | 1788.992 |
| 2009 | 1487.05 | 1506.968 | 1526.952 |
| 2010 | 1247.9 | 1266.397 | 1284.867 |
| 2011 | 1027.14 | 1044.147 | 1061.219 |
| 2012 | 823.72 | 839.441 | 855.225 |
| 2013 | 637.20 | 651.740 | 666.342 |
| 2014 | 466.07 | 479.530 | 493.048 |
| 2015 | 309.06 | 321.522 | 334.046 |
| 2016 | 164.83 | 176.383 | 187.993 |
| 2017 | 31.701 | 42.402 | 53.169 |

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. 'ఆడబిడ్డకు రక్షణగా కదులుదాం' ర్యాలీ నిర్వహణ
   **జిఓ ఎంఎస్ నం.11 డబ్ల్యుసిడిఎస్ డిపార్ట్‌మెంట్; తేది.05.05.18.**
2. 2018 వేసవి సెలవులలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష విధులకు హాజరైన వారికి ఇఎల్
   ఆర్‌సి నం.170/ఎ&ఐ/2018 సిఎస్ఇ; తేది.26.04.2018.
3. 01.01.2018 నుండి 31.03.2018లోపు రిటైరైన / మరణించిన వారిని జిఐఎస్ లెక్కింపు
   **జిఓ ఎంఎస్ నం.51 ఆర్థిక; తేది.24.04.2018.**
4. ఎస్‌సి, ఎస్‌టి కేటగిరి వారికి నేరుగా నియామకాలలో వయో పరిమితి సడలింపు రాయితీ పొడిగింపు
   **జిఓ 55 సోషల్ వెల్ఫేర్; తేది.03.05.2018.**
5. ఏపి టెట్ నిర్వహణ నిబంధనలు
   **జిఓ ఎంఎస్ నం.25 విద్య; తేది.04.05.2018**
6. ఎయిడెడ్ ఉద్యోగులకు రెండు నెలల వేతనం అడ్వాన్స్
   **ప్రొ.నం.బి4/3513/2018 డిటిఏ; తేది.02.05.2018**
7. ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేత, కొన్ని బదిలీలకు అనుమతి
   **జిఓ ఎంఎస్ నం.54 ఆర్థిక; తేది.02.05.2018**
8. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందిని వేసవి సెలవులలో కొనసాగింపు
   **ఆర్‌సి నం.213/బి1/ఏపిఎంఎస్/2015 సిఎస్‌సి; తేది.02.05.2018**
9. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు 60 రోజులు ప్రసూతి సెలవు
   **జిఓ ఎంఎస్ నం.53 ఆర్థిక; తేది.01.05.2018**
10. మోడల్ స్కూల్స్ వార్డెన్ల విధులు – బాధ్యతలు
    **ఆర్‌సి నం.233/ఆర్ఎంఎస్ఎ/2014; తేది.25.04.2018**
11. ఏపిజిఎల్ఐ ఋణాల మంజూరు కొరకు బడ్జెట్ విడుదల
    **జిఓ ఆర్‌టి నం.938 ఆర్థిక; తేది.23.04.2018**
12. పునర్నియామక పెన్షనర్లకు వేతన స్థిరీకరణ మార్గదర్శకాలు
    **జిఓ ఎంఎస్ నం.48 ఆర్థిక; తేది.23.04.2018**
13. సిపిఎస్ ఉద్యోగుల గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపుపై సమగ్ర ఉత్తర్వులు
    **జిఓ ఎంఎస్‌నం.47 ఆర్థిక; తేది.20.04.2018**
14. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు 33 1/3% రిజర్వేషన్ కల్పిస్తూ ఆం.ప్ర. స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్‌రూల్స్‌కి సవరణ
    **జిఓ ఎంఎస్ నం.63 జిఏడి; తేది.17.04.2018**

## రాష్ట్ర మహిళా శిక్షణా తరగతులు







## డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సభలు



గుంటూరులో



కడపలో



రాష్ట్ర కేంద్రంలో



శ్రీకాళహస్తిలో



తూ॥గో॥ జిల్లా మండపేటలో



కర్నూలు జిల్లా ఎమ్మిగనూర్‌లో



నెల్లూరులో




ఒంగోలులో



ప॥గో॥ భీమవరంలో



శ్రీమతి నక్కా ఆనందకుమారి, ఎస్‌జిటి
లైన్‌పేట, కొత్తపేట (మం)
తూర్పుగోదావరి జిల్లా వారి తమ్ముడు
శ్రీ యెహోషువ, స్వప్నికల
పెండ్లి సందర్భంగా రాష్ట్ర కేంద్రానికి
విరాళం రూ.2000/-



తూ॥గో॥ రామచంద్రపురం టౌన్ డి.ఏడుకొండలు గారి
కుమారుడు ప్రసన్న శంకర్, సత్య అలైఖ్యల
వివాహ కానుకగా రాష్ట్ర కేంద్రానికి విరాళం రూ.2000/-




శ్రీ కొక్కలిగడ్డ వీర వెంకటస్వామి-ధనలక్ష్మి
దంపతుల పదవీ విరమణ & షష్టిపూర్తి, సందర్భంగా రాష్ట్ర కేంద్రానికి
విరాళం రూ.2000/-. యనమలకుదురు, కృష్ణా జిల్లా

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 10/05/2018 Dt. of Posting 17,18/05/2018 No.of Pages : 44 Lience No. D/VJ/159/2018-20



ఎస్‌టిఎఫ్ఐ 7వ అఖిల భారత మహాసభలు, పూరి


కడప డిఇఓకి ప్రాతినిధ్యం


ఉత్తరాంధ్ర ఆర్‌జెడికి ప్రాతినిధ్యం, శ్రీకాకుళం


మంత్రి సుజయకృష్ణ రంగరావుకి ప్రాతినిధ్యం, విజయనగరం



ప్రకాశం జిల్లా కార్యవర్గంలో రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు



కర్నూలులో రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్



నెల్లూరులో రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి


ప్రైవేట్ స్కూల్ టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం



ప॥గో॥ జిల్లా కలెక్టర్ అనుచిత వ్యాఖ్యలపై నిరసన ప్రదర్శన


తూ॥గో॥లో ఎన్‌రోల్‌మెంట్‌పై కరపత్రం విడుదల


గుంటూరు జిల్లా తెనాలి నూతన భవన ప్రారంభోత్సవం

To, ______________________________

______________________________

______________________________

______________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawda-02.
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao